


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం | 12 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 52

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం కృష్ణ పక్షం అష్టమి సా.6.50, పుబ్బ ఉ.8.33, వర్జ్యం సా.4.02 నుంచి 5.42 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.32 నుంచి 9.16 వరకు తిరిగి మ.12.12 నుంచి 12.56 వరకు

## మోడీ-పుతిన్

# సెల్ఫీ వైరల్

● మీకు నోబెల్ రాదంటూ ట్రంప్‌పై విమర్శలు ● సమాజిక మాధ్యమంలో హల్ చల్ చేస్తున్న చిత్రాలు ● అమెరికా రాజకీయాల్లో కలకలం రేపుతున్న మోడీ పుతిన్ ఫోటో



6లో

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన.. అమెరికా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఆ పర్యటన భారత ప్రధాని మోదీ-పుతిన్ల మధ్య స్నేహబంధాన్ని మరోసారి వెల్లడి చేసింది పుతిన్ భారత్లో దిగగానే మోదీ ఆయనకు స్వాగతం పలికి కారులో కలిసి వస్తున్నప్పుడు తీసుకున్న సెల్ఫీ వైరల్ అయింది. ఇప్పుడు అదే ఫొటో అమెరికా రాజకీయాల్లో కలకలం రేపుతోంది.ఒక్క చిత్రం ఎన్నో అర్థాల్ని వెల్లడి చేస్తోందని అగ్రరాజ్య చట్టసభ సభ్యురాలు సిడ్నీ కమ్లాగర్ దువ్ హెచ్చరించారు. భారత్పై ట్రంప్ యంత్రాంగం వైఖరిని ఆమె ప్రశ్నించారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5లో

● 426 పాయింట్ల లాభంతో 84,818 వద్ద ముగిసిన సెన్సెక్స్ ● 140 పాయింట్లు పెరిగి 25,898 వద్ద స్థిరపడిన నిఫ్టీ ● మెటల్, ఆటో షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్లు

## అమిత్ షా ఒత్తిడిలో ఉన్నారు



6లో

● నా సవాల్ స్వీకరించలేదు ● అమిత్ షాపై రాహుల్ విమర్శలు

ఓటు చోరీ అంశంపై ఇచ్చిన మూడు ప్రెస్ కాన్ఫరెన్స్లపై పార్లమెంట్లో చర్చించాలని అమిత్ షాకు తాను నేరుగా సవాల్ విసిరానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు.

## సర్పంచ్ ఎన్నికల్లో

# తిరుగులేని ఆధిక్యం

● తెలంగాణలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం ● నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం ● సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయ రహస్యం ● బలమైన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి సంకేతం



2లో

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నట్టు స్పష్టమవుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించడమే దీనికి నిదర్శనంగా తెలుస్తోంది. జిల్లాల వారీగా మెజారిటీ గ్రామ పంచాయతీల్లో తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ సత్తాచాటింది. ఒకనాడు ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన పార్టీగా అనంతరం పరిణామాల్లో రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఇప్పుడు కాంగ్రెస్ తిరిగి తన పట్టును నిలుపుకుంది. తెలంగాణ పల్లెల్లో తిరిగి తన జెండాను రెపరెపలాడించింది.

## 1 మిలియన్ డాలర్లకే గోల్డ్ కార్డు

● విక్రయాలు ప్రారంభించిన ట్రంప్ ● అమెరికా పౌరసత్వం కోసం కొత్త అధ్యాయం

అమెరికా పౌరసత్వం కావాలని కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు ట్రంప్ 'గోల్డ్ కార్డు'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీని విక్రయాలను ట్రంప్ ప్రారంభించారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మెస్సీ ఫుట్‌బాల్

# మ్యాచ్‌కు రండి

● రాహుల్, ప్రియాంక గాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం ● రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న సిఎం



2లో

## నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో

# తెలంగాణ అగ్రభాగంలో నిలవాలి

● నాణేల పరంపరకు దక్షిణ భారతం ప్రసిద్ధి ● నాణేల అధ్యయనం అంటే ఆలోచనలను అధ్యయనం చేయడమే ● న్యూ మిస్ మ్యాటిక్స్ జాతీయ సెమినార్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

న్యూ మిస్ మ్యాటిక్స్ (నాణేల అధ్యయనం), వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో ఏర్పాటుచేసిన " దక్షిణ భారతదేశ నాణేలు మరియు ఆర్థిక వ్యవస్థ " అనే అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు రెండు రోజులు జరిగే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఒక చిచ్చరపిడుగులా కొత్త ఆలోచనలను రగిలించే వేదిక కావాలని నా ఆశ అన్నారు. వివిధ సంస్థల మధ్య సహకారం పెరగాలి, యువ పరిశోధకులు అంతరశాస్త్రీయ అధ్యయనాలపై దృష్టి పెట్టాలి, న్యూ మిస్ మ్యాటిక్స్, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ ముందంజలో నిలవాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.




2లో

## అంతా ఇంతే!




తెలంగాణలోనూ కూటమి ఏర్పాటు చేయాలేమో సార్ !

## "డిజిటల్ సేఫ్టీ"లో రోల్

# మోడల్‌గా తెలంగాణ

● "విజన్ 2047 డాక్యుమెంట్"లో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ● పౌరుల భాగస్వామ్యంతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట ● "ఎస్‌సీఎస్‌సీ కాంక్లేవ్ 2025"లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




3లో

'డిజిటల్ సేఫ్టీ"లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే "తెలంగాణ రైజింగ్ విజన్ - 2047" డాక్యుమెంట్ లోనూ కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను పొందుపర్చామన్నారు.

## మంత్రి కొండా సురేఖపై

# కోర్టు సీరియస్

● విచారణలకు హాజరు కాకపోవటంపై ఆగ్రహం ● నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలా అని నిలదీత ● తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా



2లో

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామంటూ నాంపల్లి కోర్టు సీరియస్ అయింది. మాజీ మంత్రి కేటీఆర్‌పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో నాంపల్లి సెషన్స్ కోర్టులో విచారణ జరిగింది. కొండా సురేఖ విచారణకు హాజరుకాకపోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్

# గడువు పెంపు




### 6 రాష్ట్రాలు, యూటీలకు మాత్రమే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

భారత ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువు పెంపు కేవలం 6 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది.తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు చెందిన ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ వెల్లడించింది. అంతేకాదు సవరించిన షెడ్యూల్ను కూడా గురువారం ప్రకటించింది.


వివరాలు-6లో


## 17న శీతాకాల విడిది కోసం

# రాష్ట్రపతి రాక

● ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి బస ● ఉన్నతాధికారులతో ఏర్పాట్లు సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు



2లో

శీతాకాల విడిదిలో భాగంగా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు.



# మెస్సీ ఫుట్బాల్ మ్యాచ్‌కు రండి

● రాహుల్, ప్రియాంక గాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం ● రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న సిఎం

హైదరాబాద్ : హైదరాబాద్లో జరగబోయే మెస్సీ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో పలు విషయాలపై మాట్లాడారు. ఈ నెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నారని, ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

నన్ను కూడా అతిథిగానే పిలిచారు : తనను కూడా ఒక అతిథిగా మెస్సీ ఫుట్బాల్ మ్యాచ్కు పిలిచారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ ఫుట్బాల్ మ్యాచ్కు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ప్రపంచంలోనే ప్రముఖ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్కు వస్తున్నందున ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

ఢిల్లీలో కలిసిన పలువురు నాయకులను ఈ కార్యక్రమానికి రావాలని పిలిచినట్లు చెప్పారు. ఏఐసీసీ అగ్రనేతలను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో ఈనెల 8, 9వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు గురించి చర్చించినట్లు సమాచారం. ఇవే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సరళి, అనుసరిస్తున్న ప్రణాళికల గురించి మాట్లాడినట్లు సమాచారం.

%అఝుస్త్రవ.జూఅస్త్ర

%ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు : ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు.

మెస్సీ టూర్ వివరాలు : ఈనెల 13వ తేదీ శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు లియోనల్ మెస్సీ శంషాబాద్ ఎయిర్పోర్టు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మ్యాచ్‌కు హాజరవుతారు. కేవలం ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ కమిషనరేట్కు సంబంధించిన పోలీసులు సుమారు 2వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫలక్నుమా ప్యాలెస్లో మెస్సీ బస : భద్రత ఏర్పాట్లలో పోలీసులకు అదనంగా స్టేడియం లోపల వెయ్యి మంది వాలంటీర్లు డ్యూటీలో ఉంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఫైనల్ అయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేస్తారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్యాలెస్ పరిసరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఫలక్నుమా ప్యాలెస్ను తాజ్ హోటల్స్ యాజమాన్యం నిర్వహిస్తోంది.

టికెట్లు పాస్లు ఉన్నవారికే అనుమతి : ఫలక్నుమా ప్యాలెస్‌కు రాకపోకలు సాగించే మార్గాలు అక్రమంగా వచ్చేందుకు అవకాశమున్న ప్రాంతాలను పోలీసులను గుర్తిస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్‌లు, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు.

పాస్లు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమితించలేమని నిర్వాహకులు స్పష్టం చేశారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

# నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రభాగంలో నిలవాలి

● నాణేల పరంపరకు దక్షిణ భారతం ప్రసిద్ధి ● నాణేల అధ్యయనం అంటే ఆలోచనలను అధ్యయనం చేయడమే

● న్యూ మిస్ మ్యాటిక్స్ జాతీయ సెమినార్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : న్యూ మిస్ మ్యాటిక్స్ (నాణేల అధ్యయనం), వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో ఏర్పాటుచేసిన " దక్షిణ భారతదేశ నాణేలు మరియు ఆర్థిక వ్యవస్థ " అనే అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సు రెండు రోజులు జరిగే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఒక చిచ్చరపిడుగులా కొత్త ఆలోచనలను రగిలించే వేదిక కావాలని నా ఆశ అన్నారు. వివిధ సంస్థల మధ్య సహకారం పెరగాలి, యువ పరిశోధకులు అంతరశాస్త్రీయ అధ్యయనాలపై దృష్టి పెట్టాలి, న్యూ మిస్ మ్యాటిక్స్, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ ముందంజలో నిలవాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

వారసత్వ ఆధారిత పరిశోధనకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన రాష్ట్రాన్ని శాస్త్రీయ అధ్యయనం, సంస్కృతి సంరక్షణ, జ్ఞాన ఉత్పత్తిలో కేంద్రీకృత హబ్‌గా తీర్చిదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

దక్షిణ భారతదేశానికి ప్రపంచంలోనే అత్యంత సమృద్ధిగా నాణేల పరంపర ఉంది అని డిప్యూటీ సీఎం తెలిపారు. శా తవాహనులు, ఇక్ష్వాకులు తమ వాణిజ్య నెట్‌వర్క్‌లను నాణేల ద్వారా విస్తరించగా, కాకతీయుల నుండి విజయనగర సామ్రాజ్యపు వైభవం వరకు మన ప్రాంతపు నాణేలు ఆవిష్కరణ, కళాత్మకత, నైపుణ్యమైన రాజ్యపాలనకు ప్రతీకగా నిలిచాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ నాణేలు మనతో మాట్లాడతాయి, కొన్నిసార్లు బిగ్గరగా ఆ కాలపు పన్ను వ్యవస్థలు, ముద్రణ, సాంకేతికత, వాణిజ్య ప్రాధాన్యతలు, రాజకీయ దృక్పథం గురించి ఎన్నో విషయాలను వివరిస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఈ సదస్సు స్వతహాగానే చారిత్రాత్మకమైనది. వారసత్వ శాఖ ఇంతకు ముందు పురావస్తు %డ% మ్యూజియంల శాఖ114 ఏళ్ల ప్రయాణంలో తొలిసారిగా నాణేలపై మాత్రమే సర్వాంగ సుందరమైన జాతీయ సదస్సును నిర్వహించడం అభినందనీయం అన్నారు. సామ్రాజ్యాలు ఉదయించడం మరియు అస్తమించడం చూసిన ఈ శాఖకు ఇది నిజంగా ఒక అద్భుతమైన మైలురాయి అని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సదస్సు తెలంగాణకే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకూ గర్వకారణం అన్నారు.

న్యూ మిస్ మ్యాటిక్స్ అంటే చేతిలో పట్టుకునే చిన్న చిన్న లోహపు ముద్రల అధ్యయనం మాత్రమే అనిపించవచ్చు. కానీ ఒక నాణెం పైకి చూస్తే అది ఒక చిన్న ప్రపంచమే కనిపిస్తుంది అన్నారు. నాణేలు మన పురాతన "కంప్రెస్డ్ డేటా" లాంటివి అని తాను తరచూ భావిస్తుంటానని తెలిపారు. కొద్ది గ్రాముల లోహంలో ఆ కాలం ఆర్థిక వ్యవస్థ, రాజు ఆశయాలు, సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్య మార్గాలు, ధార్మిక చిహ్నాలు, దౌత్య సంబంధాలు అన్నీ అందులో నిక్షిప్తం అయి ఉంటాయి అన్నారు. పురావస్తు శాస్త్రవేత్తలు జిప్ ఫైల్‌ను కనుక్కుంటే దానికి 'కాయిన్' అన్న పేరు పెట్టేవారేమో అనిపిస్తుంది అని డిప్యూటీ సీఎం అన్నారు. ఓఈ రోజుల్లో భారత్ డిజిటల్ చెల్లింపుల్లో, ఫింటెక్ ఆవిష్కరణల్లో ప్రపంచాన్ని నడిపిస్తున్న సమయంలో పద్దెనిమిది పైసల కన్నా క్యూఆర్ కోడ్‌లు ఎక్కువగా కనిపిస్తున్న సమయంలో మన ఆర్థిక ప్రయాణం ఎంత దూరం వచ్చిందో ఈ సందర్భం మనకు గుర్తుచేస్తుందనీ తెలిపారు. వారసత్వం అంటే కేవలం వెనక్కి చూసుకోవడం కాదు నేటికీ ప్రభావం చూపుతున్న ఆలోచనల ఒక పెద్ద వలయం అర్థం చేసుకోవడమే అని తెలిపారు. నాణేలను అధ్యయనం చేయడం అంటే లోహాన్ని కాదు, ఆలోచనను అధ్యయనం చేయడం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. తెలంగాణ నుండి ఒకే ఒక నాణెం మనకు ఎంత చరిత్ర చెబుతుందో తెలుసుకోవచ్చు అన్నారు. కోటి లింగలలో పురావస్తు శాస్త్రవేత్తలు ఒక అద్భుతమైన శా తవాహన సీసపు నాణాన్ని కనుగొన్నారు చూడడానికి అది సాదాసీదాగా కనిపించేది కానీ లోతుగా చూస్తే అసాధారణమైనది అన్నారు. ఒక వైపు ఉజ్జయినీ చిహ్నం, నాలుగు చిన్న వృత్తాలు క్రాస్ ఆకారంలో, విశ్వ నియమం, నిరంతరతను సూచించే పురాతన భారత వాణిజ్య నెట్‌వర్క్‌లలో విస్తృతంగా ఉపయోగించిన చిహ్నం వంటివి ఉన్నాయి అన్నారు. మరో వైపు సరస్సు తీరానికి గోడలాగా లేదా స్తూప శైలి రైలింగ్ ఆకృతి దక్షిణ భారత బౌద్ధ కళలో కనిపించే ముద్ర అని వివరించారు. ఈ రెండు చిహ్నాల మధ్య ఒక బ్రాహ్మీ లిపి, ఒక శా తవాహన పాలకుడి పేరును సూచిస్తుంది. నేటి తెలంగాణ ప్రాంతంలో వారి ఉనికికి ఉన్న తొలితరపు ఆధారాలలో ఇదొకటి అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇలాంటి చిన్న నాణెం మనకు ఏమి చెబుతుంది అంటే? మొదట, తెలంగాణ పరధ్యాన ప్రాంతం కాదు, డెక్కన్ వాణిజ్య వ్యవస్థలో కీలక కేంద్రం అనే విషయాన్ని స్పష్టం చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రెండవది రాజకీయ అధికారం, బౌద్ధం, వాణిజ్యం ఇవన్నీ ఎంతగా పరస్పరం అనుసంధానమై ఉన్నాయో చూపుతుంది అని వివరించారు. మూడవది ఈ నాణెం సీసంతో తయారు కావడం డెక్కన్‌లో లభ్యమయ్యే లోహం మన పూర్వీకులు స్థానిక వనరుల ఆధారంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలను ఎంతో నైపుణ్యంగా నిర్మించారనేదనిర్మించారనేది సూచిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఒక్క నాణెంలోనే రాజకీయాలు, ఆధ్యాత్మికత, లోహశాస్త్రం, కళ, ఆర్థిక వ్యవస్థ వంటి అన్ని అంశాలు ఒకేచోట కలిసిపోయాయి అని వివరించారు. ఆధునిక చరిత్రకారుడు ఈ చిన్న లోహపు ముక్క చెప్పే విషయం చెప్పడానికి పేజీల తరబడి రాయాల్సి ఉంటుంది అన్నారు. అందుకే ఇక్కడున్న పరిశోధకులు, విద్యార్థులందరికీ నా హృదయపూర్వక అభినందనలు ఆర్థిక శాస్త్రం, సంస్కృతి, లోహశాస్త్రం, చరిత్ర అన్ని కలిసే ఈ అద్భుత రంగాన్ని ఎంచుకున్నందుకు సబికులందరికీ అభినందనలు తెలిపారు. సదస్సులో పాల్గొనే వారందరి మధ్య ఫలప్రదమైన చర్చలు, కొత్త స్నేహాలు, కొత్త అన్వేషణలు జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. మన శాస్త్రానికి, మన పూర్వీకుల చరిత్రను అర్థం చేసుకోవడానికి ఈ సదస్సులు మరింత విలువ తీసుకురావాలి అని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. సమావేశంలో తెలంగాణ హెరిటేజ్ డైరెక్టర్ అర్జునరావు, న్యూ మిస్ మ్యాటిక్ ఇండియా సొసైటీ చైర్మన్ డాక్టర్ డి. రాజారెడ్డి, న్యూ మిస్ మ్యాటిక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీలు ప్రొఫెసర్ పి.ఎన్. సింగ్, ప్రొఫెసర్ బింద దత్తాత్రేయ, డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందా ఎన్ ఎర్లీ హిస్టారిక్ సైట్ ఇన్ తెలంగాణ, ఆర్ట్, ఆర్కిటెక్చర్ మరియు ఐకోనోగ్రఫీ ఫ్రమ్ ఇతర పుస్తకాలను వేదికపై ఉన్న ప్రముఖులతో కలిసి డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యం

● తెలంగాణలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం ● నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం

● సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయ రహస్యం ● బలమైన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి సంకేతం



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నట్టు స్పష్టమవుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించడమే దీనికి నిదర్శనంగా తెలుస్తోంది. జిల్లాల వారీగా మెజారిటీ గ్రామ పంచాయతీల్లో తాను బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ సత్తాచాటింది. ఒకనాడు ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన పార్టీగా అనంతరం పరిణామాల్లో రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఇప్పుడు కాంగ్రెస్ తిరిగి తన పట్టును నిలుపుకుంది. తెలంగాణ పల్లెల్లో తిరిగి తన జెండాను రెపరెపలాడించింది.

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, సంక్షేమం అంటేనే కాంగ్రెస్ పార్టీ అనేంతగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజానికం స్వాగతిస్తున్నట్టు ఈ ఫలితాలతో తేటతెల్లమైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉచితంగా సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్, రైతు భరోసా,15 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలకు తెలంగాణ పల్లె ప్రజలు జైకొట్టారు. ఈ సంక్షేమ పథకాల ద్వారా గ్రామీణ ప్రజానీకం లబ్ది పొందుతున్నారనేందుకు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలమైన నాయకత్వం కూడా కాంగ్రెస్ పార్టీకి అదనపు బలాన్ని ఇచ్చిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ, పార్టీలో ఆయన నాయకత్వానికి ఎదురులేకపోవడం, రేవంత్ రెడ్డి నాయక్వంతో మంత్రులు మొదలుకొని, పీసీసీ కార్యవర్గం వరకు నేతలందరూ పూర్తి సమన్వయంతో పనిచేస్తుండడం కాంగ్రెస్‌ను తెలంగాణలో తిరుగులేని శక్తిగా నిలుపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బాధ్యత వహించి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చడం, ఇందుకోసం ఆయన అలుపెరుగని వ్యూహాలు అమలు చేయడం పార్టీ నేతల్లో కొత్త జోష్ నింపింది. ఇదే ఉత్సాహంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించిన విజన్ డాక్యుమెంట్, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితమే నేటి పంచాయతీ ఎన్నికల ఫలితాలని గాంధీ భవన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొందడం నియోజకవర్గ స్థాయిలో కూడా కాంగ్రెస్ బలోపేతం అవుతోందనడానికి సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో పార్టీ పునర్నిర్మాణం, సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ పీసీసీ కార్యకర్గంలో కొత్త నాయకత్వానికి అవకాశాలు ఇవ్వడం వంటి చర్యలు పార్టీ బలాన్ని పెంచాయని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ గెలుపు ద్వారా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి సుస్థిర స్థానాన్ని సంపాదించుకుని, బలమైన రాజకీయ శక్తిగా అవతరించిందనేందుకు పంచాయతీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని నిదర్శనంగా నిలిచాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# మంత్రి కొండా సురేఖపై కోర్టు సీరియస్..

● విచారణలకు హాజరు కాకపోవటంపై ఆగ్రహం

● నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలా అని నిలదీత ● తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా



'నాన్‌బెయిలబుల్' ప్రచారాన్ని ఖండించిన సురేఖ

హైదరాబాద్ : తెలంగాణ మంత్రి కొండా సురేఖపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామంటూ నాంపల్లి కోర్టు సీరియస్ అయింది. మాజీ మంత్రి కేటీఆర్‌పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో నాంపల్లి సెషన్స్ కోర్టులో విచారణ జరిగింది. కొండా సురేఖ విచారణకు హాజరుకాకపోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేస్తూ.. ఆ రోజున కొండా సురేఖ ప్రత్యక్షంగా కోర్టుకు హాజరుకావాల్సిందేనని చెప్పారు. లేదంటే పోలీసులే నాన్ బెయిలబుల్ వారెంట్‌తో ఆమెను హాజరుపర్చాలని ఆదేశించారు. కాగా, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కూడా ఈ ఏడాది ఆగస్టు 2న నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ సహా సినీనటి సమంత విడాకుల విషయంలో కేటీఆర్‌పై కొండా సురేఖ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నిరాధార ఆరోపణలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోర్టు అప్పట్లోనే ఆదేశించింది.

కొండా సురేఖ చేసిన చేసిన కామెంట్లను న్యాయస్థానం నేరంగా పరిగణించింది. కేటీఆర్ తరపు లాయర్ సిద్ధార్థ్ పోగుల చేసిన వాదనలను న్యాస్థానం సమర్థించింది. ఇప్పటికే సాక్షుల వాంగ్మూలాలతో పాటు కేసు సంబంధించిన పత్రాలను పరిశీలించింది. ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయడానికి కావాల్సిన ఆధారాలు ఉన్నట్లు ఆగస్టులో తేల్చింది. తనకు కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయలేదని కొండా సురేఖ అన్నారు. ఫిబ్రవరి 5న విచారణకు హాజరుకావాలని కోర్టు చెప్పిందని తెలిపారు. తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆమె అన్నారు.

## అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల పేరిట 'సైబర్' వల.. జాగ్రత్త!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద ఎవరూ క్లెయిమ్ చేయకుండా పేరుకుపోయిన డిపాజిట్లపై సైబర్ క్రిమినల్స్ కన్నుపడింది. ఈ డిపాజిట్ల కోసం ఆర్‌బీఐ తీసుకొచ్చిన ఉద్గామ్ పోర్టల్‌ని సైబర్ కేటుగాళ్లు ఆసరా చేసుకొంటున్నారు. డబ్బులు ఇప్పిస్తామంటూ నకిలీ లింకులు పంపి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లకు సంబంధించి అధికారిక వెబ్‌సైట్ మాత్రమే వాడాలని సూచించారు. ఆర్‌బీఐ/బ్యాంకుల పేరుతో వచ్చే సందేశాల్లోని లింకులను నమ్మొద్దని కోరారు. ఆర్‌బీఐ ఎప్పుడూ ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను అడగదన్న ఆయన.. వాటిని ఎవరితోనూ షేర్ చేయొద్దని కోరారు. ఏదైనా అనుమానం వస్తే నేరుగా బ్యాంకు శాఖను సంప్రదించాలని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయడం లేదా లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం..



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక

## ప్రజల విశ్వాసానికి నిదర్శనం : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్

ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.




17న శీతాకాల విడిది కోసం

# రాష్ట్రపతి రాక

● ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి బస

● ఉన్నతాధికారులతో ఏర్పాట్లు సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శీతాకాల విడిదిలో భాగంగా గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, జీహెచ్‌ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ . ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచిగా గెలిచిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తండ్రి

95 ఏళ్ల వయసులో.. శేష జీవితం గ్రామాభివృద్ధికి అంకితం చేస్తానన్నరామచంద్రారెడ్డి



నాగారం: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించారు. సూర్యాపేట జిల్లా నాగారం సర్పంచి అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి మద్దతుతో బరిలో నిలిచారు. 95 ఏళ్ల వయసులోనూ సమాజసేవకు సిద్ధమంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేష జీవితం గ్రామాభివృద్ధికి అంకితం చేయాలనేదే తన ఆకాంక్ష అని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో గ్రామానికి తన కుటుంబం చేసిన సేవలను గుర్తుచేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇవాళ వెలువడిన ఫలితాల్లో రామచంద్రారెడ్డి విజయం సాధించారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

ఆటా మహాసభ, బిజినెస్ సెమినార్‌లకు ఆహ్వానించిన ఆటా ప్రతినిధులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 19వ మహాసభలు యువజన సదస్సు అమెరికాలోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు జరగనున్నాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును గురువారం నాడు ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ఎలెక్ట్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ఈశ్వర్ బండా మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆటా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా, డిసెంబర్ 19న హైదరాబాద్ టీ-హబ్‌లో నిర్వహించనున్న బిజినెస్ సెమినార్‌కు కూడా ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఈ సమావేశంలో అమెరికా-తెలంగాణ మధ్య వ్యాపార, సాంకేతిక, స్టార్టప్ రంగాల అనుబంధాన్ని బలోపేతం చేయడానికి ఆటా చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.ఆటా మహాసభల్లో అమెరికాలోని ప్రవాస తెలుగు సమాజం, వ్యాపారవేత్తలు, యువ ఇన్నోవేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమాల్లో సాంస్కృతిక వేడుకలు, యూత్ కాన్ఫరెన్సు, బిజినెస్ కాన్ఫరెన్సులు, ఎన్‌ఆర్‌ఐ సదస్సులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంత్రికి వివరించారు.

రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌పై

## సీఎంకు ఖర్గే, ప్రియాంక అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభినందనలు తెలిపారు. తెలంగాణ భవిష్యత్ ముఖచిత్రాన్ని డాక్యుమెంట్ ఆవిష్కరించిందని వారు పేర్కొన్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీలను వారి నివాసాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైన తీరు, తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణపై వారి మధ్య చర్చ కొనసాగింది. సమ్మిట్‌లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రాబట్టేందుకు ఒప్పందాలు చేసుకోవడంపై అగ్ర నేతలు సీఎంను ప్రశంసించారు. సీఎం వెంట మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు సురేశ్ షెట్కార్, మందాడి అనిల్ కుమార్, పోరిక బలరాం నాయక్, డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీకృష్ణ ఉన్నారు.

### మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చిత్రపటానికి సీఎం నివాళి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.
ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మెస్సి ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాట్లపై డిజిపి సమీక్ష

ఉప్పల్ స్టేడియంలో కలియదిరిగిన బి. శివధర్ రెడ్డి



హైదరాబాద్‌: 13న ఫుట్ బాల్ క్రీడాకారుడు మెస్సితో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన భద్రతాపరమైన, ఇతర ఏర్పాట్లపై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి గురువారం నాడు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మ్యాచ్‌కు సంబంధించిన సమగ్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు చెందిన అధికారులతో పాటు మ్యాచ్ నిర్వాహకులు కూడా ఈ సమావేశంలో హాజరై, తమ శాఖల ద్వారా జరుగుతున్న ఏర్పాట్లను డిజిపి కి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి మాట్లాడుతూ....మ్యాచ్‌కు తరలివచ్చే ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా, వారికి సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, ఫుట్‌బాల్ ప్రొఫెషనల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సికి ఉన్న ప్రపంచవ్యాప్త ఇమేజ్ దృష్ట్యా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొంటున్నందున భద్రతాపరమైన ఏర్పాట్లు అత్యంత పటిష్టంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రేక్షకులకు సంబంధించిన మార్గదర్శకాలు, భద్రతా నియమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇందుకోసం మెట్రో రైల్వేలో, నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసే ప్రచార బోర్డుల ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ట్రాఫిక్ మళ్లింపు వివరాలను తెలియజేయాలని డిజిపి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, అధికారులు ఉప్పల్ స్టేడియం భద్రతాపరమైన అనుకూలతలను డిజిపి కి వివరించారు. 23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని, సెక్యూరిటీ పరంగా చాలా అనువైనదని వారు తెలిపారు. స్టేడియంలో నార్త్, ఈస్ట్, వెస్ట్, నార్త్ అనే నాలుగు ప్రధాన స్టాండ్లుగా విభజించడం జరిగిందని, దాదాపు 39 వేల మంది కూర్చునే సామర్థ్యం ఈ ప్రాంగణానికి ఉందని వివరించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ మ్యాచ్‌ను ఎటువంటి లోపాలు లేకుండా, విజయవంతంగా నిర్వహించాలని డిజిపి అన్నారు.సమీక్షా సమావేశంలో శాంతిభద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, డిజి, ఎస్పీఎఫ్ శ్రీమతి స్వాతి లక్రా, అడిషనల్ డిజిపి (సీఐడీ) చారు సిన్హా, అడిషనల్ డీజీపీ (ఇంటెలిజెన్స్) విజయకుమార్, డిజి,ఫైర్ సర్వీసెస్ విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, మల్కాజిగిరి డిసిపి శ్రీధర్, నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ శ్రీమతి పద్మజ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# "డిజిటల్ సేఫ్టీ"లో రోల్ మోడల్‌గా తెలంగాణ

- "విజన్ 2047 డాక్యుమెంట్"లో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్
- పౌరుల భాగస్వామ్యంతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట
- "ఎస్ సీ ఎస్ సీ కాంక్లేవ్ 2025"లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





హైదరాబాద్: తెలంగాణను "డిజిటల్ సేఫ్టీ"లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే "తెలంగాణ రైజింగ్ విజన్ - 2047" డాక్యుమెంట్ లోనూ కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను పొందుపర్చామన్నారు. గురువారం హెచ్ఐసీసీ లో నిర్వహించిన "సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్ సీ ఎస్ సీ) కాంక్లేవ్ 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రోజుకో తరహాలో మోసాలకు పాల్పడుతూ సైబర్ నేరగాళ్లు సవాలు విసురుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా 265 మిలియన్లకు పైగా సైబర్ దాడులు జరిగాయన్నారు. తెలంగాణలోని కీలక రంగాలకు చెందిన సంస్థలు, కంపెనీలపై గతేడాది 17వేలకు పైగా ర్యాన్సమ్ వేర్ దాడులు జరిగినట్లు ఓ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ అధ్యయనంలో తేలిందన్నారు.
ఒక్క సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే ఏడాది వ్యవధిలో రూ.800 కోట్లకు పైగా సైబర్ నేరగాళ్లు కొల్లగొట్టడం వాస్తవ పరిస్థితికి నిదర్శనమన్నారు. ఇలాంటి తరుణంలో సాంప్రదాయ పోలీసింగ్ కాకుండా స్మార్ట్ పోలీసింగ్ అవసరమని గుర్తు చేశారు. పౌరుల భాగస్వామ్యంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని వివరించారు. మోసం జరిగిన తర్వాత కాకుండా ముందే స్పందించి సైబర్ నేరగాళ్లను కట్టడి చేసే వ్యవస్థ అవసరమన్నారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్స్, రియల్ టైం మానిటరింగ్, ఓపెన్ ఇన్నోవేషన్ లాంటి అధునాతన వ్యవస్థల ద్వారా తమ ప్రభుత్వం పౌరుల డిజిటల్ సేఫ్టీకి చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తు... వారిని "వారియర్స్"గా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ (హైదరాబాద్) లారా విలియమ్స్, ఏడీజీపీ చారుసిన్హా, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఎస్ సీ ఎస్ సీ సెక్రెటరీ జనరల్ రమేష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌పై కవిత మరో బ్రహ్మాస్త్రం..

కేసీఆర్‌పైనే గురిపెడుతోందంటూ గుసగుసలు



హైదరాబాద్ : కారు పార్టీపై అస్త్రాలను సంధించడమే పనిగా పెట్టుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఇప్పుడు మరోకటి వదిలారు. ఈసారి తన తండ్రి, మాజీ సీఎం అయిన కేసీఆర్‌ను కూడా వదల్లేదు. అంతేకాదు యూటీ, బీటీ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. అసలింతకీ ఈ ఉద్యమ బ్యాచ్ ఎవరు? బంగారు తెలంగాణ బ్యాచ్ ఎవరు? అసలు కవిత ఏమన్నారు? దాని అర్థం, పరమార్థం ఏంటి? అన్నాకు ..గా లేనిది ఇప్పుడే కవితకు ఈ బ్యాచ్‌లు ఎందుకు గుర్తొచ్చాయి?
బీటీ అంటే బంగారు తెలంగాణ బ్యాచ్..
జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు%ె% ఉప్పల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, మేడ్చల్ కూకట్‌పల్లిలో మొత్తం బీటీ బ్యాచ్ గెలిచిందంటున్నారు కవిత. ఇంతకీ ఈ బీటీ బ్యాచ్ ఏంటనదే కదా మీ సందేహం? బీటీ అంటే బంగారు తెలంగాణ బ్యాచ్ అని. ఈ పదం ఎప్పుడో ఎక్కడో విన్నట్టు ఉందా? ఉంటుంది. ఎందుకంటే సరిగ్గా దశాబ్ద క్రితం.. అంటే తెలంగాణ వచ్చిన కొత్తలో వినిపించిందే ఈ పదం. అప్పట్లో ఇతర పార్టీల్లో గెలిచి.. బీఆర్ఎస్‌లో చేరిన నేతలను బీటీ బ్యాచ్ అని పిలిచేవారు. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడే పదాన్ని వాడుతున్నారు కవిత. ఎందుకు? అనేదే ఇప్పుడు ప్రశ్న.
టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన నేతలు 2014 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరి పదవులు దక్కించుకున్న వాళ్లను ఇలా బీటీ బ్యాచ్ అని పిలిచేవారు. ఉద్యమంలో కష్టపడిన వాళ్లకు కాకుండా.. ఇలా పార్టీ మారి వచ్చిన వాళ్లకు పదవులు కట్టబెట్టడంపై అప్పట్లో తీవ్రంగా విమర్శలు కూడా వచ్చాయి. బంగారు తెలంగాణ ఫలాలను అందుకుంటున్నారంటూ వీళ్లను బీటీ బ్యాచ్ అంటూ బీఆర్ఎస్‌లోని కొంతమంది నేతలు సెటైరిక్‌గా పిలుచుకునేవాళ్లు. ఆ సమయంలో బీఆర్ఎస్‌లోనే కవిత.. అప్పుడు మాట్లాడలేదు.. కనీసం రెండోసారి గెలిచాక కూడా ఈ అంశంపై ఎలాంటి స్పందన లేదు.. దాదాపు పదేళ్ల మౌనంగా ఉండి.. ఇప్పుడు కవిత ఇలా మాట్లాడటం వెనక మతలబేంటి? అనే చర్చ ఇప్పుడు బీఆర్ఎస్ నేతలతో పాటు.. ప్రజల్లో జరుగుతున్న చర్చ.
కవిత యూటీ బీఆర్ఎస్ స్టాండ్ తీసుకుంటున్నారనేది ఇప్పటికే అందరికి అర్థమైంది. కానీ ఇలాంటి యూటీ, బీటీ బ్యాచ్ అంటూ మాట్లాడటం ఎంత వరకు మేలు చేస్తుందో కానీ.. అంతో ఇంతో బ్యాక్ ఫైర్ అవ్వడం మాత్రం తప్పదు. నాట్ ఓన్లీ యూటీ, బీటీ.. బీఆర్ఎస్‌పై చేసే విమర్శలు, ఆరోపణలు విన్న ప్రతిసారీ ఇన్నాళ్లు ఏం చేశావు కవితక్క అనే ప్రశ్నవే ప్రజలు వేస్తున్నారట. ఇన్నాళ్లు నాకు తెలియదు.. ఇప్పుడే తెలిసింది అన్నట్టుగా కవిత మాట్లాడుతున్న అవి అసలు నమ్మబలేలా లేవనేది జనం మాట. ఒక్కసారి ఈ మాటలు వినండి.. మీకు ఇంకొన్ని డౌట్స్ రాక మానదు
కవిత చేసిన అక్రమాల చిట్టా ఉందంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు. కవిత చేసిన అక్రమాల చిట్టా మా దగ్గర ఉంది.. ఆమె అక్రమాల గురించి మాట్లాడితే అస్సలు తట్టుకోలేరు అంటున్నారు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. అంటే జాగృతి కవిత తప్పులను ఆయన లెక్కపెడుతున్నట్టు కనిపిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో జాగృతిని బరిలోకి దింపుతారని.. అందుకే ఈ ప్రాంతంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కవిత టార్గెట్ చేశారన్న చర్చ కూడా జరుగుతోంది. అయితే.. ఇంతకాలం కవిత విషయంలో చూసీ చూడనట్లు వదిలేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. ఇకపై మాత్రం మాటకు మాట ఇవ్వాలిందేనని డిసైడ్ అయ్యారు. అందుకే.. మాధవరం అంత ఫైర్ అయ్యారంటున్నారు.
ఏదేమైనా కవిత వ్యవహారం ఇప్పుడు బీఆర్ఎస్‌కు చిరాకు తెప్పిస్తుండగా.. కాంగ్రెస్ నేతలు మాత్రం కాగల కార్యం కవితే తీరుస్తుందన్నట్టుగా లోలోన సంతోషపడుతున్నారు. మొత్తానికి బీఆర్ఎస్ పాలన తీరు, అందులో లోపాలను కేసీఆర్ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తే చెప్పడం మాత్రం హైలెట్ అని చెప్పాలి.

# అట్టహాసంగా ప్రారంభమైన ఆర్చరీ పోటీలు

## 45వ సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ - 2025



హైదరాబాద్ : 45వ సీనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2025 గురువారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (%%%), బేగంపేట్ లో జాతీయస్థాయిలో అట్టహాసంగా ప్రారంభమైనవి . ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు బి. రాజు గారు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి ఏపీ జితేందర్ రెడ్డి (అధ్యక్షులు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ %% తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు) హాజరయ్యారు.
బి. రాజు మాట్లాడుతూ 1973లో హైదరాబాద్ నగరంలో తొలిసారి నేషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ నిర్వహించబడిందని, దాదాపు 48 సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ ప్రతిష్ఠాత్మక జాతీయ పోటీ హైదరాబాద్‌లో జరగడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.
ఈ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి మొత్తం 403 యూనిట్లు,
మొత్తం 971 మంది పురుష మహిళా ఆర్చర్లు పాల్గొంటున్నారని వెల్లడించారు.
1978లో హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో బెహరాన్ మిస్త్రీ కెప్టెన్‌గా, కె.ఎం. అహ్మద్ గారు ఆ సమయంలో తెలంగాణ ఆర్చరీ అధ్యక్షులుగా ఉన్న విషయాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు, ఆల్ ఇండియా ఆర్చరీ అసోసియేషన్ ప్రతినిధులు, జ్యూరీ సభ్యులు, కోచ్‌లు, ఆర్చర్లు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.
అంతర్జాతీయ ఖ్యాతి గడించిన భారత ఆర్చర్లు తరుణ్ రాయ్, దీపికా కుమారి, జ్యోతి సురేఖ, శీతల్ దేవి, అలాగే తెలంగాణ నుండి చికిత, తానిపర్తి సనం, రాజేందర్ ప్రతీక్ అట్ట తదితరులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
ముఖ్య అతిథి హాజరై పోటీలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల ఏపీ జితేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విలువిద్యకు మన పురాణ ఇతిహాసాల్లో మహత్తర దృశ్యాలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఎంతో ప్రాచీనమైన ఈ క్రీడకు మనదేశంలో వైభవం తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్వయంగా క్రీడాకారులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ నెల 13న ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీతో కలిసి ముఖ్యమంత్రి గారు ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారని వెల్లడించారు.అలాగే, 45వ సీనియర్ ఆర్చరీ ముగింపు వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హాజరవుతారని చెప్పారు.తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్‌కు అవసరమైన క్రీడా ప్రాంగణం, కోచ్‌లు, అలాగే అసోసియేషన్‌కు ప్రత్యేక అధికారిక కార్యాలయం నిర్మాణం కోసం సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్విన్ రావు డెవలప్మెంట్ కమిటీ మెంబర్ ఫృథ్వి శంకర్రావు ట్రెజరర్ %-% స్పంద బాలి,అలే ఇండియా ఆర్చరీ అసోసియేషన్ (ట్రెజరర్ %-% జోరేన్,వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సత్యనారాయణ,తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ (ట్రెజరర్ సతీష్,స్పోర్ట్స్ అథారిటీ, తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ లు రవీందర్,చంద్రారెడ్డి టెక్నికల్ డెలిగేట్స్, మేనేజర్లు, కోచ్‌లు మరియు ఆర్చర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కర్టెన్ రైజర్ ఆవిష్కరణ

పర్యాటక భవన్‌లో బెలూన్ ఎగురవేత



హైదరాబాద్, : తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఫెస్టివల్ కు సంబంధించిన ప్రమోషన్ ఈవెంట్స్ మొదలుపెట్టారు. ఈ ఫెస్టివల్ కర్టెన్ రైజర్ ను బుధవారం సాయంత్రం టూరిజం ప్లాజాలో టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక కలిసి ఆవిష్కరించారు. టూరిజం భవనం పై ప్రచార బెలూన్ లను కూడా ఎగురవేశారు. ఏడువందల పైగా వివిధ దేశాల నుంచి సైతం వచ్చిన సినిమాల ప్రొమోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రతిష్ఠ పెరిగిందని ఏడిరిందని, యూరప్, అమెరికా వంటి దేశాల నుంచి సినిమాలు వచ్చాయని చెప్పారు. భారతదేశంతో పాటు వివిధ దేశాల నుంచి 700 కి పైగా చిత్రాలు రావడం హర్షించదగిన విషయమని అన్నారు. నూతనంగా ఫిలిం ఇండస్ట్రీలోకి వచ్చే యువతీ యువకులకు ఇదొక గొప్ప వేదిక అవుతుందని ఆమె అన్నారు. అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్ ఖ్యాతిని పెంచేలా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ఈ చిత్రోత్సవాన్ని నిర్వహించే దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్ బృందాన్ని అభినందించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం నుండి వారు చేసిన అవిశ్రాంత కృషిని ఆమె ప్రశంసించారు. హైదరాబాద్‌లో అద్వాన్స్ టెక్నాలజీతో రూపొందినదిన ప్రసాద్ ఐమాక్స్‌లో ఈ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైన 60 మంది చిత్రనిర్మాతలందరికీ ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
దాదాసాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిల్మ్ స్టడీస్ అధినేత, అంకురం దర్శకుడు ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతూ మూడు రోజుల పాటు షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించి వదిలేయడం కాకుండా , తరువాత కూడా సినిమాలు పంపిన యువతతో, సినిమాలు చూసిన యువతతో ఒక అవగాహన సదస్సు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. దీని ద్వారా సినిమాల్లో ఆసక్తిగా ఉన్నారు అనేక అంశాలపై అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 19,20,21 తేదీల్లో ఈ ఫెస్టివల్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డీ సీ డైరెక్టర్ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ బయోఆగ్రి పాలసీ రూపొందించే దేశంగా భారత్

ప్రముఖ మైక్రోబయాలజిస్ట్ ప్రొఫెసర్ ఎం.ఎస్. రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచ బయోఅగ్రి పాలసీ రూపొందించే దేశంగా భారత దేశం ఎదుగుతోందని పలువురు వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన బయో అగ్రి 2025లో ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రముఖ మైక్రోబయాలజిస్ట్ మరియు గ్లోబల్ బయోఆగ్రి రాయబారి, ఆసియా పీజీపీఆర్ సొసైటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ జీవ వ్యవసాయ పర్యావరణ వరంగా మరింత పరిపక్వత చెందాలని పిలుపు నిచ్చారు. శాస్త్రవేత్తలు, పరిశ్రమ ప్రముఖులు, రైతులను ఉద్దేశించి ప్రొఫెసర్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఇప్పుడు "ఒక ఉద్యమం, సహకారానికి ఒక వేదిక మరియు భవిష్యత్తు కోసం ఒక రోడ్‌మ్యాప్" గా పరిణామం చెందిందని అన్నారు. భారతదేశ జీవ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో రెండు దశాబ్దాల పాటు నాయకత్వం వహించిన బయోఆగ్రి ఇన్‌పుట్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ను ఆయన ప్రశంసించారు. "జీవశాస్త్రానికి గుర్తింపు మరియు విశ్వసనీయత కల్పించడంలో, బీపా వారికి ఒక వేదికను ఇచ్చిందన్నారు. "బయోఫెర్టిలైజర్లు, బయోస్టిమ్యులెంట్లు, సూక్ష్మజీవుల టీకాలు బయో-నెమటిసైడ్లు ఇకపై బల్క్ సాధనాలు కావు. అవి నేల పునరుత్పత్తి, ప్రజారోగ్యం, పర్యావరణ సమతుల్యత మరియు రైతు సంక్షేమానికి మార్గాలు." అని ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డి అన్నారు. జీవశాస్త్రం స్థిరత్వం, ధ్రువీకరణ మరియు విశ్వసనీయతకు సంబంధించి రైతుల ఆందోళనలను ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ కృషి వికాస్ యోజన సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ ను ప్రభావితం చేస్తుందన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలి

లోక్‌సభలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి.. విజ్ఞప్తి



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం లోక్‌సభలో చర్చకు వచ్చింది. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ కీలకమైన అంశాన్ని ప్రస్తావించారు. రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా చారిత్రక నిర్ణయం తీసుకుందని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, ఈ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇది రాష్ట్రంలో బీసీ వర్గాలకు మెరుగైన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు. అయితే, ఈ కీలకమైన బీసీ రిజర్వేషన్ల బిల్లును సుమారు ఆరు నెలల క్రితమే ఆమోదం కోసం గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వద్దకు పంపించడం జరిగిందని చామల కిరణ్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. అయినప్పటికీ, ఇప్పటివరకు గవర్నర్ నుండి ఎటువంటి నిర్ణయం వెలువడలేదని.. బిల్లు పెండింగ్‌లో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రాష్ట్రంలో బీసీ వర్గాల ప్రజలు ప్రయోజనాలను పొందడంలో జాప్యం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, దేశానికి ఒక ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. తెలంగాణలో నివసిస్తున్న బీసీల మనోభావాలను, వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుకు త్వరగా ఆమోదం లభించేలా ప్రధానమంత్రి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక శాతం ఉన్న బీసీల ఆకాంక్షలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం, గవర్నర్ ఈ బిల్లును త్వరగా ఆమోదించాలని ఆయన కోరారు.

**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)
నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)
అనుబంధం IV (నియమం 8(1)) స్వాధీనత ప్రకటన చూడండి

"ఫైనాన్స్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని ఋణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడమైనది. ఫైనాన్షియల్ అసెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 3తో కలిపి సెక్షన్ 13(12) కింద ఉన్న అధికారాలను వినియోగించి, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు.

| ఋణగ్రహీత పేరు / సహ-ఋణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేదీ |
| --- | --- | --- |
| (Loan A/C No.) 23660000976512, సింగపురం రాజ్ కుమార్, సింగపురం ఎల్లమ్మ, సింగపురం కొమురయ్య | 24-Sep-24 Rs. 6,40,577/- 13-సెప్టెంబర్-24 నాటికి ఆరు లక్షల నలభై వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 06-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: Rcc & Bt రూఫ్ హౌస్ ఓపెన్ ప్లేస్ తో, H.No.3-99 తో, 177.33 చదరపు గజాలు లేదా 148.25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, Rcc రూఫ్ ప్లింత్ ఏరియా 241.12 చదరపు మీటర్లు, మరియు Bt రూఫ్ ప్లింత్ ఏరియా 119.25 చదరపు అడుగుల విస్తీర్ణంలో, రాయపర్తి గ్రామం మరియు మండలం, వరంగల్ జిల్లా ... CC రోడ్డు, పశ్చిమం: వేణు విలువిన్న ఇల్లు, ఉత్తరం: గంగాపురి ఇల్లు, దక్షిణం: CC రోడ్డు సరిహద్దులుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 24630000025991, లకావత్ శ్రీను, లకావత్ సుజాత | 8-May-25 Rs. 533613/- 8-మే-25 నాటికి ఐదు లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల పదమూడు రూపాయలు మాత్రమే | 6-Dec-25 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: RCC రూఫ్ హౌస్ ఓపెన్ ప్లేస్ బేరింగ్ G.P.H.No.3-86/1 విస్తీర్ణంలో 147.28 చదరపు గజాలు లేదా 123.14 చదరపు మీటర్లు, 620.55 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలతో, బాలునాయక్ తాండా గ్రామ పంచాయతీ ..., వరంగల్ జిల్లా ... సరిహద్దులు: తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పడమర: గురులోతు యాకూబ్ ఇల్లు, ఉత్తరం: దారి, దక్షిణం: లకావత్ రవి ఇల్లు | | |

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న వ్యక్తులకు సెక్షన్ 13(4) కింద ... స్వాధీనం చేసుకున్నారు. ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 11/12/2025 స్థలం : వరంగల్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




## మన సంస్కృతే మన గుర్తింపు!

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. దివ్వెల పండుగగా ప్రసిద్ధి చెందిన దీపావళి, యునెస్కో అమూర్త సాంస్కృతిక వారసత్వం ప్రాతినిధ్య జాబితాలో చేరింది. భారతదేశం తొలిసారిగా ఆతిథ్యం ఇస్తున్న యునెస్కో అంతర్–ప్రభుత్వ కమిటీ 20వ సదస్సు (ఢిల్లీలోని ఎర్రకోట వద్ద)లో ఈ చారిత్రక నిర్ణయాన్ని ప్రకటించారు. చీకటిపై వెగు, అధర్మంపై ధర్మం సాధించిన విజయాన్ని సూచించే ఈ పండుగకు లభించిన ఈ ప్రపంచ గుర్తింపు, ప్రతి భారతీయుడికీ గర్వకారణం. ఇది కేవలం ఒక పండుగకు దక్కిన గౌరవం మాత్రమే కాదు, భారతీయ నాగరికత, జీవన విధానానికి లభించిన అపూర్వమైన గుర్తింపు, .యునెస్కో అమూర్త సాంస్కృతిక వారసత్వ జాబితా అనేది ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న మానవ సమాజాల నోటి మాట సంప్రదాయా, ప్రదర్శన కళ, సామాజిక ఆచారా, ఉత్సవా, ప్రకృతి, విశ్వం గురించిన జ్ఞానం, సాంప్రదాయ హస్తకళల నైపుణ్యాలను పరిరక్షించడానికి, వాటికి ప్రాచుర్యం కల్పించడానికి ఉద్దేశించబడింది. ఈ జాబితాను 2003 కన్వెన్షన్ ఆధారంగా రూపొందించారు. ఈ జాబితాలో చేర్చడం ద్వారా ఆ సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపు లభించడమే కాకుండా, దాని పరిరక్షణకు ప్రపంచ సమాజం నుండి సహాయం లభిస్తుంది. దీపావళి చేరికతో యునెస్కో అమూర్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో భారత్ నుండి మొత్తం 16 అంశాచోటు దక్కించుకున్నాయి. దీపావళికి ముందు ఈ జాబితాలో చేరిన ముఖ్యమైన భారతీయ పండుగ, ఆచారాలలో వేద పఠన సంప్రదాయం, రాముని జీవిత కథను ప్రదర్శించే రామలీల, కేరళకు చెందిన పురాతన సంస్కృత రంగస్థల సంప్రదాయం అయిన కుటియాట్టం, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన యుద్ధ, జానపద నృత్యమైన ఛౌ నృత్యం, రాజస్థాన్‌కు చెందిన కాల్‌బేలియా నృత్య రూపం, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సాధన అయిన యోగా, ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన మానవ సమూహం అయిన కుంభ మేళా, దుర్గా దేవి ఆరాధనకు సంబంధించిన కోల్‌కతా దుర్గా పూజ మరియు నవరాత్రి పండుగ సందర్భంగా చేసే గుజరాత్ గర్బా నృత్యం వంటివి ఉన్నాయి. దీపావళి అనేది కేవలం భారతదేశానికి మాత్రమే పరిమితమైన పండుగ కాదు. ఇది తన సందేశాన్ని సరిహద్దుదాటి ప్రపంచమంతటా విస్తరించింది. యునెస్కో గుర్తింపు పొందిన తర్వాత ఈ పండుగ యొక్క విశ్వజనీన ఆకర్షణ మరింత పెరుగుతుంది. హిందువుమాత్రమే కాక, జైను, సిక్కు, మరియు బౌద్ధుకూడా దీపావళిని తమ సంప్రదాయాల ప్రకారం జరుపుకుంటారు. ఉదాహరణకు, జైనుదీనిని మహావీరుడి మోక్ష ప్రాప్తి దినంగా, సిక్కుబందీ చోర్ దివస్‌గా జరుపుకుంటారు. ఈ పండుగ బ్రిటన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి పాశ్చాత్య దేశాలలోనే కాకుండా, మలేషియా, సింగపూర్, ఇండోనేషియా, మారిషస్, శ్రీలంక వంటి ఆసియా దేశాలలో కూడా అధికారిక సెలవుదినంగా గుర్తించబడుతోంది. . ఈ ప్రపంచవ్యాప్త వేడుక దీపావళి కేవలం మతపరమైన ఉత్సవం కాదని, అది ః వెగుః ఆవశ్యకతను, ఃవిజయంః యొక్క స్ఫూర్తిని చాటి చెప్పే ఒక మానవీయ ఉత్సవం అని నిరూపిస్తుంది. యునెస్కో గుర్తింపుతో దీపావళికి ప్రపంచ వేదికపై గౌరవం లభించినప్పటికీ, దాని సాంప్రదాయ స్వచ్ఛతను పరిరక్షించడంలో కొన్ని సవాళు ఉన్నాయి. ఆధునికత పేరుతో పర్యావరణానికి హాని కలిగించే విధంగా రసాయన బాణసంచా వాడకం, పండుగను కేవలం విలాసవంతమైన వినియోగ సంస్కృతిగా మార్చడం వంటి అంశాపండుగ యొక్క అసఆధ్యాత్మిక, సాంస్కృతిక విదెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రభుత్వం, ప్రజచొరవ తీసుకోవాలి. ప్రభుత్వం తరపున, పండుగ యొక్క పర్యావరణహిత పద్ధతులను (మట్టి ప్రమిద, సహజ రంగుల ముగ్గు) ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టవచ్చు. పండుగ సందర్భంగా నిర్వహించే స్థానిక సాంస్కృతిక ప్రదర్శనలకు, పర్యావరణహిత ఉత్పత్తుల విక్రయాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా సాంప్రదాయ హస్తకళాకారులను, కళాకారులను ప్రోత్సహించవచ్చు. విద్యార్థులకు దీపావళి యొక్క చారిత్రక, పర్యావరణ ప్రాముఖ్యత గురించి పాఠ్యాంశాలలో చేర్చడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఈ విలను అందించవచ్చు.దీపావళికి లభించిన ఈ గుర్తింపు ఇతర భారతీయ పండుగ, సంప్రదాయాలకు కూడా ప్రపంచ గుర్తింపు లభించేందుకు మార్గం సుగమం చేస్తుంది. ఈ దిశగా భారత్ మరింత చురుకుగా కృషి చేయవలసిన అవసరం ఉంది. దీనికి ప్రధానంగా బ్రాండింగ్ , దస్త్రాల సమర్పణ అత్యంత కీలకం. మన పండుగల చరిత్ర, ప్రాముఖ్యత, వైవిధ్యం గురించి సమగ్ర పరిశోధన చేసి, యునెస్కో ప్రమాణాలకు అనుగుణంగా పటిష్టమైన దస్త్రాలను తయారు చేయాలి. ఈ పండుగకేవలం భారత్‌లోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ డయాస్పోరా ద్వారా ఎలా జరుపుకుంటున్నారు, వాటి విశ్వజనీన సందేశం ఏమిటి అనే అంశాలను ప్రముఖంగా ప్రచారం చేయాలి. విదేశాంగ మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక శాఖ సమన్వయంతో ఇతర దేశాల మద్దతును కూడగట్టడం, ఈ సంప్రదాయాలను అంతర్జాతీయ సాంస్కృతిక వేదికలపై ప్రదర్శించడం వంటి ఃసాంస్కృతిక దౌత్యంః అవసరం. సంక్రాంతి, హోలీ వంటి ఇతర ప్రధాన పండుగలతో పాటు, అంతరించిపోతున్న లేదా ప్రత్యేక ప్రాంతాలకే పరిమితమైన జానపద కళ, ఆచారాలను కూడా గుర్తించి, వాటికి యునెస్కో గుర్తింపు కోసం కృషి చేయాలి.

యునెస్కో జాబితాలో దీపావళి చేరడం భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో గణనీయంగా పెంచుతుంది. భారత్ ప్రపంచంలోనే అత్యంత సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన సంస్కృతిని కలిగి ఉన్న దేశంగా మరింత బలంగా నిరూపితమవుతుంది. ఇది భారతదేశ సాఫ్ట్ పవర్ ని పెంచుతుంది. ఈ గుర్తింపు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను తెుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఇది ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించి, ఆర్థికంగా కూడా దేశానికి మేచేస్తుంది. అంతర్జాతీయ గుర్తింపు లభించడం వల్ల, దేశంలోని ప్రజ, ముఖ్యంగా యువత తమ సాంప్రదాయా, ఆచారాల విగుర్తించి, వాటిని భవిష్యత్తు తరాలకు అందించడానికి మరింత కృషి చేస్తారు. ఇది మన సంస్కృతిని ఃజీవన వారసత్వంఃగా నిపుకోవడానికి సహాయపడుతుంది. మొత్తం మీద, దీపావళికి యునెస్కో గుర్తింపు అనేది భారతదేశ సాంస్కృతిక వారసత్వ ప్రయాణంలో ఒక మైాయి. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, దేశంలోని మరిన్ని అపురూపమైన ఆచారా, పండుగలకు ప్రపంచ గుర్తింపు లభించేలా భారత ప్రభుత్వం కృషి చేయాలి.యునెస్కోలో దీపావళికి లభించిన స్థానం భారతదేశం తన సాంస్కృతిక వారసత్వాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఒక గొప్ప అవకాశం. ఈ విజయాన్ని కేవలం ఒక ఘనతగా చూడకుండా, దీనిని ఇతర అమూర్త సంస్కృతులను (ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లోని కూచిపూడి వంటి కళారూపాలేదా తెలంగాణాలోని బోనావంటి ఉత్సవా) గుర్తించేందుకు మరియు వాటిని అంతర్జాతీయ వేదికపైకి తీసుకురావడానికి ఒక ప్రేరణగా తీసుకోవాలి. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ దిశగా ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ, యునెస్కో గుర్తింపు కోసం అవసరమైన పటిష్టమైన దస్త్రాలను తయారు చేయాలి. ఈ ప్రయత్నం భారతదేశాన్ని కేవలం ఆర్థిక శక్తిగానే కాకుండా, ప్రపంచ సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక రాజధానిగా నిలబెట్టడానికి దోహదపడుతుంది. మన వారసత్వాన్ని పరిరక్షించడం అనేది ఒక నిరంతర ప్రక్రియ, దానిని ఈ గుర్తింపు మరింత వేగవంతం చేస్తుంది.ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి భారతీయుడు తన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకోవడానికి, దానిని భావితరాలకు అందివ్వడానికి కృషి చేయాలి. ఎందుకంటే, మన సంస్కృతే మన గుర్తింపు, మన బలం.

# పెట్టుబడుల నిలయంగా 'భారత్'

■ రికార్డు స్థాయిలో భారీ పెట్టుబడులు ప్రకటించిన అమెజాన్ ■ దేశానికి పెరిగిన ఇతర దిగ్గజాల పెట్టుబడుల ప్రవాహం ■ విశాఖపట్నంలో గిగావాట్ సామర్థ్యంతో కృత్రిమ మేధస్సు ■ మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధస్సు అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ ■ దేశ ఆర్థిక వ్యవస్థకు బహుళ ప్రయోజనాలు ఖాయం



తేజస్వి
హైదరాబాద్

ప్రపంచ వాణిజ్య దిగ్గజం అమెజాన్ భారతదేశంలో రికార్డు స్థాయిలో భారీ పెట్టుబడులు ప్రకటించడం దేశ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా సాంకేతిక రంగానికి ఒక శుభవార్త. రాబోయే ఐదేళ్లలో (2030 సంవత్సరం నాటికి) భారతదేశంలో వివిధ వ్యాపారాలలో సుమారు 35 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 3 లక్షల 15 వేల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు అమెజాన్ బుధవారం (డిసెంబర్ 10, 2025) న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో ప్రకటించింది. కృత్రిమ మేధస్సు ద్వారా డిజిటలీకరణ, ఎగుమతుల వృద్ధి మరియు ఉద్యోగాల కల్పన అనే మూడు వ్యూహాత్మక అంశాలపై ఈ పెట్టుబడి కేంద్రీకృతమై ఉంటుంది.

ఈ పెట్టుబడితో భారతదేశంలో అదనంగా 10 లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించబడతాయి, తద్వారా మొత్తం ఉద్యోగాల సంఖ్య 2030 నాటికి 38 లక్షలకు చేరుకుంటుందని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, భారతదేశం నుండి తమ ఎగుమతులను ప్రస్తుత 20 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా భారతీయ చిన్న వ్యాపారులు మరియు తయారీదారులు ప్రపంచ మార్కెట్‌ను చేరుకోవడానికి వీలవుతుంది. ఈ చారిత్రక పెట్టుబడి భారతదేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా ఆత్మనిర్భర్ భారత్ మరియు డిజిటల్ ఇండియా లక్ష్యాలపై అమెజాన్‌కు ఉన్న అపారమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

**లక్ష్యాలు: ఉద్యోగాలు, ఎగుమతులు, సాంకేతికతో** ఈ చారిత్రక పెట్టుబడితో అమెజాన్ కీలకమైన జాతీయ లక్ష్యాలకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నిధులతో భారతదేశంలో అదనంగా 10 లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించబడతాయి, తద్వారా మొత్తం ఉద్యోగాల సంఖ్య 2030 నాటికి 38 లక్షలకు చేరుకుంటుందని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగాలు లాజిస్టిక్స్, సమాచార సాంకేతికత, కస్టమర్ సేవలు మరియు ఉత్పత్తి అభివృద్ధి వంటి విభాగాలలో ఉంటాయి. అలాగే, భారతదేశం నుండి తమ ఎగుమతులను ప్రస్తుత 20 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా భారతీయ చిన్న వ్యాపారులు మరియు తయారీదారులు అంతర్జాతీయంగా తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలవుతుంది. ఈ విధంగా, ఈ పెట్టుబడి ఆత్మనిర్భర్ భారత్ మరియు డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్రమాలకు బలం చేకూర్చుతూ, భారతీయ ఆర్థిక వ్యవస్థపై అమెజాన్‌కు ఉన్న అపారమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

అమెజాన్ ప్రకటించిన ఈ భారీ నిధులలో ప్రధాన భాగం దేశంలోని సాంకేతిక మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ నిధులలో ఎక్కువ శాతం అమెజాన్ క్లౌడ్ సర్వీసెస్ అందించే విభాగం కోసం కొత్త సమాచార కేంద్రాలు (డేటా సెంటర్లు) ఏర్పాటు చేయడానికి, అలాగే ఈ-కామర్స్ కార్యకలాపాలను మెరుగుపరచడానికి అవసరమైన గోదాములు మరియు సరఫరా నెట్‌వర్క్‌ల విస్తరణకు ఉపయోగపడతాయి. ముఖ్యంగా, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతను అభివృద్ధి చేయడం మరియు విస్తరించడం అమెజాన్ యొక్క ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగా, 15 లక్షల చిన్న వ్యాపారాలకు కృత్రిమ మేధస్సు సాధనాలను ఉచితంగా అందించడం, 40 లక్షల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు విద్యను అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేయాలని కంపెనీ ప్రణాళికలు వేసింది. ఈ చర్యలు దేశంలోని యువతలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచి, విద్యారంగాన్ని మరింత ఆధునికం చేయడానికి సహాయపడతాయి.

**ఇతర దిగ్గజాల పెట్టుబడుల ప్రవాహం :** అమెజాన్ మాత్రమే కాదు, భారతదేశ డిజిటల్ మార్కెట్‌పై నమ్మకంతో ఇతర ప్రపంచ సాంకేతిక దిగ్గజాలు కూడా భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ వరుస ప్రకటనలు భారతదేశం ప్రపంచ పెట్టుబడిదారులకు ఎంతగా ఆకర్షణీయంగా మారిందో తెలియజేస్తున్నాయి.

**మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడి:** అమెజాన్ ప్రకటనకు ఒక రోజు ముందు, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కూడా భారతదేశంలో భారీ పెట్టుబడి ప్రణాళికను వెల్లడించింది. కంపెనీ రాబోయే నాలుగు సంవత్సరాలలో క్లౌడ్ సర్వీసెస్ మరియు కృత్రిమ మేధస్సు మౌలిక సదుపాయాలలో 17.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 1.5 లక్షల కోట్లు) పెట్టుబడి పెడతామని ప్రకటించింది. ఈ పెట్టుబడితో మైక్రోసాఫ్ట్ తమ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, భారతీయ సంస్థలకు మరియు ప్రభుత్వానికి అత్యాధునిక ఏఐ సాధనాలను అందించడంపై దృష్టి సారిస్తుంది. ఇది ఆసియాలో మైక్రోసాఫ్ట్ యొక్క అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

**గూగుల్ కృత్రిమ మేధస్సు కేంద్రం:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ కూడా భారతదేశంలో కృత్రిమ మేధస్సు పరిశోధన మరియు అభివృద్ధికి పెద్దపీట వేయాలని నిర్ణయించింది. గూగుల్ కూడా సుమారు 15 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 1.33 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో గిగావాట్ సామర్థ్యంతో కృత్రిమ మేధస్సు సమాచార కేంద్రం/కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గూగుల్ ప్రణాళిక వేస్తోంది. ఈ చర్య భారతదేశంలోని ఏఐ పరిశోధన మరియు డిజిటల్ సేవలను ఒక కొత్త స్థాయికి తీసుకువెళ్తుంది.

**దేశ ఆర్థిక వ్యవస్థకు బహుళ ప్రయోజనాలు :** ఈ మూడు ప్రధాన సాంకేతిక దిగ్గజాల (అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్) మొత్తం పెట్టుబడులు 67.5 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 6 లక్షల కోట్లు) చేరుకోవడం, దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక ముఖ్యమైన మలుపు. ఈ విదేశీ పెట్టుబడుల ప్రవాహం భారతదేశానికి బహుళ ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఈ నిధులు సాంకేతికత, లాజిస్టిక్స్, ప్యాకేజింగ్ మరియు తయారీ రంగాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా, దేశంలోని చిన్న వ్యాపారాలు మరియు కొత్త కంపెనీలకు సరికొత్త సాంకేతికతను అందు బాటులోకి తెస్తాయి. భారతదేశాన్ని ప్రపంచ సమాచార కేంద్రం మరియు కృత్రిమ మేధస్సు కేంద్రంగా మార్చడానికి ఈ పెట్టుబడులు కీలకమైన పునాదిగా పనిచేస్తాయి. దీని ద్వారా ప్రపంచ పటంలో భారత ఆర్థిక మరియు సాంకేతిక స్థానం మరింత పటిష్టమవుతుంది. ఈ సాంకేతిక దిగ్గజాల మధ్య పెరిగిన పోటీ, దేశంలోని వినియోగదారులకు మరియు వ్యాపారాలకు మరింత మెరుగైన, చవకైన సేవలు అందుబాటులోకి రావడానికి దారితీస్తుంది. మొత్తంగా, అమెజాన్ యొక్క ఈ భారీ పెట్టుబడి, ఇతర సంస్థల సహకారంతో, భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా, డిజిటల్ లీడర్ గా మార్చే దిశలో ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది.

**మెరుగైన భవిష్యత్తుకు చర్యలు** ప్రపంచ దిగ్గజాలైన అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థల నుండి వస్తున్న రూ. 6 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, సాంకేతిక రంగానికి ఎంతగానో ఊతమిస్తున్నాయనడంలో సందేహం లేదు. ఈ పెట్టుబడులు దేశ అభివృద్ధికి పునాదులు వేస్తాయి, లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి మరియు సాంకేతికతలో ప్రపంచంతో పోటీపడే సామర్థ్యాన్ని పెంచుతాయి. అయితే, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలంటే, ఈ స్థాయి పెట్టుబడులు నిరంతరంగా కొనసాగడం అత్యవసరం. ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడాలంటే, కేవలం పెద్ద కంపెనీలనే కాక, వివిధ రంగాలకు చెందిన చిన్న, మధ్యతరహా సంస్థల పెట్టుబడులను కూడా ఆకర్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం మరియు పాలనా యంత్రాంగం కొన్ని కీలకమైన సంస్కరణలు మరియు ప్రోత్సాహక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. స్థిరమైన విధానాలు, పారదర్శక పాలన ద్వారానే విదేశీ పెట్టుబడిదారులలో దీర్ఘకాలిక విశ్వాసాన్ని నిలబెట్టుకోగలం.

**పెట్టుబడుల ప్రవాహం పెరగాలంటే?** అంతర్జాతీయ పెట్టుబడిదారులను మరింతగా ఆకర్షించడానికి మరియు దీర్ఘకాలికంగా వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి భారతదేశం ఈ క్రింది వ్యూహాత్మక చర్యలను చేపట్టాలి:

**నియంత్రణల సరళీకరణ :** వ్యాపారం ప్రారంభించడానికి మరియు నిర్వహించడానికి అవసరమైన లైసెన్సులు, అనుమతులు, పన్ను విధానాలు మరియు నిబంధ నలను మరింత సరళీకృతం చేయాలి. ప్రస్తుతమున్న సంక్లిష్టమైన అనుమతుల ప్రక్రియను తొలగించి, సింగిల్ విండో సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి. వ్యాపారం నిర్వహణ సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ర్యాంకింగ్‌లో మెరుగుదల సాధించడానికి, పారదర్శకతను పెంచడం ద్వారా అధికారుల జోక్యాన్ని తగ్గించాలి. భారతదేశంలో తరచూ మారే పన్ను విధానాలు, కార్మిక చట్టాల గురించి విదేశీ కంపెనీలలో ఉన్న అనుమానాలను తొలగించాలి. పాలనా వ్యవస్థలో స్థిరత్వం, స్పష్టత ఉండేలా చట్టాలను రూపొందించాలి. చిన్న కంపెనీలు కూడా సులభంగా వ్యాపారం చేసేందుకు వీలుగా, అనవసరమైన రిపోర్టింగ్ అవసరాలను తొలగించి, సాంకేతికత సహాయంతో అన్ని ప్రక్రియలను ఆన్‌లైన్‌లో పూర్తి చేసే విధానాన్ని తీసుకురావాలి.

**న్యాయ వ్యవస్థ బలోపేతం:** ఒప్పందాల అమలులో ఆలస్యం అనేది విదేశీ పెట్టుబడిదారులలో ఆందోళన కలిగించే ప్రధాన సమస్య. పెట్టుబడులకు సంబం ధించిన వివాదాలు మరియు వ్యాపార కేసులను వేగంగా పరిష్కరించేందుకు, సాంకేతికతను ఉపయోగించి, సమర్థవంతమైన ప్రత్యేక న్యాయ ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలి. తద్వారా న్యాయ ప్రక్రియ వేగవంతమై, పెట్టుబడిదారులకు తమ పెట్టుబడి భద్రతపై నమ్మకం పెరుగుతుంది.

న్యాయ వ్యవస్థలో విశ్వసనీయత పెరిగితే, పెద్ద కంపెనీలు దీర్ఘకాలికంగా మరియు నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తాయి. ముఖ్యంగా, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలు (ఆర్బిట్రేషన్) వంటి పద్ధతులను ప్రోత్సహించడం, వాటి అమలుకు చట్టపరమైన బలాన్ని కల్పించడం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన న్యాయ వ్యవస్థను తీర్చిదిద్దాలి.

**నైపుణ్యాభివృద్ధి :** దేశంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, నాణ్యమైన నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత ఉంది. విదేశీ కంపెనీలు తమ భారీ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగులను నియమించుకోవాలంటే, స్థానికంగా శిక్షణ పొందిన నిపుణులు అందుబాటులో ఉండాలి. ఇందుకోసం, ఉన్నత విద్య మరియు వృత్తి శిక్షణ సంస్థలను ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.

భవిష్యత్తు అవసరాలైన కృత్రిమ మేధస్సు , క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, సెమీకండక్టర్లు వంటి అత్యాధునిక రంగాలలో నిపుణులను తయారు చేయడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను, ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో కూడిన అకాడమీలను ప్రారంభించాలి. విద్యా వ్యవస్థను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చడం ద్వారా, పెట్టుబడిదారులకు సులభంగా మానవ వనరులు లభిస్తాయి.

# భారత్ 'గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్'గా మారనుందా !



ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పురాతన కాలంలోనే విద్యకు పుట్టిల్లుగా మన భారతదేశం నిలిచింది. నాడు ప్రఖ్యాత తక్షశిల, నలంద, వల్లభి, విక్రమసింహ, ఓదాంతపురి లాంటి విశ్వవిద్యాలయాలు విజ్ఞాన వితరణ కేంద్రాలుగా నిలిచాయి. గత 75 ఏండ్లలో భారత ఉన్నత విద్య వ్యవస్థ అత్యంత విస్తరణకు గురైంది. నేడు దేశవ్యాప్తంగా 1,338 యూనివర్సిటీలు, 52,081 కళాశాలలు 4.65 కోట్ల యువతకు ఉన్నత విద్యను అందిస్తున్నాయి. 2014 – 15 వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా 760 యూనివర్సిటీలు, 38,498 కళాశాలలు ఉన్నత విద్యను అందించేవి. నేడు డిజిటల్–ఏఐ యుగంలో గ్లోబల్ స్థాయిలో ఉన్నత విద్య పునర్నిర్వచించబడుతున్నది. నేడు ప్రపంచ యూనివర్సిటీలు విద్య వితరణతో పాటు పరిశోధనలు, ఆవిష్కరణలు, సృజనశీ మేధకు చిరునామాలుగా నిలుస్తున్నాయి.

**పరిమాణాత్మక వృద్ధితో పాటు గుణాత్మక ప్రగతి కావాలి :**

జాతీయ విద్య విధానం–2020 ప్రకారం, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోవడానికి తగిన విద్యను అందించడానికి అధిక కృషి, ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. జాతీయ స్థాయి యూనివర్సిటీలు నాణ్యతకు మారు పేరుగా నిలుస్తున్నప్పటికీ పలు రాష్ట్ర యూనివర్సిటీల నాణ్యత 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా తిరోగమన దిశగా అడుగులు వేస్తున్నాయి. భారతీయ విద్యార్థుల్లో 97 శాతం మంది భారతీయ యూనివర్సిటీల్లోనే చదువులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ పోటీని తట్టుకోవడానికి మన యూనివర్సిటీల సంఖ్య పెరగడంతో పాటు విద్య, పరిశోధనల్లో నాణ్యతను కూడా కాపాడుకోవడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. ఇక్కడ ఉన్నత విద్యలో రాణించిన ప్రతిభ కలిగిన యువత విదేశీ చదువులు, ఉద్యోగాలంటూ రెక్కలు కట్టుకొని విదేశాల్లో వాలుతున్నారు. 2024 వివరాల ప్రకారం, దాదాపు 13.35 లక్షల యువత కెనడా, యూఎస్, ఆస్ట్రేలియా, యూకె లాంటి పలు దేశాల్లో చదువులకు వెళ్లడం జరిగింది. దీనికి ప్రతిగా 2022లో కేవలం 47,000 మంది విదేశీ విద్యార్థులు మాత్రమే భారత విశ్వవిద్యాలయాల్లో చదవడం జరుగుతోంది. భారత్‌లో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో మూడవ వంతు నేపాల్ దేశస్తులే ఉన్నారని తేలింది. భారత్‌లో చదువుతున్న ప్రతి విదేశీ విద్యార్థికి సగటున 28 మంది భారత యువత విదేశాల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. విదేశీ విద్యకు భారత కుటుంబాలు ప్రతి ఏట దాదాపు 6 లక్షల కోట్ల ధనం వెచ్చిస్తున్నారు.

**భారత్‌లో విదేశీ యూనివర్సిటీలు – విదేశాల్లో భారత ఉన్నత విద్య కేంద్రాలు:**

విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి భారత ప్రభుత్వం యూజీసీ నియమాలు–2023, 'ఐఎఫ్ఎస్‌సిఏ గిఫ్ట్ సిటీ' పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతున్నది. నేడు విదేశీ యూనివర్సిటీలు తమ యూనివర్సిటీ శాఖలను భారత్‌లో ప్రారంభించడం కొనసాగుతున్నది. డేకిన్, వొల్లగాంగ్ యూనివర్సిటీలు తమ విద్యాలయ శాఖను ప్రారంభించాయి. ఇదే వరుసలో సౌథాంప్టన్, లివర్‌పూల్, యార్క్, వెస్టర్న్ ఆస్ట్రేలియా, అబెర్డీన్, ఇల్లినోయిస్ లాంటి యూనివర్సిటీలు తమ కేంద్రాలను భారత మహానగరాల్లో ప్రారంభించాయి. భారత యూనివర్సిటీలు కూడా తమ శాఖలను విదేశాల్లో నెలకొల్పడం జరిగింది. మన 'నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ' ఉగాండాలో తమ శాఖను ప్రారంభించింది. దీనితో పాటు ఐఐటీ – మద్రాస్, ఢిల్లీలు తమ శాఖలను జంజీబార్, అబు దాబీల్లో స్థాపించాయి. ఐఐఎం – అహ్మదాబాద్ కూడా తన శాఖను దుబాయ్‌లో, ఐఐటీ – ముంబాయి శాఖను జపాన్‌లో ప్రారంభించడం జరిగింది.

**భారత్ వేయవలసిన అడుగులు:**

విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి, విదేశాల్లో భారత విశ్వవిద్యాలయాలు తమ శాఖలను తెరవడానికి పటిష్ట కసరత్తు చేయవలసి ఉంటుంది. ప్రపంచ స్థాయి మౌలిక వనరులు, అత్యాధునిక పరిశోధనాలయాలు, ప్రపంచ స్థాయి పాఠ్యాంశాలు, అనుభవంతో పాటు ప్రతిభ కలిగిన బోధన సిబ్బంది, వీసా పద్ధతుల్లో సరళత, ఆవిష్కరణ – సృజన పోషక కేంద్రాలు, ఇంటర్న్‌షిప్ సదుపాయాలు లాంటివి నెలకొల్పాల్సి ఉంటుంది. భారత యూనివర్సిటీల్లో/ఉన్నత విద్య కేంద్రాల్లో అంతర్జాతీయ పరిశోధన భాగస్వామ్యాలు, ప్రపంచ మేటి ఆచార్యులతో ముఖాముఖి, ఫ్యాకల్టీ వినిమయాలు, పరిశోధనల్లో విదేశీ శాస్త్రవేత్తలతో సమన్వయాలు లాంటి అంశాల్లో చొరవ తీసుకోవడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. 'స్టెమ్ (ఎస్‌టిఈఎం)' విద్యతో పాటు భారతీయ జ్ఞాన పరంపరను విదేశీయులకు పరిచయం చేయాల్సి ఉంటుంది. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య, డిజిటల్ విద్యకు సంబంధించిన కోర్సులను రూపొందించాలి.

2030 నాటికి భారత్‌లో చదివే విద్యార్థుల సంఖ్య కనీసం 1.5 లక్షలకు పెంచడానికి కృషి జరుగుతోంది. 2047 నాటికి భారత విద్యా వ్యవస్థలో విదేశీ విద్యార్థుల సంఖ్య లక్ష్యాలను దాటి పెరగడానికి తగిన నాణ్యమైన విద్య వసతులు, వ్యవస్థలో సంస్కరణలు, నియంత్రణ, నియమ నిబంధనలు, సంస్థల వ్యూహాలు, సరళ విదేశీ విద్య వలసలు జరిగితే మన దేశ వారసత్వ జ్ఞాన సంపద ప్రపంచానికి దారి దీపంగా నిలువగలదని నమ్ముదాం. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ప్రపంచ ఉన్నత విద్య కేంద్రంగా భారతం ఎదగాలని కోరుకుందాం, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకుందాం.

# అస్తవ్యస్తంగా అన్నమయ్య జిల్లా




కైలసాని శివప్రసాద్
9440203999

గత వై.సి.పి ప్రభుత్వం పార్లమెంటు నియోజక వర్గాల ప్రాతిపధికన జిల్లాల పునర్విభజన చేయడంతో రాష్ట్రంలో గందరగోళ పరిస్తితులు నెలకొన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. అందులో భాగంగానే ఆశాస్త్రీయంగా, ప్రజల ఆకాంక్షలను విస్మరించి రాయచోటి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లాను ఏర్పరచి గత వై.సి.పి ప్రభుత్వం రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లి ప్రజలను తీవ్రంగా మోసం చేసింది. జిల్లాల పునర్విభజనలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్ది శాస్త్రీయ పద్దతులలో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లాలను ఏర్పరిచేందుకు కూటమి ప్రభుత్వం ఇటీవల చర్యలు చేపట్టింది. అందుకు అనుగుణంగా అన్నమయ్య జిల్లాలోని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన తంబళ్లపల్లి, మదనపల్లి,పుంగనూరు, పీలేరు నాలుగు నియోజకవర్గాలను కలిపి మదనపల్లి జిల్లా కేంద్రంగా నూతన జిల్లా ఏర్పరస్తూ ఇటీవల కూటమి ప్రభుత్వం సంబందిత ఉత్తరవులు కూడా ఇచ్చింది.

కానీ రాజంపేటను జిల్లా కేంద్రం చేయడంలో మాత్రం కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాజంపేట, రైల్వే కోడూరు ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తూ ఉంది.

గత ఎన్నికల సమయంలో రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని స్వయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేనాని పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ల సమక్షంలో రాజంపేటలో రాజంపేట ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా మదనపల్లిని నూతన జిల్లా చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మదనపల్లి ప్రజలకు హామీ ఇచ్చారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ విస్మరించి, మదనపల్లి నూతన జిల్లా చేస్తామని యువనేత నారాలోకేష్ ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయడం ఆశ్చర్యకరం. ప్రస్తుత అన్నమయ్య జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి మాత్రమే ఉన్నాయి.

ఈ మూడు నియోజక వర్గాలకు రాజంపేట మధ్యస్తంగా ఉంటుంది. కనుక భౌగోళికంగా మరియు రాజంపేట, రైల్వే కోడూరు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన రాజంపేటను జిల్లా కేంద్రం చేసి తమకు న్యాయం చేయమని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఇప్పటికే ఆ రెండు నియోజక వర్గాల ప్రజల ఆందోళనల బాట పట్టారు.

వాస్తవంగా రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలు ఎంతో చారిత్రాత్మక నేపధ్యం కిలిగి ఉన్నాయి. అదేవిధంగా రాజంపేటకు జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని అర్హతలూ సంపూర్ణంగా ఉండాయి. రాజంపేటలో బ్రిటీషు వారి కాలం నుంచి సబ్ కలెక్టర్ ఆఫీస్ నెలకొల్పబడి ఉంది. ముంబాయి–చెన్నై హైవే రోడ్డు కనెక్టవిటీ రాజంపేటకు ఎప్పటి నుంచో ఉంది. అదేవిధంగా రాజంపేటకు సమీపాన ఉండే కడప, తిరుపతిలలో విమానాశ్రయాలు, రాజంపేటలో రైల్వే మార్గం ఉండడం కూడా జిల్లా కేంద్రంగా రాజంపేటకు అధనపు అర్హతలు. కనుక భౌగోళికంగా అన్నమయ్య జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు మధ్యస్తంగా ఉండే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేసి తమ చిరకాల కోరిక తీర్చమని రాజంపేట,రైల్వే కోడూరు ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో ఏడు నియోజక వర్గాలకు మధ్యస్థంగా ఉన్నందు వలనే అన్నమయ్య జిల్లాకు రాయచోటిని జిల్లా కేంద్రం చేశారని రాయచోటికి చెందిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంతకాలం రాజంపేట, కోడూరు, మదనపల్లి ప్రజలకు చెపుతూ వస్తున్నారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో మూడు నియోజక వర్గాలే ఉన్నాయి మూడు నియోజక వర్గాలకు రాజంపేట మధ్యలో ఉంది. కనుక తమ ఆకాంక్షలు, భౌగోళిక పరిస్తితులు, వాస్తవ పరిస్తితులు సహృదయంతో అర్థం చేసుకోమని రాజంపేట, రైల్వేకోడూరు ప్రజలు రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఉండడం గమనార్హం.

అన్నమయ్య జిల్లాలో జిల్లా కేంద్రం ఒక్కటే కాదు సమస్య. కడప డివిజన్ లో ఎప్పటి నుంచో ఉన్న ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను రాజంపేట డివిజన్ లో ఇటీవల కలుపుతూ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చింది. కానీ అక్కడి ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుదూర ప్రాంతమైన రాజంపేట డివిజన్ మాకొద్దు, మాకు అతి దగ్గరలో ఉండే కడప డివిజన లోనే మమ్మల్ని ఉంచండి అంటూ ఆ రెండు మండలాల ప్రజలు ఇటీవల కడప కలెక్టర ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా సుదూర ప్రాంతమైన రాజంపేట మాకు డివిజన్ గా వద్దు, మాకు అతి సమీపలో ఉన్న రాయచోటి డివిజన్ లో మమ్మల్ని కలపండి అంటూ సుండుపల్లి, వీరబల్లి ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వాస్తవంగా ఈ మూడు ప్రజా కోరికలు సమంజసమైనవే. ఇక్కడ కూడా ప్రజల ఆకాంక్షలను, భౌగోళిక పరిస్తితులను పక్కన పెట్టి కేవలం పాలనా సౌలభ్యం కొరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తూ ఉంది. కనుకు అన్నమయ్య జిల్లాలో నెలకొన్న గందరగోళ పరిస్తితులను చక్కదిద్దవలసిన బాధ్యత ప్రస్తుత కూటమి ప్రభుత్వం పై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు.

# బిజినెస్

## కేటో మోటార్స్ విద్యుత్ బస్ తయారీ విస్తరణ ఒప్పందం




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో కేటో మోటార్స్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని జడ్చెర్లలో మూడు వందల కోట్ల పెట్టుబడితో కొత్త విద్యుత్ బస్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు ప్రకటించింది. తొమ్మిది మీటర్ల నుంచి పదమూడు మీటర్ల వరకు విద్యుత్ బస్సుల తయారీకి రూపొందనున్న ఈ ఆధునిక కర్మాగారం వచ్చే మూడు ఏళ్లలో రెండు వేలకుపైగా ప్రత్యక్షపరోక్ష ఉద్యోగాలను సృష్టించనుంది. రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ దాసరి శ్రీధర్ బాబు ఈ పెట్టుబడిని అభినందిస్తూ తెలంగాణను విద్యుత్ మొబిలిటీ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని హైలైట్ చేశారు. మొదటిమధ్యచివరి దశల ప్రజా రవాణాలో ఉన్న విభజనను సమగ్ర విద్యుత్ రవాణా పరిష్కారాలతో తొలగించడం సంస్థ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మూడు చక్రాల ల్ఐదు విభాగంలో ఇప్పటికే బలమైన స్థానం సంపాదించిన కేటో మోటార్స్, దేశంలో విద్యుత్ బస్సుల కొరతను తీర్చేందుకు ఏటా వెయ్యికి పైగా బస్సులు తయారు చేసే సామర్థ్యంతో ఈ యూనిట్‌ను ప్రారంభించబోతోందని అధికారులు పేర్కొన్నారు.

### స్వాతంత్రత సెంటర్ తెలంగాణ విజన్ ఇరవై నలభై ఏడు కు మద్దతు



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇరవై నాలుగు గంటల మార్కెట్ వ్యవస్థ, రాత్రి ఆర్థిక కార్యకలాపాల ప్రోత్సాహక చర్యలు, విజన్ ఇరవై నలభై ఏడు పత్రంలో చోటుచేసుకోవడం పట్ల స్వాతంత్రత సెంటర్ సంతోషం వ్యక్తం చేసింది. మహానగరాన్ని ఇరవై నాలుగు గంటల ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తమ దీర్ఘకాల శ్రద్ధకు ఇది పెద్ద మైలురాయిగా సంస్థ పేర్కొంది. రెండు వేల పందొమ్మిదినుంచి విధాన సమావేశాలు, స్వాతంత్ర యాత్ర, పరిశోధన నివేదికలు, ప్రభుత్వానికి సమర్పించిన పత్రాల ద్వారా ఇలాంటి వ్యవస్థను నిరంతరం ప్రతిపాదించిన ఈ సంస్థ, ఇరవై నాలుగు గంటల దుకాణాలకు అనుమతి ఇచ్చిన ఉత్తర్వు పునరుద్ధరణ అవసరాన్ని కూడా ఎత్తిచూపింది. తమ పరిశోధన ప్రకారం హైద్రాబాద్‌కు ప్రతి ఏడాది భారీ ఆర్థిక లాభాలు, లక్షలకొద్దీ ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉన్నదని వెల్లడించింది. విజన్ ఇరవై నలభై ఏడు లో రాత్రి ఆర్థిక జోన్లు, రాత్రి కమిషనర్ నియామకం, మహిళల భద్రత, తెలివైన వెలుగు ఏర్పాట్లు, రాత్రి రవాణా విస్తరణ, ఇరవై నాలుగు గంటల ఆధునిక మార్కెట్లు వంటి అంశాలు సంస్థ గతంలో ప్రతిపాదించిన అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్నాయని తెలిపింది. ఉద్యోగుల రక్షణ, రాత్రి భద్రత, స్పష్టమైన పరిపాలనా సమన్వయం, అనుమతుల పద్ధతి కాకుండా అనుసరణ ఆధారిత వ్యవస్థ అవసరమని సూచిస్తూ, ఇలాంటి మార్పులు పర్యాటకం, ఉద్యోగాలు, పెట్టుబడుల పెరుగుదలకు దోహదపడతాయని సంస్థ అభిప్రాయపడింది.

## రాంగ్సన్స్ ఏరోస్పేస్‌ఎయిర్‌బస్ దీర్ఘకాల ఒప్పందం




భారతీయ విమానరక్షణ రంగంలో కీలక పరిష్కారాలను అందిస్తున్న రాంగ్సన్స్ ఏరోస్పేస్, ఎయిర్‌బస్‌తో దీర్ఘకాల అవార్డు ఒప్పందాన్ని కుదుర్చుకొని అంతర్జాతీయ విమాన తయారీ విలువ శృంఖలిలో దేశ స్థాయిని మరింత బలోపేతం చేసింది. ఈ ఒప్పంద పత్రాన్ని ఎయిర్‌బస్ ఏరోస్ట్రక్చర్స్ కొనుగోలు విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు ఒలివియర్ కౌకిల్ మరియు రాంగ్సన్స్ ఏరోస్పేస్ నిర్వాహక సంచాలకుడు పవన్ రంగ సంతకం చేయగా, దీనితో భారతదేశం నుండి తొలి టియర్‌ఒకటి సంస్థగా ఎయిర్‌బస్ ఏ మూడు ఇరవై కుటుంబ విమానాలకు అవసరమైన ముఖ్యమైన ట్యూబ్‌డక్ట్ అసెంబ్లీలు తయారు చేసే అవకాశం లభించింది. ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, తయారీ సామర్థ్యాలను విస్తృత పరిమాణంలో అందించగల తమ నైపుణ్యం ఈ అవార్డుతో మరోసారి రుజువైందని సంస్థ తెలిపింది. ఈ భాగస్వామ్యం ఎయిర్‌బస్ సరఫరా వ్యవస్థను మరింత స్థిరపరచడంతో పాటు భారతీయ విమాన తయారీ పరిసర వ్యవస్థలో ఉన్నత నైపుణ్య ఉపాధి, సాంకేతిక సమగ్రీకరణకు దారితీయనున్నదని సంస్థ భావిస్తోంది.

## జీ తెలుగు ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో వరల్డ్ ప్రీమియర్




జీ తెలుగు తన వినూత్న ఫిక్షన్, నాన్-ఫిక్షన్ కార్యక్రమాలు, బ్లాక్‌బస్టర్ సినిమా ప్రసారాలతో ప్రేక్షకులను అలరిస్తూ ఇప్పుడు కొత్తగా ప్రేక్షకుల ముందుకు అద్భుతమైన కామెడీడ్రామా వినోదం 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో'ని తీసుకురావడానికి సిద్ధమైంది. ఈ చిత్రం డిసెంబర్ పద్నాలుగు, ఆదివారం సాయంత్రం ఆరు గంటల ముప్పై నిమిషాలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానుంది. త్రివీర్, టీనా శ్రావ్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ఫోటో స్టూడియో నడిపే రమేష్ తన నిర్లక్ష్యంతో పోయిన ప్రీ-వెడ్డింగ్ ఫుటేజ్‌ను వెతికే క్రమంలో ఎదురయ్యే హాస్యభరిత గందరగోళమే కథకు హృదయం. మాస్టర్ రోహన్ రాయ్, నరేంద్ర రవి కీలక పాత్రల్లో ఆకట్టుకునే నటన కనబరిచారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వంలోని ఈ చిత్రం కథా తీరు, హాస్యభరిత రంగులు, దృశ్య అందాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుందని జీ తెలుగు విశ్వాసం వ్యక్తం చేస్తోంది. కడుపుబ్బా నవ్వించే ఈ వినోద చిత్రం ఈ ఆదివారం తప్పకుండా చూడాల్సిందే.

## గ్రావ్టన్ మోటార్స్‌తెలంగాణ ప్రభుత్వ వ్యూహాత్మక భాగస్వామ్యం




గ్రావ్టన్ మోటార్స్ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఇరవై ఇరవై ఐదు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని పరిశుభ్ర రవాణా, ఆధునిక తయారీ రంగాల్లో తెలంగాణ లక్ష్యాలకు మరింత బలం చేకూర్చింది. ఈ ఒప్పందం మేరకు సంస్థ విద్యుత్ పవర్‌ట్రెయిన్ తయారీ, విద్యుత్ ద్విచక్ర వాహనాల ఉత్పత్తి మరియు స్వయంచాలక భూమి వాహనాల అభివృద్ధికి ఆధునిక సదుపాయాలను నెలకొల్పనుండగా, రాష్ట్రం టి జిఐపాస్ ద్వారా వేగవంతమైన అనుమతులు, శాఖల సమన్వయ సహకారం అందించనుంది. పరిశోధన ఆధారిత తయారీ, నైపుణ్య ఉద్యోగాల పెంపు, తదుపరి తరం మొబిలిటీ పరిష్కారాల పురోగతికి ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే స్థానిక సరఫరా వ్యవస్థ బలోపేతం కావడంతోపాటు అనుబంధ తయారీకి ప్రోత్సాహం లభించి, విద్యుత్ మరియు స్వయంచాలక వాహన రంగాల్లో విస్తృత ఆవిష్కరణలకు మార్గం సుగమం కానుంది. రాష్ట్రం తీసుకుంటున్న ధైర్యవంతమైన ఆవిష్కరణ భావజాలానికి అనుగుణంగా ఈ ఒప్పందం భవిష్యత్ విద్యుత్ మొబిలిటీకి బలమైన పునాది వేస్తుందని సంస్థ అధినేత పర్శురామ్ పాకా పేర్కొనగా, రాబోయే నెలల్లో మరిన్ని అధికారిక ఒప్పందాలు కుదుర్చుకొని దీర్ఘకాల విలువను సృష్టించే దిశగా ఇరు పక్షాలు కలిసి పనిచేయనున్నాయి.

# 3 రోజుల వరుస నష్టాలకు బ్రేక్

### 426.86 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ -నిఫ్టీ 140.55 పాయింట్ల లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఎట్టకేలకు లాభాల్లో ముగిశాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లలో పావు శాతం మేర కోత పెట్టడం మన సూచీలకు కలిసొచ్చింది. విదేశీ మదుపర్ల విక్రయాలకు దీంతో అడ్డుకట్ట పడుతుందని మదుపర్లు భావిస్తున్నారు. దీనికితోడు ఆటో, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు.. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలూ రాణించడమూ కలిసొచ్చింది. దీంతో సూచీల మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 84,456.75 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,391.27) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 84,906.93 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 426.86 పాయింట్ల లాభంతో 84,818.13 వద్ద ముగిసింది. నిఫ్టీ 140.55 పాయింట్ల లాభంతో 25,898.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.37గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఎటెర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4222 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# గోద్రేజ్ ఇండస్ట్రీస్ తెలంగాణలో లక్షల కోట్ల పెట్టుబడి



మూలాలుగా ఉన్నాయి. ఈ పెట్టుబడి రాష్ట్రంలోని పాల వ్యవస్థను బలపరుస్తుంది, వినియోగదారుల పోషణ అవసరాలను తీర్చే ఆధునిక ఉత్పత్తులను అందించడానికి దోహదపడుతుంది.

తెలంగాణ సీఎం శ్రీ ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం పెట్టుబడిదారులకు అనుకూలమైన, సమగ్ర వృద్ధిని ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్‌తో భాగస్వామ్యం రైతు-ఆహార ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని, పారిశ్రామిక విస్తరణను పెంచే అవకాశాన్ని ఇస్తుంది. ఈ పెట్టుబడులు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను సృష్టించి, వ్యవసాయ మరియు పారిశ్రామిక మూలస్థానాన్ని బలపరుస్తాయి. గోద్రేజ్ గ్రూప్ ఈ భాగస్వామ్యాన్ని సుస్థిర, సృజనాత్మక మరియు సమర్థవంతమైన భవిష్యత్తును నిర్మించడానికి ఉపయోగిస్తుందని తెలిపారు.

గోద్రేజ్ ఆగ్రోవెట్ అనుబంధ సంస్థ గోద్రేజ్ జెర్సీ తెలంగాణ ప్రభుత్వంతో చేసిన ఎంఓయూ ద్వారా 150 కోట్లు పెట్టుబడి చేసి 40 ఎకరాల్లో ఆధునిక పాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ పెట్టుబడి గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ యొక్క రాష్ట్రంలో మొత్తం పెట్టుబడిని 10,000 కోట్లకు మించిపోతుంది. పాల ఉత్పత్తులు, పాల, పెరుగు, పన్నీర్, పాల ఆధారిత పానీయాలు భారతీయుల ఆరోగ్యానికి ముఖ్యమైన ప్రోటీన్

గోద్రేజ్ ఆగ్రోవెట్ 2023లో ఖమ్మం జిల్లాలో సమగ్ర ఆయిల్ పామ్ కాంప్లెక్స్ కోసం 300 కోట్లు పెట్టుబడి ప్రకటించింది. గోద్రేజ్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో ప్రీమియం నివాస ప్రాజెక్టుల కోసం 10,000 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది. పాల ఉత్పత్తుల డిమాండ్ పెరుగుతున్నందున, గోద్రేజ్ జెర్సీ ఆధునిక, ప్రోటీన్-సంపన్నమైన ఉత్పత్తులను రూపొందించడం, రాష్ట్రంలో 300 కంటే ఎక్కువ ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంఎస్ఎంఈ, మహిళా ఉపక్రమకర్తలను మద్దతు ఇవ్వడం, వ్యవసాయ వ్యవస్థను బలపరచడం మరియు నాణ్యమైన నిపుణతను అందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి గోద్రేజ్ గ్రూప్ తన కృషిని కొనసాగిస్తుంది.

# వివో స్విచ్ ఆఫ్ అధ్యయనం 2025

### ఫోన్‌లేని విందు సమయాలు కావాలంటున్న భారత కుటుంబాలు

వివో స్విచ్ ఆఫ్ అధ్యయనం ఐదవ ఎడిషన్ వెల్లడించిన విషయాలు కుటుంబ సంబంధాల్లో డిజిటల్ ప్రభావం వేగంగా పెరుగుతోందని, అయితే విందు సమయం మాత్రం తల్లిదండ్రులు పిల్లల మధ్య గట్టి అనుబంధాన్ని పెంచే విశ్వసనీయ క్షణంగా నిలుస్తోందని స్పష్టంగా చూపించాయి. ఎక్కువ సమయం ఫోన్ చూసే అలవాటు సంభాషణలకు అటుపోటు కలిగిస్తోందని డెబ్బై రెండు శాతం తల్లిదండ్రులు, ముప్పై శాతం పిల్లలు పేర్కొనగా, ఫోన్‌లను పక్కన పెట్టినప్పుడు సంభాషణలు సులభంగా, అర్థవంతంగా మారుతున్నాయని తొంభై ఒక శాతం పిల్లలు తెలిపారు. తల్లిదండ్రులు పనిలో బిజీగా ఉంటారు అనే భావనతో అరవై ఏడు శాతం పిల్లలు ఏఐ సహాయాన్ని ఆశ్రయించడం, దాంతో తల్లిదండ్రులతో మాట్లాడే సమయం తగ్గిపోవడం కూడా ఈ అధ్యయనం పేర్కొంది. హోం వర్క్, వ్యక్తిగత అభివృద్ధి, రోజువారీ సందేహాలకు ఏఐను విస్తృతంగా వినియోగిస్తున్న పిల్లల్లో పదేళ్ల నుంచి పదహారు ఏళ్ల వయస్సు గల వారు ఎనభై శాతం. కొంతమంది ఏఐను స్నేహితులుగా భావించడం ఆందోళనకరంగా ఉందని నివేదిక సూచించింది. తల్లిదండ్రులు చిన్న చిన్న సందర్భాల్లో ఫోన్‌ను చెక్ చేయడం పిల్లలకు భావోద్వేగ అంతరాన్ని కలిగిస్తోందని, సంభాషణలు మధ్యలోనే ఆగిపోతున్నాయని పిల్లలు వర్ణించగా, తల్లిదండ్రులు మాత్రం నాలుగు గంటలకు పైగా, పిల్లలు మూడు గంటలకు పైగా ఫోన్‌పై గడుపుతుండటం పంచుకునే సమయానికి అంతరాయం కలిగిస్తున్నదని అధ్యయనం చెబుతోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు నోటిఫికేషన్లు ఆపడం, కొన్ని




సమయాల్లో సామాజిక మాధ్యమాలను నిరోధించడం, స్క్రీన్ టైమ్ తగ్గించడం, డిజిటల్ డిటాక్స్ వంటి చర్యలను కుటుంబాలు ప్రయోగిస్తూ, ఇలాంటి అలవాట్లు కొనసాగించాలని ప్రేరణ పొందుతున్నాయి. తల్లిదండ్రులుపిల్లలు ఇద్దరూ ప్రశాంతమైన ఫోన్ లేని సమయాలను ఏర్పరచుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేస్తూ, నిత్య జీవితంలో ప్రేమ, పాలు పంచుకునే అనుబంధాన్ని కాపాడుకోవడానికి డిజిటల్ హద్దులు అవసరమని ఏకాభిప్రాయానికి వస్తున్నారు.

# డైసన్ హష్‌జెట్ కాంపాక్ట్: శాంతమైన శక్తివంతమైన గాలి శుద్ధి




డైసన్ హష్‌జెట్ ప్యూరిఫైయర్ కాంపాక్ట్, గాలి శుద్ధి రంగంలో కొత్త మైలురాయి, భారతదేశంలో ప్రారంభమైంది. ఇది గది మొత్తం శుద్ధి, శాంతమైన ఆపరేషన్, మరియు 360 ఎలక్ట్రోస్టాటిక్ ఫిల్టర్ ద్వారా 5 సంవత్సరాల జీవితకాలాన్ని అందిస్తుంది. డైసన్ యొక్క కొత్త హష్‌జెట్ నోజిల్, ఎయిర్ మల్టిప్లయర్ టెక్నాలజీకి ప్రత్యామ్నాయం, గాలిని వేగంగా ప్రక్షిప్తం చేసి శుద్ధి సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది ముఖ్యంగా ఇంట్లో పడుకునే గదులు, చిన్న నివాస ప్రాంతాల్లో వాయు కాలుష్యాన్ని, దుమ్ము, పూత, జంతు అలర్జీ వంటి సమస్యలను నివారిస్తుంది. హష్‌జెట్ నోజిల్ ఆకర్షణీయ డిజైన్‌తో ఉంది, ఇది గాలి ప్రవాహాన్ని ఎక్కువ వేగంతో పంపి గది మొత్తాన్ని త్వరగా శుద్ధి చేస్తుంది. 24 డిబి శబ్ద స్థాయిలో నిద్ర సమయంలో కూడా శాంతంగా పనిచేస్తుంది. పిఎం2.5, పిఎం10, దుమ్ము, జంతు పూత, వంట గ్యాస్ వంటి ఇండోర్ కాలుష్య కారకాలను ఫిల్టర్ చేస్తుంది, శ్వాస సమస్యలు, కనుబొచ్చు, పొట్టవాపు వంటి లక్షణాలను తగ్గించి నిద్రను మెరుగుపరుస్తుంది.

స్మార్ట్ ఫీచర్లలో మైడైసన్ యాప్ ద్వారా వాస్తవ సమయంలో గాలి నాణ్యతను పరిశీలించవచ్చు, శుద్ధీకరణ షెడ్యూల్ సెట్ చేయవచ్చు, ఫిల్టర్ లైఫ్ తెలుసుకోవచ్చు మరియు అమెజాన్ అలెక్సా, గూగుల్ అసిస్టెంట్ వాయిస్ కంట్రోల్‌తో నిర్వహణ చేయవచ్చు. 45 సెంటీమీటర్ల 23 సెంటీమీటర్ల కొలత, 3.5 కిలో బరువు, 100 మ గది కవర్ సామర్థ్యం, 99.97% ఫిల్టరేషన్ సామర్థ్యం కలిగిన హష్‌జెట్ కాంపాక్ట్ ధర రూ. 29,900. ఇది డైసన్.ఇన్ మరియు డైసన్ స్టోర్లలో అందుబాటులో ఉంది.

హష్‌జెట్ కాంపాక్ట్ ప్రత్యేకంగా పెంపుడు జంతు స్నేహితుల కోసం రూపొందించబడింది, జంతు పూత, వాసనలను ఫిల్టర్ చేసి ఇంట్లో శుద్ధమైన గాలి అందిస్తుంది. అంతేకాక, స్మార్ట్ ఆటో మోడ్ ద్వారా గాలి నాణ్యతను నిరంతరం మానిటర్ చేసి ఆటోమేటిక్‌గా శుద్ధి సామర్థ్యాన్ని సర్దుబాటు చేస్తుంది. దీని ఎలక్ట్రోస్టాటిక్ మరియు యాక్టివేటెడ్ కార్బన్ ఫిల్టర్ల సమ్మేళనం 0.3 మైక్రాన్ల వరకు కణాలను తొలగించగలదు, దీని ద్వారా గాలి ఆరోగ్యకరంగా, శుభ్రంగా ఉంటుంది. ఈ ప్యూరిఫైయర్ చిన్న, మధ్యస్థ గదుల కోసం సులభంగా సరిపోతుంది, మోడ్రన్ ఇండియన్ హోమ్ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడింది.

# ఫోన్‌పే వెల్త్ ప్రారంభించింది రోజువారీ ఎస్ఐపి మ్యూచువల్

ఫోన్‌పే వెల్త్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్త రోజువారీ ఎస్ఐపి వ్యవస్థను ప్రారంభించింది, దీనిలో వినియోగదారులు రోజుకు కనీసం 10 రూపాయలతో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి చేయవచ్చు. ఈ ఫీచర్ వినియోగదారుల రోజువారీ పొదుపును పెట్టుబడిగా మార్చి ఆర్థిక సంపద సృష్టించడానికి సులభంగా మార్గం అందిస్తుంది. ఈ సేవ ద్వారా పన్నెండు విభాగాల ఫండ్లు, ఉదాహరణకు ఈక్విటీ ఫండ్లు, మల్టీ-ఆసెట్ ఫండ్లు, గోల్డ్ ఫండ్లు అందుబాటులో ఉంటాయి, ఇవి వేర్వేరు పెట్టుబడి అవసరాలను మరియు రిస్క్ రుచిని తీర్చగలవు.

వినియోగదారులు యుపిఐ ఆటోపే ద్వారా తక్షణంగా రోజువారీ ఎస్ఐపి ప్రారంభించవచ్చు. వారి సౌకర్యానికి అనుగుణంగా, పెట్టుబడి మొత్తాన్ని పెంచడం లేదా తగ్గించడం, లేదా అవసరమైతే ఎస్ఐపి నిలిపివేయడం కూడా సాధ్యం. దీని ద్వారా పెట్టుబడిదారులు ప్రతిరోజూ చిన్న మొత్తంలో పెట్టుబడి చేయడం ద్వారా దీర్ఘకాలిక సంపద సృష్టికి అవకాశం పొందుతారు. నిలేష్ డి నాయక్ ప్రకారం, రోజువారీ ఎస్ఐపి ద్వారా పెట్టుబడిదారులు రూపాయి-ఖర్చు సగటు పద్ధతిని అనుసరిస్తారు, దీని వల్ల మార్కెట్ లో తాత్కాలిక అస్థిరతను అధిగమించగలుగుతారు. ఈ విధానం సాధారణ పెట్టుబడిదారులకు కూడా నిరంతర, దృఢమైన పెట్టుబడి అలవాటును ఏర్పరుస్తుంది. ఫోన్‌పే వెల్త్ దీన్ని ఉపయోగించి ఆర్థిక సమగ్రతను పెంపొందించడం మరియు అన్ని వర్గాల వారికి సంపద సృష్టి అవకాశాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# కోగ్నిజంట్ బెంగళూరులో కొత్త ఏఐ లాబ్, స్టూడియో ప్రారంభం



కోగ్నిజంట్ భారత్‌లో బెంగళూరులో తన కృత్రిమ మేధ (ఏఐ) లాబ్ మరియు కొత్త కోగ్నిజంట్ క్షణం స్టూడియోను ప్రారంభించింది. ఈ ఆవిష్కరణ కేంద్రం కంపెనీ యొక్క ఏఐ బిల్డర్ వ్యూహాన్ని ముందుకు తీసుకెళ్తూ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్ఫర్మేషన్ వేగవంతం చేస్తుంది. లాబ్ మరియు స్టూడియో కాంబినేషన్ ద్వారా బహుళ ఏజెంట్ సిస్టమ్స్, ఏఐ డిసిజనింగ్ సామర్థ్యాలు, రెస్పాన్సిబుల్ ఏఐ మరియు ఏఐ-ఫర్-గుడ్ ఇనిషియేటివ్‌లపై పరిశోధన జరగనుంది.

ఇండియా ఏఐలాబ్ సాన్ ఫ్రాన్సిస్కో ఏఐ లాబ్ విస్తరణగా ఉండగా, ప్రొఫెషనల్ ఏఐ ఇంజనీర్లు మరియు పీహెచ్‌డీ-లెవెల్ సైన్స్‌టిస్టులు బహుళ ఏజెంట్ ఏఐ, నిర్ణయ వాయిద్యం సిస్టమ్స్ మరియు నమ్మదగిన ఏఐ పరిశోధనను అభివృద్ధి చేస్తారు. ఈ విధంగా కంపెనీ తన ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసి, పరిశ్రమలో కొత్త ప్రమాణాలను సృష్టించగలుగుతుంది.

కోగ్నిజంట్ క్షణం స్టూడియో కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్మించడానికి మరియు ఏఐ ఆధారిత డిజిటల్ అనుభవాలను అందించడానికి సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం మరియు మానవ దృష్టిని కలిపి పనిచేస్తుంది. లాబ్ విద్యా సంస్థలతో భాగస్వామ్యం చేసి, జాయింట్ రీసర్చ్, వాస్తవ-ప్రపంచ ప్రయోగాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తుంది. దీని ద్వారా ఎంటర్‌ప్రైజ్‌లకు నమ్మదగిన, సమర్థవంతమైన మరియు స్మార్ట్ ఏఐ పరిష్కారాలు అందించడం లక్ష్యం.

కోగ్నిజంట్ ఇండియా ఏఐ లాబ్ మరియు క్షణం స్టూడియో సాయంతో, కంపెనీ భారతదేశంలోని అత్యున్నత ఇంజనీరింగ్ మరియు సైన్స్ టాలెంట్‌ను ఉపయోగించి బహుళ ఏజెంట్ సిస్టమ్స్, ఎవల్యూషనరీ ఏఐ మరియు నమ్మదగిన నిర్ణయాత్మక విధానాల పరిశోధనను విస్తరించనుంది. ఈ కేంద్రం సంస్థలకు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో, డిజిటల్ ఇన్నోవేషన్‌ను వేగవంతం చేయడంలో మరియు వినియోగదారులకు సులభంగా, సమర్థవంతమైన అనుభవాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కోగ్నిజంట్ కొత్త సాంకేతికతలతో పాటు, హ్యూమన్-సెంట్రిక్ డిజైన్, నైతిక ఏఐ, మరియు ఫ్యూచరిస్టిక్ వినియోగదారుల అనుభవాలను సమీకరిస్తూ, డిజిటల్ పరిష్కారాలను మరింత స్మార్ట్, శక్తివంతం మరియు సమర్థవంతంగా రూపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. స్టూడియో, లాబ్ మరియు విద్యా భాగస్వామ్యాల ద్వారా, యువ శాస్త్రవేత్తలు మరియు ఇంజనీర్లకు ప్రాక్టికల్ అనుభవాలు, పరిశోధన అవకాశాలు, మరియు ఏఐలో నూతన ఆవిష్కరణలకు వేదికను అందిస్తుంది. ఇండియా ఏఐ ల్యాబ్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పరుస్తుంది, అనువర్తిత ఏఐలో పండితులకు ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు, వాస్తవ ప్రపంచ ప్రయోగాలు మరియు ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తుంది. ఈ కేంద్రం భారతీయ ఇంజనీరింగ్ టాలెంట్‌ను ఉపయోగించి డిజిటల్ ఇన్నోవేషన్, ఏఐ పరిశోధన, మరియు స్మార్ట్ డిజిటల్ పరిష్కారాలను వేగవంతం చేస్తుంది. విద్యార్థులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు ఈ కేంద్రంలో ప్రాక్టికల్ అనుభవాలు, పరిశోధన అవకాశాలు పొందగలరు. ఏఐ ఆధారిత వ్యూహాత్మక నిర్ణయాలు, నూతన సాంకేతికతలతో సమర్థవంతమైన పరిష్కారాలు రూపొందించడంలో ఈ కేంద్రం కీలకంగా ఉంటుంది.

# హైదరాబాద్‌లో స్కెచర్స్ ఫ్యాన్ మీట్ & గ్రీట్




హైదరాబాద్ : ది కంఫర్ట్ టెక్నాలజీ కంపెనీ, స్కెచర్స్, హైదరాబాద్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో భారతదేశపు ఫాస్ట్ బౌలింగ్ సంచలనం మొహమ్మద్ సిరాజ్‌తో ప్రత్యేకమైన, అత్యంత ఉత్సాహపూరితమైన ఫ్యాన్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ బ్రాండ్ మొట్టమొదటి సారిగా తమ బ్రాండ్ ప్రచార కర్త మొహమ్మద్ సిరాజ్ స్వస్థలంలో ఫ్యాన్ మీట్ & గ్రీట్ నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమం అభిమానులకు తమ స్థానిక హీరోతో కనెక్ట్ అవ్వడానికి, అతనితో సంభాషించటానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది, భారతదేశపు అత్యంత భయంకరమైన పేసర్లలో ఒకరిగా మరియు క్రికెట్ ఐకాన్‌గా మారడానికి అతని ప్రయాణాన్ని వేడుక జరుపుకుంది. భారతదేశంలో ఎక్కువగా ఆరాధించబడుతున్న క్రికెట్ ఐకాన్‌లలో ఒకరిగా మారిన ఏస్ పేసర్ తో ముచ్చటించటానికి అభిమానులు భారీ సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారు సిరాజ్‌తో కనెక్ట్ అవ్వడానికి, సరదా సవాళ్లలో పాల్గొనడానికి , ఈ సందర్భం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన శక్తివంతమైన, చిరస్మరణీయ అనుభవంలో భాగం కావడానికి అవకాశం కల్పించింది. ఈ వాతావరణం అత్యంత ఉత్సాహపూరితంగా మారింది, అభిమానుల పట్ల సిరాజ్ చూపే గౌరవం మరియు ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

# ఎకరం రూ.151.25 కోట్లు

### "ది కాస్కేడ్స్ నియోపోలిస్" డెవలపర్స్




హైదరాబాద్ : జిహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా మరియు అర్బన్‌బ్లాక్స్ రియాలిటీ డెవలపర్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో తమ రియాలిటీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ఉమ్మడిగా నియోపోలిస్ ప్లాట్ 15ను ఎకరానికి రూ. 151.25 కోట్లకు పొందారు. ఈ ప్లాట్ కు రెండు వైపులా 150 అడుగుల రోడ్ ఉంటుంది. తెలంగాణలో రెండవ అత్యధిక బిడ్ మరియు నియోపోలిస్‌లో ఇప్పటివరకు అత్యధిక బిడ్ గా రికార్డు నమోదు చేసింది. తెలంగాణా రాష్ట్రం నమోదు చేసిన ఏకైక అత్యధిక బిడ్, ఈ సంవత్సరం జూన్‌లో, వారు ది కాస్కేడ్స్ నియోపోలిస్ పేరిట రూ. 3169 కోట్ల విలాసవంతమైన నివాస ప్రాజెక్టును ప్రారంభించినట్లు ప్రకటించారు, ఈ ప్రాజెక్ట్ ప్రారంభించినప్పటి నుండి, ఇది గృహ కొనుగోలుదారులు , ఛానల్ భాగస్వాముల నుండి అపూర్వమైన ఆదరణను పొందింది, వారు హైదరాబాద్‌లో హై రైజ్ లగ్జరీ జీవనానికి తదుపరి చిరునామాగా నియోపోలిస్‌ను గుర్తించారు. బాధ్యతాయుతమైన మరియు ముందుచూపు కలిగిన రియాల్టీ డెవలపర్‌లుగా, నియోపోలిస్‌లో ఈ రెండవ విజయవంతమైన బిడ్‌తో, మేము నియోపోలిస్ కోసం మా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ఈ అందమైన నగరానికి మరింత తోడ్పాటు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇది ఖచ్చితంగా వెల్నెస్, పర్యావరణ అనుకూలత , డిజైన్ ఎక్సలెన్స్‌కు ప్రాధాన్యతనిచ్చే రియాల్టీకి సిద్ధంగా ఉంది. "అని శ్రీ కర్తేష్ రెడ్డి ఎం (జిహెచ్‌ఆర్ ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు), శ్రీ లక్ష్మీ నారాయణ జి (లక్ష్మి ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) మరియు శ్రీ శరత్ వి (అర్బన్‌బ్లాక్స్ రియాల్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు) విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇన్ఫీబీమ్ అవెన్యూస్ నాయకత్వ మార్పులు

### వ్యూహాత్మక వృద్ధికి మరింత వేగం

ఇన్ఫీబీమ్ అవెన్యూస్ సంస్థ డిసెంబర్ పదకొండున తేదీ నుండి అవసరమైన అనుమతుల ఆధారంగా ప్రస్తుతం సంయుక్త నిర్వాహక సంచాలకుడిగా ఉన్న విశ్వాస్ పటేల్‌ను నిర్వాహక సంచాలకుడు మరియు ప్రధాన కార్యనిర్వాహణ అధికారి పదవులకు నియమించే నిర్ణయాన్ని ప్రకటించింది. దీర్ఘకాల దృక్పథాన్ని ముందుకు నడిపే విజయం లక్ష్యం గా, డిజిటల్ చెల్లింపుల బ్రాండ్ సీసీఎఅవెన్యూ, కృత్రిమ మేధస్సు ఆధారిత ఫ్రొనెటిక్.ఏఐ పరిష్కారాలను ఏకీకృత వ్యూహంలోకి తీసుకువచ్చిన విశాల్ మెహతా సంస్థ బోర్డుకు అధ్యక్షుడు మరియు నిర్వాహక సంచాలకుడిగా కొనసాగనున్నారు. వ్యూహాత్మక మార్పులను పూర్తి చేసుకున్న సంస్థ ఇప్పుడు శీఘ్ర అమలు దశకు చేరుకున్న తరుణంలో రోజువారీ కార్యకలాపాలు, వ్యాపార విస్తరణకు విశ్వాస్ పటేల్ నేతృత్వం కీలకమవుతుందని సంస్థ పేర్కొంది. చెల్లింపుల వ్యాపారంపై లోతైన అవగాహన, వ్యాపారులతో ఉన్న సుస్థిర సంబంధాలు, పెద్ద స్థాయిలో అమలు సామర్థ్యం తదుపరి వృద్ధి దశకు అనువుగా నిలుస్తాయని విశాల్ మెహతా అభిప్రాయపడ్డారు. ఇదే సమావేశంలో ఐఐఎమ్ అహ్మదాబాద్ ప్రముఖ ఆచార్యురాలు, నాయకత్వ నిపుణురాలు నెహారికా వోరా ఐదేళ్ల కాలానికి స్వతంత్ర మహిళా డైరెక్టర్‌గా నియమితమయ్యారు. శాస్త్ర, పరిశోధన, సంస్థ అభివృద్ధి, పారిశ్రామిక ప్రోత్సాహక రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆమె నియామకం సంస్థ పాలన, నాయకత్వ బలోపేతానికి తోడ్పడనుంది.

# హైదరాబాద్‌లో లేక్‌షోర్ వై-జంక్షన్ మాల్ ప్రారంభం



లేక్‌షోర్ తన జాతీయ రీటైల్ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో వై-జంక్షన్ మాల్‌ను ప్రారంభించింది, ఇది కంపెనీ ఆరు ఆపరేటింగ్ ఆస్తులలో ఒకటి. 1.6 మిలియన్ల చ.అ. విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ మాల్, బాలానగర్, కూకట్‌పల్లి మరియు పరిసర ప్రాంతాల వెచ్చని వసతి గడలలో కేంద్రంగా సేవలందిస్తుంది. 250+ బ్రాండ్లు, 40 కంటే ఎక్కువ ఎఫ్&బి ఔట్లెట్లు, 9-స్క్రీన్ పివిఆర్ సినిమా, ఐమాక్స్ మరియు కిడ్స్ స్క్రీన్ వంటి వసతులతో, మాల్ ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, హోమ్, ఎంటర్టైన్‌మెంట్ విభాగాల్లో సమగ్ర అనుభవాన్ని అందిస్తుంది. స్థానం మీద లెవెల్ 5లో ది పార్క్ అనే ఓపెన్-స్కై ల్యాండ్‌స్కేప్ కమ్యూనిటీ జోన్ కుటుంబాలు, సామాజిక సమావేశాలకు ప్రత్యేకంగా రూపొందించబడింది. ఐజిబిసి గోల్డ్ సర్టిఫికేషన్ పొందిన వై-జంక్షన్, హైదరాబాద్‌లోని పెద్దరెట్లు, వినియోగదారుల కోసం ఒక ప్రముఖ, సమగ్ర రీటైల్ డెస్టినేషన్‌గా నిలుస్తుంది.

# ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ కొత్త మొదటి వావ్! బ్లాక్ కార్డ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ 'మొదటి వావ్! బ్లాక్' క్రెడిట్ కార్డ్‌ను ప్రారంభించింది, ఇది ఎఫ్డి బ్యాక్‌డ్ సెక్యూర్డ్ కార్డ్‌గా ఉండి అంతర్జాతీయ ఖర్చులపై జీరో ఫారెక్స్ మార్కప్, యుపిఐ-సమర్థ రుపే వర్చువల్ మరియు ఫిజికల్ మాస్టర్‌కార్డ్ కార్డ్‌లను ఒకే ఖాతాకు సమన్వయంగా అందిస్తుంది. ఇది రోజువారీ ఖర్చులపై రివార్డ్స్, విమానాలు, హోటళ్లు బుకింగ్‌పై బోనస్ పాయింట్స్, దేశీయ లాంజ్ యాక్సెస్, ట్రిప్ క్యాన్సలేషన్, సినిమా డిస్కౌంట్లు, ఫ్యుయెల్ సర్చార్జ్ మాఫీ, రోడ్సైడ్ అసిస్టెన్స్, వ్యక్తిగత ప్రమాద బీమా వంటి ప్రయోజనాలను కలిగి ఉంటుంది. 750 + జీఎస్టీ వార్షిక ఫీజుతో, మొదటి ఈఎంఐ పై అదనపు క్యాష్‌బ్యాక్ కూడా లభిస్తుంది. పూర్తి ప్రక్రియ డిజిటల్‌గా, ఎఫ్డి సృష్టి నుండి కార్డ్ పొందే వరకు పేపర్‌లెస్‌గా జరుగుతుంది.

# జేసీబీ ఇండియా అతిపెద్ద ఎక్స్కవేటర్ ఆవిష్కరణ

### ఎక్స్‌కాన్ 2025లో ఆధునిక యంత్రాలు, డిజిటల్ సొల్యూషన్స్ ప్రదర్శన




జేసీబీ ఇండియా ఎక్స్‌కాన్ 2025లో దక్షిణాసియాలో అతిపెద్ద నిర్మాణ పరికరాల ప్రదర్శనలో అత్యాధునిక యంత్రాలు, డిజిటల్ సొల్యూషన్స్‌ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా 52 టన్నుల ఎక్స్కవేటర్ సహా పదికి పైగా కొత్త ఉత్పత్తులను విడుదల చేసింది, ఇవి భారత్‌లో తయారైన అతిపెద్ద ఎక్స్కవేటర్‌గా ప్రత్యేకత పొందింది. జేసీబీ ఉత్పత్తులు దేశీయ మార్కెట్‌తో పాటు ప్రపంచానికి కూడా ఎగుమతి చేయనున్నారు. కొత్త యంత్రాలు తక్కువ నిర్వహణ ఖర్చు, అధిక ఇంధన సామర్థ్యం, మెరుగైన భద్రత మరియు సౌలభ్యతతో గరిష్ట ఉత్పాదకతను అందిస్తాయి. సంస్థ నెక్స్ట్-జెనరేషన్ టెలీమాటిక్స్ పరిష్కారాలను పరిచయం చేసింది, ఇవి యంత్రాల అప్‌టైమ్ పెంపు, రియల్ టైమ్ ఆపరేషనల్ ఇన్‌సైట్స్ అందించడం వంటి కీలక లక్ష్యాలను సాధిస్తాయి. కొత్త ఆపరేటర్ యాప్ మరియు జేసీబీ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. జేసీబీ ఉత్పత్తి వ్యూహం "కస్టమర్ ఫస్ట్" తత్వంపై ఆధారపడి, మార్కెట్ అవసరాలకు తగ్గతూనే కొత్త విభాగాల్లో, ఇంధన సామర్థ్యం పెంపు, ఆపరేటర్ భద్రతను ప్రాధాన్యం ఇస్తూ విశ్వాసాన్ని చూరగొట్టే యంత్రాలను అందిస్తుంది. కొత్తగా ప్రారంభించిన ఆపరేటర్ యాప్, జేసీబీ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగమన్నారు. శిక్షణ మొత్తం వ్యవధిలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం దీని ప్రత్యేకత అని తెలిపారు.




# మోడీ -పుతిన్ సెల్ఫీ వైరల్


మాస్కో : రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన.. అమెరికా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఆ పర్యటన భారత ప్రధాని మోదీ–పుతిన్ల మధ్య స్నేహబంధాన్ని మరోసారి వెల్లడి చేసింది పుతిన్ భారత్లో దిగగానే మోదీ ఆయనకు స్వాగతం పలికి కారులో కలిసి వస్తున్నప్పుడు తీసుకున్న సెల్ఫీ వైరల్ అయింది.

● మీకు నోబెల్ రాదంటూ ట్రంప్పై విమర్శలు ● సమాజిక మాధ్యమంలో హల్ చల్ చేస్తున్న చిత్రాలు
● అమెరికా రాజకీయాల్లో కలకలం రేపుతున్న మోడీ పుతిన్ ఫోటో

ఇప్పుడు అదే ఫోటో అమెరికా రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఒక్క చిత్రం ఎన్నో అర్థాల్ని వెల్లడి చేస్తోందని అగ్రరాజ్య చట్టసభ సభ్యురాలు సిడ్నీ కమ్లాగర్ దువ్ హెచ్చరించారు. భారత్పై ట్రంప్ యంత్రాంగం వైఖరిని ఆమె ప్రశ్నించారు. ట్రంప్ విధానాలు ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక విశ్వాసం, పరస్పర అవగాహనను దెబ్బతీస్తోందని మండిపడ్డారు. అవి అమెరికాకే హాని చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. "అమెరికా వ్యూహాత్మక భాగస్వాములను శత్రువుల చేతిలోకి నెట్టడం ద్వారా మీకు నోబెల్ రాదు" అని ట్రంప్ను ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వాషింగ్టన్ మేల్కొనాలని సెల్ఫీని ఉద్దేశించి ఆమె పిలుపునిచ్చారు. 2022లో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. దిల్లీ విమానాశ్రయంలో దిగగానే రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. ఆయన్ను మోదీ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ తమ కాన్వాయ్లను వదిలి, టయోటా ఫార్చ్యూనర్లో ప్రధాని అధికారిక నివాసం వరకు కలిసి ప్రయాణించడం చర్చనీయాంశమైంది. "ఆ కారు రైడ్ నా ఆలోచన. మా స్నేహానికి చిహ్నం. ఆ సమయంలో మేం మాట్లాడుతూనే ఉన్నాం. చర్చించుకోవడానికి ఎప్పుడూ ఏదోఒక అంశం ఉంటుంది" అని ఆ రైడ్ గురించి పుతిన్ పేర్కొన్న సంగతి తెలిసిందే. రష్యా చమురు కొనుగోలు చేస్తోన్న భారత్పై అమెరికా భారీగా సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అమెరికా వ్యవహార శైలి.. భారత్ను రష్యా వైపునకు నెట్టివేస్తోందని సిడ్నీ విమర్శించారు.

ట్రంప్ విధానాలపై అసంతృప్తి..

టారిఫ్ల వల్ల అమెరికా, భారత ప్రజలు సవాళ్లు ఎదుర్కొంటున్నారని చట్టసభ సభ్యురాలు ప్రమీలా జయపాల్ పేర్కొన్నారు. అవి భారత ఆర్థిక వ్యవస్థను, అమెరికా వ్యాపారాలను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

భారత్–అమెరికా సంబంధాలపై అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ అమెరికా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధ్రువ జైశంకర్ మాట్లాడారు. పాకిస్థాన్ సైనిక నాయకత్వంపై ట్రంప్ యంత్రాంగం చూపుతోన్న అభిమానాన్ని ఆయన ప్రశ్నించారు. భారత్కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసే పాక్తో ఇలాంటి సంబంధాలను ఆయన వ్యతిరేకించారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని మరో చట్టసభ సభ్యుడు బిల్ హుయిజెంగా అన్నారు. స్వేచ్ఛాయుత ఇండో–పసిఫిక్ పరిరక్షణకు భారత్ అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ రెండు దేశాల సంబంధాలు వ్యాపారపరమైనవి కావన్నారు.

# షా ఒత్తిడిలో ఉన్నారు

● 'నా సవాల్ స్వీకరించలేదు ● అమిత్ షాపై రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ : ఓటు చోరీ అంశంపై ఇచ్చిన మూడు ప్రెస్ కాన్ఫరెన్స్లపై పార్లమెంట్లో చర్చించాలని అమిత్ షాకు తాను నేరుగా సవాల్ విసిరానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. అయినా అమిత్ షా నుంచి దానిపై ఎటువంటి సమాధానం రాలేదన్నారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా అమిత్ షా ఒత్తిడిలో ఉన్నట్లు కనిపించారని విమర్శించారు."నిన్న అమిత్ షా చాలా ఆందోళనగా ఉన్నారు. ఆయన తప్పుడు భాష ఉపయోగించారు. ఆయన చేతులు వణికాయి. అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు. ఇది నిన్న అందరూ చూశారు. నేను ఆయన్ని అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానం ఇవ్వలేదు. ఎలాంటి రుజువు ఇవ్వలేదు. పార్లమెంట్లో నా ప్రెస్ కాన్ఫరెన్స్లన్నింటి గురించి చర్చించడానికి నేరుగా క్షేత్రస్థాయికి రావాలని నేను అమిత్ షాకు సవాలు విసిరాను. నాకు ఎలాంటి సమాధానం రాలేదు. అందరికీ వాస్తవమేంటో తెలుసు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

**'అమిత్ షా స్పీచ్లో పారదర్శకత లేదు' :** మరో కాంగ్రెస్ ఎంపీ తనుజ్ పునియా సైతం రాహుల్ తరహాలోనే వ్యాఖ్యానించారు. అమిత్ షా స్పీచ్ లో పారదర్శకత కనిపించలేదన్నారు. హరియాణాలో ఏం జరిగిందనే అసలు ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, వాటికి బదులుగా కాంగ్రెస్ పై అమిత్ షా ఆరోపణలు చేశారని మండిపడ్డారు.

**'షా ప్రసంగంతో డైలమాలో నెహ్రూ ఫ్యామిలీ' :** అలాగే అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత గిరిరాజ్ సింగ్ తిప్పికొట్టారు. రాహుల్ గాంధీ కొట్టి పారిపోయే సూత్రాన్ని అవలంబిస్తారని మండిపడ్డారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడినప్పుడు రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఇదేనా రాహుల్ ప్రజాస్వామ్యమని ఆరోపించారు. "సత్యాన్ని వినే ధైర్యం ఆయనకు లేదు. నిన్న అమిత్ షా చెప్పిన సత్యాలు రాహుల్ ను నొప్పించాయి. రాహుల్ గాంధీ ఈ అలవాటును వదులుకోవాలి. షా ప్రసంగం ద్వారా నెహ్రూ కుటుంబం మొత్తం గందరగోళంలో పడింది" అని గిరిరాజ్ సింగ్ విమర్శించారు.

**మోదీపై కాంగ్రెస్ ఫైర్ :** మరోవైపు, వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్లో చర్చ నిర్వహించిన తర్వాత ప్రధాని మోదీ, ఆయన బృందం చెప్పిన అబద్ధాలు పూర్తిగా బహిర్గతమయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. లోక్ సభ, రాజ్యసభలో మూడు రోజుల పాటు వందేమాతరంపై చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఇద్దరు అత్యుత్తమ చరిత్రకారులు రాసిన జాతీయ గీతం, గేయంపై రెండు కచ్చితమైన, అధికారిక పుస్తకాలను ప్రధాని మోదీ, ఆయన సహచరులు చదవలేదని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ క్రమంలో రుద్రంగ్షు ముఖర్జీ రాసిన సాంగ్ ఆఫ్ ఇండియా: ఎ స్టడీ ఆఫ్ ది నేషనల్ యాంథమ్, సవ్యసాచి భట్టాచార్య రాసిన వందేమాతరం కవర్ పేజీల స్క్రీన్ షాట్ ను ఈ మేరకు జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు.వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై లోక్ సభలో మండిపడ్డారు. సామాజిక సామరస్యత పేరుతో వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ పార్టీ ముక్కచెక్కలు చేసిందని మండిపడ్డారు. వందేమాతరం గేయం ముస్లింలకు ఆగ్రహం కలిగిస్తుందనే వాదనతో ఆనాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏకీభవించారని, ముస్లిం లీగ్ నేత మహమ్మద్ అలీ జిన్నాకు వంతపాడి ద్రోహం చేశారని ఆరోపించారు. అయితే ఆ ఆరోపణలను కాంగ్రెస్ బుధవారం ఖండించింది. వందేమాతరంపై చర్చ లక్ష్యం జవహర్ లాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్ తో సహా స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని హస్తం పార్టీ ఆరోపించింది. ఈ క్రమంలో ఇదే అంశంపై జైరాం రమేశ్ బీజేపీ, నరేంద్ర మోదీపై ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

**రాజ్నాథ్ను కలిసిన జైరాం రమేశ్– ఎందుకంటే?**

పార్లమెంట్ ఆవరణలో గురువారం ఆసక్తికర పరిణామం జరిగింది. కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్కు వల్లభాయ్ పటేల్ కుమార్తె డైరీ ఎంట్రీల కాపీని అందించారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రజల నిధులను ఉపయోగించి బాబ్రీ మసీదును నిర్మించాలనుకుంటున్నారని రాజ్నాథ్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో రమేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వెలుపల కారు దిగిన వెంటనే రాజ్నాథ్ను జైరాం రమేశ్ కలిసి మణిబెన్ పటేల్ డైరీ ఎంట్రీలను అందించారు.

# ఎస్ఐఆర్ గడువు పెంపు




న్యూఢిల్లీ : భారత ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువు పెంపు కేవలం 6 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది.తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు చెందిన ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ వెల్లడించింది. అంతేకాదు సవరించిన షెడ్యూల్ను కూడా గురువారం ప్రకటించింది. వాస్తవానికి ఈ 6 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో డిసెంబర్ 11 తో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియాలి. డిసెంబర్ 16న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాల్సి ఉంటుంది. కానీ ఇది వీలుపడలేదు. అందుకే

**ఆ 6 రాష్ట్రాలు, యూటీలకు మాత్రమే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ**

ఎస్ఐఆర్ గడువును పెంచుతూ ఈసీ నిర్ణయం తీసుకుంది.

సవరించిన షెడ్యూల్ ప్రకారం : తమిళనాడు, గుజరాత్లో ఎస్ఐఆర్ గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించారు. డిసెంబర్ 19న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18 వరకు గడువు పొడిగించారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను డిసెంబర్ 23న ప్రచురిస్తారు.ఉత్తరప్రదేశ్లో ఎస్ఐఆర్ గణన (ఎన్యుమరేషన్) వ్యవధిని డిసెంబర్ 26 వరకు పొడిగించారు. ముసాయిదా ఓటరు జాబితాను డిసెంబర్ 31న ప్రచురిస్తారు.

ఆ రాష్ట్రాల్లో నేటితో ఎస్ఐఆర్ కంప్లీట్ : ఇక గోవా, పుదుచ్చేరి, లక్షద్వీప్, రాజస్థాన్, బంగాల్లో ఎస్ఐఆర్ వ్యవధి గురువారంతో ముగుస్తుంది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను డిసెంబర్ 16న ప్రచురించనున్నారు.కేరళ షెడ్యూల్ను గతంలోనే సవరించారు. ఆ రాష్ట్రానికి చెందిన ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ వ్యవధి డిసెంబర్ 18న ముగుస్తుంది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా డిసెంబర్ 23న ప్రచురించనున్నారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నకిలీ ఓటర్లను తొలగించి, అర్హులైన ఓటర్లను చేర్చుకోవడం కోసం ఎస్ఐఆర్ చేపట్టిన విషయం తెలిసిందే. దీనిని విపక్షాలు విమర్శిస్తూ ఉంటే, అధికార పక్షం ఎన్డీఏ సమర్థిస్తోంది. అర్హులైన ఓటర్లు, కొత్త ఓటర్లు ఫారమ్ 6ని పూరించి బ్లాక్ స్థాయి అధికారులకు (బిఎల్ఓ)లకు సమర్పించాలని ఈసీ కోరుతోంది. ఇలా వీలుకాకపోతే, ఈసీ ఇన్ .నెట్ యాప్ లేదా ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా ఫారమ్ను నింపమని ఈసీ ప్రోత్సహిస్తోంది. అప్పుడే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉంటాయని స్పష్టం చేసింది.

బీఎల్ఓలను బెదిరించడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మరోవైపు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) 2.0లో భాగంగా పనిచేస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓ), ఇతర అధికారులు, బంగాల్ సహా ఇతర రాష్ట్రాల్లో బెదిరింపులకు గురవుతుండడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి కేసులను తమ దృష్టికి తీసుకురావాలని మంగళవారం ఎన్నికల కమిషన్ (ఈసీ)ని కోరింది. లేకుంటే 'ఇది అరాచకానికి దారితీస్తుంది' అని వ్యాఖ్యానించింది. వాస్తవానికి ఈసీ చేపట్టిన ఎస్ఐఆర్ 2.0కు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం సహకరించడం లేదు. దీనిని తీవ్రంగా పరిగణించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జోయ్మాల్య బాగ్చిలతో ప్యానల్కు సూచించింది.

# థాయ్ పోలీసుల అదుపులో గోవా క్లబ్ యజమానులు

**సౌరభ్ లూథ్రా, గౌరవ్లూథ్రాలను భారత్కు రప్పించడానికి ముమ్మర ప్రయత్నాలు**

గోవా: గోవా నైట్క్లబ్ అగ్నిప్రమాదంలో ప్రధాన నిందితులు, హోటల్ యజమానులైన సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాలను థాయిలాండ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరిని భారత్కు తిరిగి రప్పించడానికి గోవా పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. 24 గంటల్లో వీరిద్దరిని భారత్కు పంపించే అవకాశం ఉందని తెలిపాయి. భారత్, థాయిలాండ్ల మధ్య 2013 నుంచి నేరస్థుల అప్పగింతపై ఓ ఒప్పందం అమల్లో ఉంది. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారితో సహా పరారీలో ఉన్న నేరస్థులను అప్పగించడంపై ఇరుదేశాల మధ్య ఓ ఒప్పందం కుదిరింది. క్లబ్లో మంటలు చెలరేగిన తర్వాత వీరిద్దరూ దేశం విడిచి పారిపోయారు. దీంతో వీరిని పట్టుకోవడానికి ఇంటర్పోల్ జారీ చేసిన బ్లూ కార్నర్ నోటీసులు ఆధారంగా, థాయిలాండ్ అధికారులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

డిసెంబర్ 7న నిందితులిద్దరూ ఉదయం 5.30 గంటలకు ఓ విమానంలో థాయ్లాండ్లోని ఫుకెట్కు పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన చోటుచేసుకున్న గంటల వ్యవధిలోనే వారు దేశం విడిచి పారిపోయారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అనంతరం గోవా పోలీసుల అభ్యర్థన మేరకు 'బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్' (బీఓఐ) వారిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది. వీలైనంత త్వరగా పట్టుకునేందుకు సీబీఐలోని ఇంటర్పోల్ విభాగంతో సమన్వయం చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. గౌరవ్, సౌరభ్ లూథ్రాలు రెస్టారెంట్కు సంబంధించి సరైన లైసెన్సు, అనుమతులు పొందకుండానే నిర్వహిస్తున్నట్లు ఇదివరకే పోలీసుల విచారణలో తేలింది.

**వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వకూడదు!**

క్లబ్లో అగ్నిప్రమాదం జరిగిన వెంటనే లూథ్రా సోదరులు దేశం విడిచి వెళ్లిపోయారని, గోవా కోర్టు ఇప్పటికే వారిపై నాన్–బెయిలబుల్ వారంట్ జారీ చేసిందని దిల్లీ పోలీసులు రోహిణీ కోర్టుకు తెలిపారు. అందులో లూథ్రా సోదరులు కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారికి ఎలాంటి మధ్యంతర బెయిల్ ఇవ్వరాదని పేర్కొంది. కాగా నైట్క్లబ్ నలుగురు యాజమానుల్లో ఒకరైన అజయ్ గుప్తాను పోలీసులు గురువారం గోవాకు తీసుకువచ్చారు. నైట్క్లబ్కు నలుగురు యజమానుల్లో ఒకరైన అజయ్ గుప్తాకు దిల్లీ సాకేత్ కోర్టు 36 గంటల ట్రాన్సిట్ రిమాండ్ మంజూరు చేసింది. దీంతో అజయ్ గుప్తాను గురువారం గోవాకు తరలించారు. ఇదిలా ఉండగా ఈ విషయంపై గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మాట్లాడారు. ఎనిమిది రోజుల్లో ఈ కేసు విచారణకు సంబంధించిన పూర్తి నివేదిక సిద్ధం చేస్తామని, అదే విధంగా బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.




వినోద కేంద్రాల్లో భద్రతా తనిఖీలు మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన చెప్పారు. కాగా గోవాలోని 'బిర్క్ బై రోమియో లేన్' నైట్క్లబ్లో జరిగిన అగ్నిప్రమాదంలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. సిలిండర్ పేలుడుకు బాణసంచా తోడు కావడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. ఈ నేపథ్యంలో అన్ని రెస్టరంట్లు, నైట్ క్లబ్లు, పబ్బ్లో బాణసంచా కాల్చడం, ఎలక్ట్రానిక్ ఫైర్పై గోవా ప్రభుత్వం నిషేధం విధించింది.

# బంగ్లాదేశ్ ఎన్నికల డేట్ ఫిక్స్

**ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు ప్రకటన**



ఢాకా : బంగ్లాదేశ్లో కీలక రాజకీయ పరిణామం జరిగింది. విద్యార్థుల ఆందోళనలతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి దిగిపోయిన తర్వాత తొలిసారి జరిగే సార్వత్రిక ఎన్నికలకు తేదీలు ఖరారు అయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. 2026 ఫిబ్రవరి 12న ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని బంగ్లాదేశ్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఏఎంఎం నాసిరుద్దీన్ గురువారం ప్రకటించారు.

# రష్యాకు ట్రంప్ భారీ ఆఫర్లు..!

**ఉక్రెయిన్లో శాంతి కోసం.. అంటూ వాల్స్ట్రీట్ జర్నల్ కథనాలు**



వాషింగ్టన్ : ఉక్రెయిన్ లో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్నటివరకు కాల్పుల విరమణకు అంగీకరించాలని రష్యా పై ఆంక్షలు విధిస్తూ ఒత్తిడి తెచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ట్రంప్ తన విధానాన్ని మార్చుకున్నట్లుగా ఉంది. మాస్కోకు అనుకూలంగా కొన్ని ఆఫర్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వాల్స్ట్రీట్ జర్నల్ తన కథనంలో పేర్కొంది కథనం ప్రకారం.. ఇటీవల యూరోపియన్ దేశాలకు అందజేసిన శాంతి ప్రణాళికలో అనుబంధంగా ట్రంప్ తాజా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ శాంతి ప్రతిపాదనను ఇంకా చదవకపోవడం తనను నిరాశ పరిచిందన్నారు. ఆ దేశ ప్రజలు ఇష్టపడుతున్న దీన్ని.. జెలెన్స్కీ మాత్రం అంగీకరించడం లేదన్నారు.

అందులో ఐరోపా దేశాలకు రష్యా నుంచి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలనేది కూడా ఒకటి. ఆ దేశంలోని అరుదైన ఖనిజ రంగాల్లో పెట్టుబడులు పెట్టడంతో పాటు.. స్తంభింపజేసిన రష్యా ఆస్తుల విడుదల వంటి పలు ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిలోనే అమెరికా వ్యాపార, ఆర్థిక సంస్థలు స్తంభింపజేసిన రష్యా సావరిన్ ఫండ్ నిధులను ఉక్రెయిన్లో ప్రాజెక్టులకు వినియోగించే ప్రణాళిక ఉంది. జపోరిజియా అణు విద్యుత్తుకేంద్రం శక్తితో ఓ డేటా సెంటర్ ఏర్పాటు వంటి అంశాలున్నాయి. రష్యాలోని అరుదైన ఖనిజాల వెలికితీత, చమురు తవ్వకం వంటి వ్యూహాత్మక రంగాల్లో అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టే విషయాన్ని ప్రస్తావించారు. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ముగించేందుకు ట్రంప్ ఇటీవల 28 సూత్రాలతో శాంతి ప్రణాళికను రూపొందించారు. ఇందులో ఎక్కువ అంశాలు రష్యాకు అనుకూలంగా ఉన్నాయని నాటో దేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఈ క్రమంలో ఇందులో సవరణలు సూచించాయి. ఈ శాంతి ప్రణాళికను ముందుకు తీసుకెళ్లే అంశంపై అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో కీవ్ నుంచి సరైన స్పందన రాకపోవడంపై ట్రంప్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. జపోరిజియా అణు విద్యుత్తుకేంద్రం శక్తితో ఓ డేటా సెంటర్ ఏర్పాటు వంటి అంశాలున్నాయి. రష్యాలోని అరుదైన ఖనిజాల వెలికితీత, చమురు తవ్వకం వంటి వ్యూహాత్మక రంగాల్లో అమెరికా కంపెనీలు పెట్టుబడులు పెట్టే విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ శాంతి ప్రతిపాదనను ఇంకా చదవకపోవడం తనను నిరాశ పరిచిందన్నారు.

# భారత్ ఫస్ట్ హైడ్రోజన్ ట్రైన్ వస్తోంది

**లోక్ సభ వేదికగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన**




న్యూఢిల్లీ : రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్ ట్రైన్ వచ్చేస్తోంది. భారత రైల్వే హైడ్రోజన్–శక్తితో నడిచే రైలును ఆవిష్కరించింది. ఈ హైడ్రోజన్ రైలు అత్యంత పొడవైనది. అలాగే అత్యంత శక్తివంతమైనది కూడా. పర్యావరణహిత రవాణా దిశగా అడుగులో భాగంగా పరిశోధన, రూపకల్పన, ప్రమాణాల సంస్థ నిర్దేశించిన స్పెసిఫికేషన్లతో హైడ్రోజన్ పవర్ ట్రైన్ రూపొందించారు. భారత రైల్వేలు పైలట్ ప్రాతిపదికన హైడ్రోజన్ రైలు తయారీని పూర్తి చేశాయి.ప్రపంచవ్యాప్తంగా అత్యంత పొడవైన ఈ 'మేడ్ ఇన్ ఇండియా' హైడ్రోజన్ ట్రైన్ ఏకంగా 2,400కిలోవాట్స్ శక్తివంతమైన ఉత్పత్తితో 10–కోచ్ డిజైన్ను కలిగి ఉంది. జీరో ఉద్గారాలతో పూర్తిగా పర్యావరణహితంగా ఉంటుంది. ఈ ఆవిష్కరణతో పర్యావరణ అనుకూల ప్రయాణానికి గేమ్ ఛేంజర్ అని చెప్పొచ్చు.దేశంలో హైడ్రోజన్ రైలు సెట్ నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని కేంద్ర రైల్వే మంత్రి అశ్వని వైష్టవ్ పేర్కొన్నారు. ఈ హైడ్రోజన్ రైలు నిర్మాణాన్ని పూర్తిగా దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేశామని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రైలు నిర్వహణకు అవసరమైన హైడ్రోజన్ను సరఫరా చేసేందుకు హర్యానాలోని జింద్లో విద్యుద్విశ్లేషణ ఆధారిత గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్లాంట్ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ రైలులో హైడ్రోజన్ ఇంధన కణాలు ఆక్సిజన్ తో రసాయన చర్య ద్వారా హైడ్రోజన్ వాయువును విద్యుత్తుగా మారుస్తాయి. ఈ విద్యుత్తుతో రైలు నడుస్తుంది. ఇందులో ఉప ఉత్పత్తులుగా వెలువడేవి నీరు, ఆవిరి మాత్రమే. అవసరమైన రసాయన ప్రక్రియల కోసం రైలుకు గంటకు సుమారు 40వేల లీటర్ల నీరు అవసరం అవుతుంది. ఈ రైలు నుంచి పర్యావరణానికి హానికరమైన ఎటువంటి ఉద్గారాలు వెలువడవు.

**ప్రత్యేకతలివే :** రైల్వే మంత్రి ప్రకారం.. దేశంలోని ఫస్ట్ హైడ్రోజన్ రైలు సెట్ ప్రపంచంలోనే అతి పొడవైన (10 కోచ్లు), అత్యంత పవర్ఫుల్ (2400 కిలోవాట్స్ ) బ్రాడ్ గేజ్ హైడ్రోజన్ రైలు సెట్. ఈ రైలు సెట్లో 2 డ్రైవింగ్ పవర్ కార్లు ఉంటాయి. ఒక్కో పవర్ కార్కు 1200 కిలోవాట్స్ సామర్థ్యం కలిగి ఉంటాయి. మొత్తంగా 2400 కిలోవాట్స్ పవర్ జనరేట్ చేస్తుంది.

**10 ప్యాసింజర్ కోచ్లు :** ఈ హైడ్రోజన్ రైలు సెట్లో మొత్తం 10 ప్యాసింజర్ కోచ్లు ఉన్నాయి. పూర్తిగా పర్యావరణ అనుకూల టెక్నాలజీని ఉపయోగించారు. ఈ హైడ్రోజన్ పవర్తో నడిచే రైలు సెట్ పూర్తిగా జీరో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను ఉత్పత్తి చేస్తుంది. అంటే.. ఏకైక ఉద్గారం నీటి ఆవిరితోనే నడుస్తుంది అనమాట. రాబోయే జనరేషన్ రైల్వే ఫ్యూయిల్ టెక్నాలజీ, క్లీన్, గ్రీన్ అంతా ఉద్గారరహితంగా ఉంటుంది. ఇంధన ఆధారిత టెక్నాలజీ అభివృద్ధికి ప్రత్యామ్నాయంగా భారతీయ రైల్వేలకు ఈ హైడ్రోజన్ పవర్తో నడిచే రైళ్లను తీసుకురావాలని భావిస్తున్నాయి. ప్రాజెక్టు మొదటి దశ నుంచి హైడ్రోజన్ ట్రాక్షన్ టెక్నాలజీ, మోడల్ తయారీ అభివృద్ధి వరకు భారతీయ రైల్వేల మొదటి ప్రయత్నమని రైల్వే మంత్రి పేర్కొన్నారు. ఎందుకంటే.. ఇప్పటికీ పైలట్ ప్రాజెక్ట్ కాబట్టి ఖర్చును ఇప్పటికే ఉన్న సాంప్రదాయ ట్రాక్షన్ వ్యవస్థలతో పోల్చడం సరైనది కాదన్నారు.

# 1 మిలియన్ డాలర్లకే గోల్డ్ కార్డు

● విక్రయాలు ప్రారంభించిన ట్రంప్
● అమెరికా పౌరసత్వం కోసం కొత్త అధ్యాయం



వాషింగ్టన్ : అమెరికా పౌరసత్వం కావాలని కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు ట్రంప్ 'గోల్డ్ కార్డు 'ను ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీని విక్రయాలను ట్రంప్ ప్రారంభించారు. 1 మిలియన్ డాలర్లు చెల్లించి అగ్రరాజ్యంలో నివాసం పొందే అవకాశం పొందవచ్చు.వైట్హౌస్లోని కొందరు వ్యాపారవేత్తలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ దీన్ని ప్రారంభించారు. ఈ గోల్డ్ కార్డు కోసం ప్రత్యేకంగా ఓ వెబ్సైట్ను ఏర్పాటుచేశారు. 1990లో విదేశీ పెట్టుబడుల కోసం -5 ప్రోగ్రామ్ను తీసుకొచ్చారు. అయితే, ఈ విధానంలో జరుగుతున్న మోసాలు, అక్రమాలను అరికట్టాలని నిర్ణయించుకున్నట్లు ట్రంప్ చెప్పారు. దీని స్థానంలోనే గోల్డ్ కార్డును ప్రకటించారు. సంవత్సరాలు సమయం తీసుకొనే నియామక ప్రక్రియ నుంచి ఉపశమనం కల్పిస్తోందన్నారు. తనకు చాలా ఉత్సాహంగా ఉందని, దేశం కోసం గోల్డ్ కార్డును ప్రారంభించా అని ట్రంప్ చెప్పారు. ఈ కొత్త వెబ్సైట్ నిమిషాల్లోనే దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభిస్తుందన్నారు. ఈ గోల్డ్ కార్డు కోసం వ్యక్తులు 1 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కంపెనీలు తమ ప్రతిభావంతులను ఇక్కడ ఉంచేందుకు 2 మిలియన్ డాలర్లు చెల్లించవచ్చన్నారు. 'మన దేశంలోకి గొప్ప వ్యక్తులు రావడం మంచి విషయం. భారత్, చైనా, యూరప్ దేశాలకు తిరిగి వెళ్లిపోతున్న ప్రతిభావంతులు ఇప్పుడు అగ్రరాజ్యంలోనే ఉండొచ్చు' అని అన్నారు.

ఆ మురికి జనాన్నే ఇప్పటిదాకా తెచ్చుకున్నాం : వీసా వ్యవస్థను సరిచేయాలంటూ తనపై ఒత్తిడి చేసిన వ్యాపారవేత్తల గురించి ట్రంప్ మాట్లాడారు. ఈ క్రమంలో ఆపిల్ సీఈవో టిమ్ కుక్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. వీసా అనిశ్చితుల కారణంగా కంపెనీలు అత్యంత ప్రతిభావంతులను కోల్పోవాల్సి ఉంటుందని కుక్ తనతో చెప్పారన్నారు. తాజా కార్యక్రమంతో అమెరికా ఖజానాకు బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చి పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇక, వైట్హౌస్ కూడా బుధవారం మధ్యాహ్నం నుంచి ఈ గ్రీన్ కార్డు ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించింది.

# కిచెన్ టూల్స్తో సిద్ధంగా ఉండండి

**మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు**



కోల్ కతా : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ గురువారం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కు వ్యతిరేకంగా మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో పేర్లు తొలగింపునకు గురైతే కిచెన్ టూల్స్తో సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యలు చేశారు."ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారా..? ఎన్నికల సమయంలో దిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి మిమ్మల్ని బెదిరిస్తారు. జాబితాలో మీ పేరు లేకపోతే..మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయికదా..! వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారివెనక ఉంటారు. మహిళలా లేక భాజపానా..? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో భాజపా డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుంది.

అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటివారు ఏనాడు ప్రజలను విభజించేలా వ్యవహరించలేదు. మరి మీరంతా ఎవరు..? భారత స్వాతంత్ర్యం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు భారత పౌరులుగా నిరూపించుకోవాలి" అని కృష్ణానగర్ ప్రాంతంలో నిర్వహించిన ర్యాలీలో దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే.




## బీఆర్కే భవన్‌లో
# కొత్తగా రెండు లిఫ్ట్‌లు

**ప్రారంభించిన రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గడుగు గంగాధర్, భవానీ రెడ్డి**



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: బీఆర్కే భవన్ లో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు లిఫ్ట్ ల ను రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గడుగు గంగాధర్, భవానీ రెడ్డి లు ప్రారంభించారు. దాదాపు 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన లిఫ్ట్ లు.. ఈరోజు నుండి అందుబాటులోకి వచ్చాయి. గతంలో పాడైపోయిన రెండు లిఫ్ట్ ల స్థలంలోనే కొత్త లిఫ్ట్ లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే బీఆర్కే భవన్ లో రెండు లిఫ్ట్ లు సర్వీస్ లో వున్నాయి. కొత్తగా అందుబాటులోకి వచ్చిన లిఫ్ట్ లతో కలిపి మొత్తం బీఆర్కే భవన్ లో నాలుగు లిఫ్ట్ లు వినియోగంలోకి వచ్చాయి. ఈ లిఫ్ట్ ల ఏర్పాటు ద్వారా బీఆర్కే భవన్ లో పనిచేసే వివిధ శాఖల ఉద్యోగులకు, విజిటర్లకు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ప్రధానంగా రైతుకమిషన్ కార్యాలయానికి సమస్యలతో వచ్చే రైతులకు బాగా యూస్ అవుతాయని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. లిఫ్ట్ ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైతుకమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ
# విజయవంతం

- తెలంగాణలో ఓట్ చోరీ గద్ది చోడ్
- ట్రక్ ద్వారా ఢిల్లీకి పంపిన టి కాంగ్రెస్ నేతలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, బీజేపీ ఎన్నికల కమిషన్ ద్వారా చేస్తున్న ఓట్ల దొంగతనం బహిర్గతం చేసి, దాన్ని ప్రజల్లోకీ తీసుకెళ్లి ఓట్ల దొంగతనం కీ అడ్డుకట్ట వేసి, పారదర్శక ఎన్నికలు జరిగే విదంగా చేస్తున్న పోరాటం లో భాగం గ దేశ వ్యాప్తి గ సంతకాల సేకరణ కార్యక్రమం చెబెట్టారు. ఈ కార్యక్రమం లో భాగం గ తెలంగాణ లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తి గ వివిధ జిల్లాల్లో గ్రామ స్థాయి లో సంతకాల సేకరణ చేసారు. 10 లక్షల పై చిలుకు సంతకాల సేకరణ చేసి ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయం పంపడం జరిగింది. దేశ వ్యాప్తి గ సేకరించిన సంతకాల సేకరణ పత్రాలని, 14 వ తేదీ ఢిల్లీ లో రాం లీల మైదానం లో జరుగుతున్న మేఘా ర్యాలీ ద్వారా బయలు దేరి రాష్ట్రపతి ముర్ముకి అందజేసి ఎన్నికలు పారదర్శకం గ జరిగే విదంగా చూడాలని అభ్యర్థించనున్నారు. తెలంగాణ నుండి సేకరించిన 10 లక్షల పై చిలుకు పత్రాలని 10 వ తేదీ రాత్రి 12 గంటలకు గాంధీ భవన్ నుండి ట్రక్ ద్వారా పంపించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు అల్లం భాస్కర్, ప్రసన్న కుమార్, కొప్పుల ప్రవీణ్ టీపీసీసీ బాద్యులు గంప వేణుగోపాల్, అన్సారీ లు జెండా ఊపి, ట్రక్ ని ఢిల్లీ పంపించారు.

## టెన్త్ పరీక్షల షెడ్యూల్‌ను
# మార్పు చేయాలి

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**



తెలంగాణ బ్యూరో ప్రతినిగధి : 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను మార్చ్ నెల 13 నుండి ఏప్రిల్ 16 వరకు 35 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ విద్యాశాఖ ప్రకటించిందని ఈ పరీక్షల షెడ్యూల్‌ను మార్పు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. పరీక్షలు సుదీర్ఘకాలం జరపడం వలన విద్యార్థుల్లో తీవ్ర ఒత్తిడి, మానసిక అలసట, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. తక్షణమే ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, విద్యా నిపుణుల సలహాలతో శాస్త్రీయమైన పద్ధతిలో కొత్త పరీక్షల షెడ్యూల్‌ను విడుదలచేయాలని సీపీఐ(ఎం) తెలంతాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. విద్యార్థుల స్థితిగతులపై కనీస అవగాహన లేకుండా, శాస్త్రీయత లేకుండా ఒక్కో పరీక్షకు ఐదు రోజుల చొప్పున సుదీర్ఘ అసమాన గ్యాప్‌లు ఇచ్చారు. ఈ గ్యాప్ వల్ల విద్యార్థుల భవిష్యత్‌పై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ షెడ్యూల్‌ను విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నుండి పరీక్షల షెడ్యూల్‌ను మార్చాలనే డిమాండ్లు ముందుకు వస్తున్నాయి. అందువల్ల పరీక్షల ప్రస్తుత షెడ్యూల్‌ను తక్షణమే రద్దు చేసి, శాస్త్రీయ ప్రమాణాలతో కొత్త షెడ్యూల్‌ను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదని పేర్కొన్నారు.

# ఢిల్లీలో కదం తొక్కిన బీసీలు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై తీవ్ర విమర్శలు
- రోల్ మోడల్ అంటే బీసీలను మోసం చేయడమేనా అని ప్రశ్నించిన బీసీలు
- 42 శాతం బీసీలకు అమలు చేశాం" అన్నారు మరి ఆ అమలు ఎక్కడ?
- ఆ సర్వే లెక్కలు ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్లు తగ్గాయి ఎందుకు?
- కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే, 42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని ఏఐసీసీ కార్యాలయం ముట్టడి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో బీసీలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి స్థానిక ఎన్నికలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తప్పించాలని, బీసీలకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం ద్వారా ఏఐసీసీ తన నిజాయితీని రుజువు చేసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. “42 శాతం బీసీలకు ఇస్తామని రెండేళ్లు డ్రామా నడిపారు. ఇప్పుడు చేతులెత్తేయడం మోసం, దగా, నయవంచన” అని అరుణ్ అన్నారు. రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు.
బీసీల విషయంలో రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే వెంటనే రేవంత్ రెడ్డి ని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం బీసీలు పెద్ద సంఖ్యలో ఢిల్లీ లోని ఏఐసీసీ కార్యాలయానికి చేరుకుని ముట్టడి నిర్వహించారు. బీసీ డిమాండ్ల నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ముట్టడి కారణంగా అక్కడ ఉద్విగ్న పరిస్థితి నెలకొంది. బీసీ నేతలు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమే. బీసీలను కాంగ్రెస్ మోసం చేసిన దానికి బాధ్యత తప్పదు” అన్నారు.
జనవరిలో పెద్ద ఎత్తున జన సమీకరణతో 10 జనపథ్ వద్ద ముట్టడి చేస్తామని ప్రకటించారు.బీసీల డిమాండ్లు అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారానికి రావడానికి బీసీలకు అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక తొండి చెయ్యి చూపారు. హామీలు అన్నీ తుంగలో తొక్కారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖుని




చేయడం వంటిదే. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ భరతం పడతాం” అని జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, అజయ్ కుమార్, జక్కిణి సంజయ్, పద్మ, అనురాధ, వేణు మధవ్, కిషోర్ కుమార్ మరియు మహిళా నాయకులు తదితర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అఖండ2 టికెట్ల పెంపు సర్క్యులర్‌ను రద్దు చేసిన హైకోర్టు




- అఖండ2 టికెట్ల ధర పెంపుకు హైకోర్టు నో
- లంచ్ మోషన్ స్వీకరించి విచారణ జరిపిన ధర్మాసనం
- ధరల పెపంపుకు ఇచ్చిన సర్క్యులర్ రద్దు
- తదుపరి విచారణ నేటికి వాయిదా

హైదరాబాద్ : అఖండ-2 టికెట్ రేట్లు పెంచుతూ ఇచ్చిన సర్క్యులర్ను హైకోర్టు రద్దు చేసింది. ప్రీమియర్ షో సహా టికెట్ ధరల పెంపు సర్క్యులర్ను హైకోర్టు రద్దు చేసింది. ఈ క్రమంలో హోంశాఖ, 14 రీల్స్ ప్లస్కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఎఫ్డీడీసీ కార్పొరేషన్కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. అఖండ 2 టికెట్ల ధర పెంపుపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాది శ్రీనివాస్రెడ్డి పిటిషన్ను వేశారు. ఈ లంచ్ మోషన్ పిటిషన్కు అనుమతించి న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది. టికెట్ల ధరల పెంపుతో పాటు ప్రత్యేక షోల నిర్వహణపై విచారణ చేపట్టింది. జస్టిస్ ఎన్.వి. శ్రవణ్కుమార్ ఈ లంచ్ మోషన్ పిటిషన్పై విచారణ చేపట్టారు. ఇలాంటి మెమోలు ఎందుకు జారీ చేస్తున్నారని హోంశాఖ జీపీని ప్రశ్నించింది. ఇప్పటికే టికెట్ ధరల విషయంలో ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది కదానని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచుతూ మెమోలు జారీ చేయడం కోర్టు ధిక్కరణ కాదా అని అడిగింది. టికెట్ ధరల విషయంలో ఏం జరుగుతుందని హోంశాఖ జీపీని హైకోర్టు ప్రశ్నించింది. హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలని జీపిని హైకోర్టు మరోసారి ప్రశ్నించింది. ప్రతి సినిమాకు ఇదే విధంగా ధరలు పెంచుకుంటూ సర్క్యులర్ జారీ చేస్తున్నారని ఆగ్రహించింది. హైకోర్టు ఆదేశాలంటే లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హోంశాఖ స్పెషల్ సీఎస్గా కొత్త వ్యక్తి వచ్చారని కోర్టు ఆదేశాలపై పూర్తి అవగాహన లేదని జీపీ తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు అఖండ2 కోసం ఇచ్చిన సర్క్యులర్ను రద్దు చేసింది. ప్రీమియర్ షోతో పాటు టికెట్ ధరలను పెంచుతూ జారీ చేసిన జీవోను రద్దు చేసింది. ఈ క్రమంలో హోంశాఖ, 14 రీల్స్ ప్లస్, ఫిలిం టెలివిజన్ థియేటర్ డెవలప్మెంట్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. సర్క్యులర్ జారీ చేసిన హోంశాఖ : అఖండ 2 చిత్రం ప్రీమియర్ షోకు అనుమతిస్తూ బుధవారం(నిన్న) హోంశాఖ సర్క్యులర్ను జారీ చేసింది. ఈరోజు రాత్రి 8 గంటలకు ప్రీమియర్ షోకు రూ.600 టికెట్ ధరను నిర్ణయించింది. రేపటి నుంచి సింగిల్ స్క్రీన్కు రూ.50, మల్టీప్లెక్స్ థియేటర్లకు రూ.100 అదనంగా పెంచుకునేలా సర్క్యులర్ను జారీ చేసింది. ఈ టికెట్ల రేట్లు 12, 13, 14 తేదీల్లో పెంచుకునేలా సర్క్యులర్ను హోంశాఖ ఇచ్చింది. డిసెంబరు 5న అఖండ 2 సినిమా వాయిదా : టాలీవుడ్ సీనియర్ కథానాయకుడు నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 : ది తాండవం సినిమా డిసెంబర్ 5న రిలీజ్ కావల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలతో సినిమా పోస్ట్ పోన్ చేసుకుంది. ఈ విషయాన్ని 14 రీల్స్ ప్లస్ సంస్థ తన సోషల్ మీడియా అకౌంట్లో పోస్టు పెట్టింది. చివరకు ఈనెల 12న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.

# రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడిస్తాం

- ఈశ్వర చారి మరణానికి గుర్తింపు లేదా?
- ఈశ్వర చారి కుటుంబాన్ని పరామర్శించే తీరిక సీఎంకి లేదా?
- బీసీ ఉద్యమంలో ఈశ్వరచారి మరణమే చివరి మరణం కావాలి
- బీసీ రిజర్వేషన్ల కోసం బలిదానాలు వద్దు, బరిగీసి కొట్లాడుదాం
- 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించి ఈశ్వర చారికి నిజమైన నివాళులర్పిస్తాం
- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీల ఆకాంక్షలు నెరవేరాలని తమ అమూల్యమైన ప్రాణాలను తెగించిన తొలి బీసీ ఉద్యమ అమరవీరుడు సాయి ఈశ్వర చారి మరణించి ఐదు రోజులు గడిచినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలో ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం అత్యంత బాధాకరమని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. సాయి ఈశ్వర చారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నేడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి లు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మొదటిగా వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బిజెపి లు మోసం చేసినందుకే తాను ఆత్మహత్య చేసుకున్నట్లు ఈశ్వర చారి చెప్పారని, బీసీలను మోసం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సమాజం



క్షమించదని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే పార్లమెంట్ వేదికగా పోరాడాల్సిన కాంగ్రెస్ పోరాడకుండా వెనుకడుగు వేసిందనీ, బిజెపి బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా జాప్యం చేస్తూ బీసీల బలిదానాలకు కారకులయ్యారని ఆయన ఆరోపించారు. బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈశ్వర చారి మరణమే చివరి మరణం కావాలని, బీసీలు ఎవరు ఆత్మహత్యల వైపు వెళ్లకుండా అగ్రకులాల ప్రభుత్వాలపై పోరాడడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు బీసీలు బలిదానాలు చేసే రోజులు పోయాయని, బరిగీసి కొట్టడానికి సిద్ధపడాలని ఆయన కోరారు. ఈశ్వర చారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా, సొంత ఇంటిని మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల కోసం కడదాకా కొట్లాడి 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించి ఈశ్వర చారి కి నిజమైన నివాళులు అర్పిస్తామని జాజుల ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ గౌడ్ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటేపల్లి వీరస్వామి, బీసీ జెఏసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, కవుల జగన్నాథం, జిల్లాల నరసింహ, వేముల రామకృష్ణ, వారాల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గూడూరు భాస్కర్ మీరు, సంధ్యారాణి, గౌతమి, రాజ్యలక్ష్మి, శైలజ, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన బిల్లు రైతులకు వ్యతిరేకం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నారని కేటీఆర్ ఆరోపణ
- ఎలాంటి ట్రయల్స్ లేకుండా విదేశీ విత్తనాలు దేశంలోకి వచ్చే ప్రమాదం
- రైతే కేంద్రంగా, రైతు ప్రయోజనాలే పునాదిగా నూతన విత్తన బిల్లు ఉండాలి
- విత్తనాల అంశంలో రాష్ట్రాల పాత్ర లేకుండా చేస్తున్న ఈ బిల్లును అందరూ వ్యతిరేకించాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విత్తన బిల్లు డ్రాఫ్ట్‌ను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న ఈ విత్తన బిల్లు వలన రైతన్నలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఈ బిల్లును పూర్తిగా ఆపివేసి, రైతన్నలతో, రైతు సంఘాలతో, నిపుణులతో, రాజకీయ పార్టీలతో చర్చ చేసిన అనంతరం ఈ బిల్లుఅంశంపై ముందుకు పోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ బిల్లులో నకిలీ విత్తనాలను కట్టడి చేసే అంశంపై స్పష్టత లేదని, నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతన్నలకు నిర్దిష్ట సమయంలోనే నష్టపరిహారం అందించే అంశంపై గ్యారంటీ లేదని కేటీఆర్ అన్నారు. దీంతో పాటు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా విత్తనాల ధరలను నిర్ణయించే విధంగా ఈ బిల్లులో నిబంధనలు ఉన్నాయని, గతంలా విత్తనాల ధరల నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకుండా పోతుందని కేటీఆర్ అన్నారు. గురువారం నాడు నంది నగర్ నివాసంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ నుండి మాజీ కార్పొరేటర్ సాయిబాబా, సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల తయారీలో కంపెనీలను బాధ్యులను చేయకుండా, కేవలం అమ్మకదారులను బాధ్యత వహించేలా, కేవలం సప్లై చైన్‌పై నకిలీ విత్తనాల బాధ్యతను ఉంచేలా ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. మరోవైపు, నకిలీ విత్తనాలకు సంబంధించిన అంశంలో జాతీయ స్థాయిలో ఆయా కంపెనీలను బ్లాక్‌లిస్ట్ చేయడం, భారీ పెనాల్టీలు, కఠిన జైలు శిక్ష వంటి అంశాలకు ఇందులో పెద్దగా ఆస్కారం లేదని కేటీఆర్ అన్నారు. దీంతో పాటు సాంప్రదాయంగా రైతన్నలే విత్తనాలను తయారు చేసుకొని పండించుకునే వ్యవసాయ సాంప్రదాయాలు ఇప్పటికీ అనేక చోట్ల ఉన్నాయని, అయితే ఇలాంటి రైతన్నల సమూహానికి ఈ బిల్లులో ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని అన్నారు. వీటితో పాటు విదేశాల నుంచి నేరుగా ఆయా కంపెనీలు ఎలాంటి విత్తన ట్రయల్స్ లేకుండానే దేశంలో తమ విత్తనాలను అమ్ముకునే విధంగా సులభమైన నిబంధనలు ఉన్నాయని, వీటి వలన దేశీయ విత్తన భద్రత, విత్తన సార్వభౌమత్వం ప్రమాదంలో పడుతుందని కేటీఆర్ అన్నారు. ఈ అంశానికి సంబంధించి రాష్ట్రాలకు, రాష్ట్రంలోని వ్యవసాయ యూనివర్సిటీలకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండా చేశారని అన్నారు. దీంతో పాటు ఈ మొత్తం బిల్లు రాష్ట్రాల పరిధిలోని వ్యవసాయ రంగంలో కీలకమైన విత్తనాల అంశంపై కేంద్ర ఆధిపత్యానికి దారితీస్తుందని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలు సొంత చట్టాలు చేసుకుని ముందుకు పోయే అంశాన్ని బలహీనం చేస్తుందని కేటీఆర్ అన్నారు. అందుకే రైతే కేంద్రంగా ఉండే విత్తన బిల్లును రూపకల్పన చేయాల్సిన



బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఈ అంశంలో ఈజ్ ఆఫ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ కంపెనీలకు ఆధిపత్యం అప్పగించే ప్రయత్నాలను పక్కన పెట్టాలని కేటీఆర్%ౌ% తమ పార్టీ తరఫున ప్రతిపాదించిన సవరణల్లో పేర్కొన్నారు. దీతో పాటు విత్తన సార్వభౌమత్వం, దేశీయ బయోసేఫ్టీ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రాల అంశంపై కేంద్రానికి ఆధిపత్యం ఇవ్వకుండా రూపకల్పన చేయాలని ఈ బిల్లుకు సవరణలు ప్రతిపాదించారు. దీంతో పాటు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతన్నలకు ఎకరానికి పండే పంటలో గరిష్ఠ ఉత్పత్తి మేరకు నష్టపరిహారం నిర్దిష్ట సమయంలో అందేలా కఠిన నిబంధనలు ఇందులో ఉంచాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కంపెనీల ప్రయోజనాల కోసం కాకుండా రైతన్నల ప్రయోజనాలకు, వ్యవసాయ సంక్షేమ అభివృద్ధికి ఉపయోగపడేలా అత్యంత పారదర్శకంగా, కఠినమైన నిబంధనలతో కూడిన విత్తన బిల్లును తీసుకురావాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. త్వరలోనే ఈ అంశంపై మాజీ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు ఎంపీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ తరఫున ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్రానికి మరిన్ని సూచనలు ఇస్తామని కేటీఆర్ తెలియజేశారు.

# మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

- నేడు రైతుల ఖాతాల్లో జమ కానున్న రూ. 588 కోట్లు
- ఇప్పటి వరకు 2.45 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరణ పూర్తి చేసిన ప్రభుత్వం
- ప్రయోజనం పొందనున్న 55,904 మంది రైతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేటి నుండి మొక్కజొన్న కొనుగోళ్లకు సంబంధించిన మొత్తాన్ని రైతుల ఖాతాలలో జమచేసేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మొత్తం 55,904 మంది రైతులు లబ్ధి పొందనున్నారని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేనప్పటికీ, రాష్ట్రంలోని మొక్కజొన్న రైతులు నష్టపోకుండా ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వమే పంట సేకరణ చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు 2.45 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న రైతుల నుండి సేకరించబడిందని వెల్లడించారు. సేకరించిన ధాన్యానికి గాను రూ. 588 కోట్లు రేపటి నుండి రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయనున్నట్టు మంత్రి తెలిపారు. కేంద్రం సహకారం లేకున్నా, రైతులను ఆదుకోవడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని, వారికి ఎలాంటి నష్టం కలగకుండా చూడటం తమ మొదటి ప్రాధాన్యమని మంత్రి నొక్కిచెప్పారు.

నగరంలో మొక్కజొన్న కంకుల హవా

ఇప్పటికే రాజధాని హైదరాబాద్ నగరంలో మొక్కజొన్న కంకుల హవా వీస్తోంది. చల్లని వాతావరణంలో వేడివేడి నిప్పులపై కాల్చిన మొక్కజొన్నను ఆరగించడానికి నగరవాసులు అమితాసక్తి కనబరుస్తున్నారు. దీంతో కంకులకు మంచి డిమాండ్ ఏర్పడింది. హైదరాబాద్ నగరానికి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర , కర్ణాటక నుంచి కంకులు దిగుమతి అవుతున్నాయి. ప్రతి ఏడాది జూన్‌లోనే కంకులు దిగుమతి ఉండేది. ఈ సారి పంట ఆలస్యంగా రావడంతో జూలై నుంచి కంకుల సందడి నగరంలో కనిపిస్తుందని వ్యాపారులు చెబుతున్నారు.
ముఖ్యంగా ఓల్డ్ సిటీలోని దారూసలాం మార్గంలో కంకులు కుప్పలు తెప్పలుగా కనుల విందును పంచుతున్నాయి. చిరు వ్యాపారులు అక్కడ హోల్‌సేల్‌లో కొనుగోలు చేసి వాటిని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఒక్కో కంకి ధర రూ.5 ఉంది. కాగా, మార్కెట్లో ఈ కంకులు ఒక్కోటి రూ.20. దూర ప్రాంతాల నుంచి నగరానికి తీసుకురావడానికి రవాణా ఛార్జీల భారం పడుతుండటంతో ధరలు పెంచాల్సి వస్తుందని వ్యాపారులు తెలిపారు. ఇప్పటి వరకు కేవలం 20 శాతం మాత్రమే మొక్కజొన్న కంకులు వచ్చాయని ఇంకా 80 శాతం రావాల్సి ఉందని తెలిపారు. సాధారణంగా హోల్‌సేల్ మార్కెట్ తెల్లవారు జామున 5 గంటల నుంచి ఉదయం 9 వరకు ఉంటుందని చెప్పారు. ఈ మొక్కజొన్న సీజన్ ఆగస్టు చివరి వరకు ఉంటుందని, కాగా ఈ వర్షాకాలంలో మొక్కజొన్న కంకులు అధికంగా విక్రయమవుతాయని వ్యాపారులు తెలిపారు. రైతులకు, వినియోగదారులకు నష్టం లేకుండా ధరలు నిర్ణయిస్తామని హోల్‌సేల్ నిర్వాహకులు చెప్పారు. ఈ క్రమంలో సికింద్రాబాద్, అబిడ్స్, దిల్‌షుక్‌నగర్, ఉప్పల్, కూకట్‌పల్లి, బేగంపేట్ రద్దీ ప్రాంతాల్లోని మార్కెట్‌లో మొక్కజొన్న కంకుల సందడి అధికంగా ఉంది. కొంతమంది ఉడికించుకుని ఆరగిస్తుంటే.. ఇంకొందరూ కాల్చుకొని, మరికొందరు గారెలు ఇలా ఏదో ఒక రుచికరమైన ఆహార పదార్థాన్ని తయారు చేసుకుంటూ ఆరగిస్తుండటం విశేషం.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

**నేడు సిట్ ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలి : సుప్రీంకోర్టు ఆదేశం**



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. ‘కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు’ అని ప్రభాకర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా చెప్పారు. అభిప్రాయం చెప్పడానికి సమయం ఇవ్వాలని కోరడంతో న్యాయమూర్తి తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.

## త్వరలో టిజిఎస్ఈబి, ఎస్సెస్సీ,
# ఇంటర్ బోర్డుల విలీనం

- విజన్ 2047 డాక్యుమెంట్‌లో పొందు పర్చిన ప్రభుత్వం
- స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః టిజిఎస్ఈబి, ఎస్ఎస్సీ, ఇంటర్ బోర్డులు విలీనం కానున్నాయి! తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్ లో పొందు పర్చిన ప్రభుత్వం ఈ అంశాన్ని పొందుపర్చింది. సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ ఇంటర్మీడియట్ బోర్డులను కలిపి, తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు చేయనుంది. గ్రేడ్స్ 1 నుంచి 12 వరకు అన్ని తరగతులను పర్యవేక్షించే ఒకే సంస్థగా తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు .. ఈ బోర్డు ద్వారా అప్పర్ ప్రైమరీ, సెకండరీ, హైయర్ సెకండరీ స్థాయుల్లో పాఠ్య ప్రణాళిక మదింపు లో సమగ్రత ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ముఖ్యంగా గ్రేడ్ 10, 12 వద్ద ఉండే కీలకమైన పరీక్షలు (పబ్లిక్ ఎగ్జామినేషన్స్), సర్టిఫికేషన్ ప్రక్రియలను నిర్వహించి, పర్యవేక్షిస్తుంది. తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ ప్రకారం.. పాఠశాలల్లో విద్య నాణ్యత, ప్రమాణాలు, గుర్తింపు ప్రక్రియలను పర్యవేక్షించడానికి ఒక స్వతంత్ర సంస్థగా తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ పనిచేస్తుంది. ఇది ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటికీ వర్తిస్తుంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన స్కూల్ క్వాలిటీ %ఆ% అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ ఫ్రేమ్‌వర్క్ కు అనుగుణంగా ఒక రాష్ట్ర స్థాయి ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి అమలు చేస్తుంది. పాఠశాల నాణ్యత , లెర్నింగ్ స్టాండర్డ్స్ ను ప్రమాణాలకు మ్యాప్ చేయడం ద్వారా ఈక్విటీ , లెర్నింగ్ ఫలితాలు, బోధనా సమయం, పరిపాలన భద్రత మరియు పాఠశాల ప్రక్రియలను పర్యవేక్షిస్తుంది. అనుసంధానించి, అన్ని పాఠశాలలకు పోల్చదగిన కీలక పనితీరు సూచికలను కలిగి ఉన్న స్కూల్ రిపోర్ట్ కార్డులను ప్రచురిస్తుంది. రాష్ట్రంలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు/హాస్టల్ వ్యవస్థలకు , ప్రైవేట్ రెసిడెన్షియల్ స్కూల్స్) ప్రమాణాలను సెట్ చేసి, వాటిని పర్యవేక్షిస్తుంది. ఇందులో బోర్డింగ్, భద్రత, స్టాఫ్-విద్యార్థి నిష్పత్తి మరియు కౌన్సెలింగ్ వంటి అంశాలు ఉంటాయి.పాఠశాలల గుర్తింపు, పునరుద్ధరణ, అక్రిడిటేషన్ సైకిల్స్ కోసం సింగిల్-విండో డిజిటల్ పోర్టల్‌ను అమలు చేస్తుంది. ఇది స్వీయ-మదింపు, జియో-ట్యాగ్ చేయబడిన ఆధారాలు, రిస్క్-ఆధారిత తనిఖీల ఆధారంగా పనిచేస్తుంది. పిల్లల డేటా రక్షణకు సంబంధించిన నిబంధనలు, కంటెంట్ నాణ్యత ప్రమాణాలు, భద్రతా మార్గదర్శకాలు, గోప్యతా నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను లో భాగంగా పర్యవేక్షిస్తుంది.

### తెలుగు రాష్ట్రాలపై

# మంచుదుప్పటి

## ఉత్తర భారతావని నుండి వీస్తున్న శీతల గాలులే కారణం
## ఇరు రాష్ట్రాలు చలితోవణుకుతున్న వైనం
## ప్రకృతి అందాలు కొత్తపుంతలై కనిపిస్తున్న వేళ



**తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పూర్తిగా పడిపోయాయి... గడ్డకట్టే స్థాయిలో చలిగాలులు కొనసాగుతున్నాయి. సాధారణంగా డిసెంబర్ చివర్లో, జనవరి ఆరంభంలో ఈస్థాయి చలి ఉంటుంది. కానీ డిసెంబర్ ఆరంభంలోనే ఇలా చలి గజగజా వణికిస్తుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఇంకెలా ఉంటుందో అనే ఆందోళన ప్రజల్లో ఉంది. ఇలా అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోడానికి... చలి తీవ్రత పెరగడానికి ఉత్తర భారతదేశం నుండి వీస్తున్న శీతల గాలులే కారణమని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి.  కొన్ని జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కు సైతం పడిపోయాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేందుకు గజగజ వణుకుతున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే....**

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతోంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావాలంటే వణికిపోతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా కనిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు ఏజెన్సీ చలి గుప్పిట్లో చిక్కుకుంది. మూడు రోజులుగా ఈ ప్రాంతంలో చలి మరింత పెరిగింది. బుధవారం పాడేరు మండలంలోని సంగోడి గ్రామ పరిసరాల్లో ఓ రైతు పొలంలో పేర్చిన టార్పాలిన్‌పై మంచుగడ్డలు కనిపించాయి. ఉదయం 10 గంటల వరకు పొగమంచు కప్పుకునే ఉంటుంది. పొగమంచు కారణంగా కొన్ని కోట్ల రోడ్డు ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. చాలా చోట్ల ఉదయం 10 గంటల వరకు సూర్యుడు కనిపించడం లేదు. ప్రకాశం జిల్లా, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో ఇవాళ, రేపు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. పాడేరు 12, అరకులోయలో 12 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొసాగే పరిస్థితి ఉన్నట్లు కనిపిస్తోంది. అటవీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న జిల్లాలో ప్రజల బాధలు వర్ణణాతీతంగా మారాయి. చలి మంటలు వేసుకుని కాచుకుంటున్నారు.

**హిమాలయాల నుండి చలిగాలులు**

హిమాలయాల నుండి వచ్చే గాలులు కారణంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుంటాయి... కొన్నిచోట్ల మంచు కురిసే స్థాయిలో చలిగాలులు వీస్తాయి. ఇక్కడి నుండి గాలులు దక్షిణాదివైపు ప్రయాణిస్తాయి. ఈ చలిగాలులకు తోడు పొడి వాతావరణం, మేఘాలు లేకపోవడంవల్ల భూమి నుండి వేడి త్వరగా బయటకు వెళ్లిపోతుంది. అందుకే తెటలుగు రాష్ట్రాల్లో చలి ఎక్కువగా ఉంటుంది%ౌ% మరీముఖ్యంగా రాత్రులు, ఉదయం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి చలితీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తే మన్యం జిల్లాలైన విశాఖపట్నం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో చలితీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా అరకు ప్రాంతంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. రాయలసీమ జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదవుతుంటాయి. కొండలు, అటవీ ప్రాంతాలు, పల్లెటూళ్లలో పొగమంచు, చలిగాలులు ఎక్కువగా ఉంటాయి.

**తెరలు తెరలుగా పొగ మంచు :**

కడప జిల్లా మైదుకూరు ప్రాంతంలో పొగమంచు అలుముకుంది. రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతుండటంతో పొగమంచు ప్రభావం కొనసాగుతోంది. విశాఖపట్నం లంబసింగిని తలపించేలా ప్రకృతి కనిపిస్తోంది. పొగ మంచు తెల్ల తెరలుగా కదులుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వెలుతురు మధ్యనే రహదారులపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

**వాతావరణ శాఖ అంచనాలు :**

మధ్య, వాయువ్య భారత్‌తో పాటు ద్వీపకల్ప ప్రాంతాల్లో శీతాకాలంలో సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉంటాయని భారత వాతావరణ శాఖ  అంచనా వేసింది. మూడు నెలల శీతాకాలం సమయంలో పశ్చిమ హిమాలయ ప్రాంతం, హిమాలయాల పర్వత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, తూర్పు, పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ  డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా, పంజాబ్ సహా మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో 4-5రోజుల పాటు ఎక్కువగా చలిగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఈ సీజన్‌లో దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం నుంచి సాధారణం కంటే తక్కువగా ఉంటాయని ఆయన అన్నారు.

ఇక విశాఖ మన్యంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపీ దిగజారుతున్నాయి. దట్టమైన మంచు ఈ ప్రాంతాన్ని కమ్ముకుని చలి తన ప్రతాపాన్ని చూపిస్తోంది. చలి ప్రభావం ఉష్ణోగ్రతలపై గణనీయంగా చూపిస్తుండడంతో గత కొద్ది రోజుల నుంచి ఈ ప్రాంతంలో స్వల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పాడేరులో గత వారం రోజులుగా 12 నుంచి 14 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా బుధవారం నాటికి ఇది మరింత తగ్గుముఖం పట్టి 8 నుంచి 10 డిగ్రీలు నమోదైంది. పాడేరుకు సమీపాన ఉన్న మినుములూరు, మోదకొండమ్మ అమ్మవారి పాదాల ప్రాంతాలలో ఉష్ణోగ్రత 6 డిగ్రీలకు పడిపోయింది.

దీంతో ఈ ప్రాంత వాసులు చలితో గజగజలాడుతున్నారు. ఏజెన్సీ అంతటా దట్టమైన మంచు అలుముకుని ఉండడంతో ఉదయం పది గంటల వరకు సూర్యుడు దర్శనం కావడం లేదు. ఉదయం పది గంటల తరువాత సూర్యుడు కనిపించినప్పటికీ చలి ప్రభావం ఏమాత్రం తగ్గడం లేదు. ఉదయం పదకొండు నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ వేడిమి ఉన్నప్పటికీ నీడ ప్రదేశాలలో ఉండాలంటేనే చలి వణికిస్తోంది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి సూర్యుడు తగ్గుముఖం పడుతుండడంతో చలి ప్రారంభమై క్రమేణా విజృంభిస్తోంది. రాత్రి ఎనిమిది గంటల సమయానికి చలి ఉగ్రరూపం దాల్చుతుండడంతో రోడ్లమీద ఉండాలంటేనే జనం బెంబేలెత్తుతున్నారు. అర్థరాత్రి సమయానికి కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతల మధ్యాహ్న వేళల్లో కూడా పడిపోతుండడం విశేషం. మరోవైపు గెడ్డలు, వాగుల గుండా ప్రవహించే నీరు కొన్ని చోట్ల గడ్డలు కట్టి ఐస్ ముక్కల మాదిరిగా మారుతుండటం విశేషంగా చెప్పాలి. జి.మాడుగుల మండలం పిన్న లువ్వాసింగి గ్రామంలో ప్రవహిస్తున్న గెడ్డలో బుధవారం ఉదయానికి నీరు గడ్డ కట్టి ఐస్ ముక్కలు ఆ ప్రాంత వాసులకు దర్శనమిచ్చాయి.

దీంతో మన్యంలో చలి ప్రభావం ఏ స్థాయిలో ఉందో అర్థవౌతుందని, ఇటువంటి పరిస్థితి గతంలో ఎన్నడూ చూడలేదని గిరిజనులు చెబుతున్నారు. ఇకపోతే ఇళ్లలో వాడుకునేందుకు ఉంచుకునే నీరు కూడా ఐస్ మాదిరిగా మారిపోతుండడంతో ఈ నీటిని తాగేందుకు వినియోగించడం కష్టతరవౌతుంది. చలి ప్రభావంతో వృద్ధులు, చిన్నారులు అనేక ఇక్కట్లను ఎదుర్కొనాల్సి వస్తోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకే స్కూల్ బ్యాగ్‌లను చేతబట్టి బడికి వెళ్లాల్సి వస్తుండడంతో ఆ సమయంలో విపరీతంగా ఉంటున్న చలికి నానా అవస్థలను ఎదుర్కొంటున్నారు. మన్యాన్ని గజగజ వణికిస్తున్న చలి పులి మరో నెల రోజుల పాటు ఇదే మాదిరిగా కొనసాగే అవకాశం ఉందని, సంక్రాతి తరువాతనే చలి ప్రభావం తగ్గుముఖం పట్టగలదని అంటున్నారు. దీంతో మరికొన్ని రోజుల పాటు మన్యవాసులకు చలి ఇబ్బందులు తప్పవనే చెప్పాలి.

**వణుకుతున్న తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలు..**

రాష్ట్రంలో అటవీ ప్రాంతం ఎక్కువున్న ఏజెన్సీ ఏరియాల్లో చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. తెలంగాణా కాశ్మీర్ గా పేరుగాంచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై చలి పులి పంజా విసురుతోంది. రోజురోజుకు పగటి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. వేకువ జామున పొగమంచు ప్రభావం చూపుతోంది. సాయంత్రమైందంటే చలి తీవ్ర ప్రభావం చూపుతోంది. సాయంత్రం ఆరు గంటలకే చీకటి పడిపోయి చలి తీవ్రత అధికంగా ఉండటంతో బయట జనసంచారం కూడా తగ్గిపోతోంది. వచ్చే మూడు రోజులు చలి తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ పేర్కొనడం, అధిక చలి ప్రభావం చూపే జిల్లాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరు కూడా ఉండటంతో ఇక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజులుగా జిల్లాలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్కసారిగా చలి తీవ్రత పెరిగిపోవడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు వణికిపోతున్నారు.

ఆదిలాబాద్ జిల్లా అర్లిటీలో 6.3 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా ఝురాసంగంలో 6.4, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటలో 6.9 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది. రంగారెడ్డి జిల్లా మంగళపల్లి (ఇబ్రహీంపట్నం)లో 7.6 డిగ్రీలు, కామారెడ్డి జిల్లా బీబీపేటలో 7.9, మెదక్ జిల్లా ఎల్దుర్తిలో 8.1, సిద్దిపేట జిల్లా పోతారెడ్డిపేటలో 8.2, నిర్మల్ జిల్లా పెంబిలో 8.3, నిజామాబాద్ జిల్లా కోటగిరిలో 8.4, మహబూబ్‌నగర్ జిల్లా సల్కార్‌పేటలో 8.6, రాజన్నసిరిసిల్ల జిల్లా మానాలలో 8.7, నారాయణపేట జిల్లా కోస్గిలో 8.9, జగిత్యాల జిల్లా మన్నెగూడెంలో 9.1, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముత్తారంలో 9.3, మంచిర్యాల జిల్లా దేవులవాడలో 9.5, పెద్దపల్లి జిల్లా ములకలపల్లిలో 9.5, నాగర్‌కర్నూల్ జిల్లా తోటపల్లిలో 9.6, కరీంనగర్ జిల్లా వెదురుగట్టులో 9.8, ములుగు జిల్లా మేడారంలో 9.9 డిగ్రీల మేర నైట్ టెంపరేచర్లు రికార్డయ్యాయి.  హైదరాబాద్ నగరంలోకూడా సాయంత్రం నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకూ చలిగాలుల తీవ్రత తగ్గడం లేదు.

**బి.వి.రమణ - 94407 40015**

## అనారోగ్యంతో ఆసుపత్రి చుట్టూ..



అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రామాలలోనూ చలి తీవ్రత అధికంగా ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రత కారణంగా కొంత మంది ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. ఉదయం పొగ మంచు కమ్ముకోవడంతో పట్టణ వాసులు ఉదయం నడక సమయంలో ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా చలి తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు చలి మంటలు వేసుకొని కాగుతున్నారు. ప్రధానంగా వాతావరణం ఒక్కసారిగా మారడంతో జ్వరాలు, ఒళ్లునొప్పులు, దగ్గు వంటి వాటితో ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రాంతాల్లో ఇలాగే చాలా మంది అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. మరొకవైపు ఏజెన్సీ ప్రాంతంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్న తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పది డిగ్రీల ఉష్ణోగ్రత నమోయిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రానున్న కాలంలో సింగిల్ డిజిట్ కు పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం వేళ పొగమంచు కూడా ఉంది. ప్రజలు ముఖ్యంగా దీర్ఘకాలిక రోగులు, ఆస్మా రోగులు, వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ప్రకృతి ప్రేమికులకు భూతల స్వర్గంగా పాడేరు



బుధవారం ఉదయం అరకులోయలో 4.4 డిగ్రీలు, దుంబ్రిగుడ- 4.7, జి.మాడుగుల- 4.8, ముంచంగిపుట్టు- 5, పాడేరు-5.2, హుకుంపేట-5.6, చింతపల్లి-6.2, పెదబయలులో 6.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు కనువిందు చేసే ప్రకృతి పర్యాటకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తోంది. ప్రకృతి ప్రేమికులకు పాడేరు ఇప్పుడు భూతల స్వర్గంగా మారింది.



## కనువిందు చేసే ప్రకృతి అందాలు

రాష్ట్రంలోని ఏడెన్సీ పరిసర ప్రాంతాలన్నింటినీ మంచు కప్పేసింది. పచ్చని చెట్లు సహా ఆకాశమంతా పొగ మంచులో చూపరులను ఆకట్టుకుంది. ఉదయం పది గంటలైనా మంచు వీడలేదు. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోవడంతో ఏజెన్సీ అంతా మంచు దుప్పటి కప్పుకున్నట్లుగా మారింది. ఒకవైపు ఎముకలు కొరికే చలి భయపెడుతుంటే, మరోవైపు కనువిందు చేసే ప్రకృతి అందాలు పర్యాటకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తున్నాయి. ఇటువంటి అద్భుతమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి పర్యాటకులు ఆసక్తి చూపిస్తున్నారు. ఉదయం వేళ ఈ మంచు అందాలు ప్రకృతి ప్రేమికులకు మంచి అనుభూతిని ఇస్తున్నాయి



# స్పోర్ట్స్

# బాక్సింగ్‌లో మీనాక్షికి స్వర్ణం



'ఒక అమ్మాయి బాక్సింగ్ రింగ్లో ఏం చేస్తుంది?', 'మీ అమ్మాయి ముక్కు పగలగొట్టుకోవడం మీకు ఇష్టమేనా?', 'వక్రీకరించిన ముఖంతో ఆమెను ఎవరు పెళ్లి చేసుకుంటారు?'. పొరుగువారు, బంధువుల నుండి వచ్చిన ఈ ప్రశ్నలు మీనాక్షిని సంవత్సరాల తరబడి వెంటాడాయి, కానీ ఆ వెక్కిరింపులకు కుంగిపోకుండా, ఆమె తన కలలను వెంబడించడంలో మరింత దృఢ నిశ్చయంతో ముందుకు సాగింది.హర్యానాలోని రోహ్తక్ జిల్లాకు చెందిన 24 ఏళ్ల బాక్సర్ మీనాక్షి హుడా, 2025 లివర్పూల్ ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో బంగారు పతకం సాధించింది. అయితే, రింగ్లో ప్రత్యర్థితో పోరాటం కంటే, ఆమె చుట్టూ ఉన్న పరిస్థితులతో పోరాటమే ఎప్పుడూ చాలా కఠినంగా ఉండేది."నా పెళ్లి తర్వాత, నేను ఇంటి పనులు చూసుకుంటూ, పశువులను పెంచుతూ, కుటుంబాన్ని పోషించడానికి పాలు అమ్మేదాన్ని. నా పెద్ద కూతుళ్లకు పెళ్లిళ్లు చేశాను, కానీ చిన్నప్పటి నుంచీ క్రీడలంటే ఇష్టపడే నా చిన్న కూతురు మీనాక్షి కోసం నాకు ఒక ప్రత్యేకమైన కల ఉండేది. ఆమెకున్న ఆ ఆసక్తిని చూసి, ఆమె క్రీడల్లో రాణించాలని కోరుకున్నాను మరియు ఎల్లప్పుడూ ఆమెను ప్రోత్సహించాను. మొదట్లో ఆమె హ్యాండ్బాల్ ఆడేది, కానీ బాక్సింగ్లో ప్రయత్నించిన తర్వాత, బాక్సర్గా మారాలని నిర్ణయించుకుంది," అని మీనాక్షి తల్లి సునీతా దేవి చెప్పారు."అయితే, మా లాంటి కుటుంబం నుండి బాక్సర్గా ఉండటానికి ఒక మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఆమె ఆడటం ప్రారంభించినప్పటి నుండి, మా పొరుగువారి వెక్కిరింపులతో మేము కుంగిపోయాము. సాధారణంగా అబ్బాయిల కోసం ఉద్దేశించిన బాక్సింగ్ లాంటి క్రీడను ఆడటానికి నా కూతురిని ఎందుకు బయటకు పంపిస్తున్నానని వారు అడిగేవారు. ఆమె ముక్కు పగిలిపోతుందని, అందం కోల్పోతే పెళ్లి కావడం కష్టమవుతుందని వారు నాతో చెప్పారు. కానీ నేను వాటన్నింటినీ పట్టించుకోకుండా ఆమెను ఛాంపియన్షిప్లకు పంపుతూనే ఉన్నాను. అలాగే, ఆమె పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఆమెకు మద్దతు ఇచ్చారు," అని సునీత తెలిపారు. రూర్కీ గ్రామానికి చెందిన మీనాక్షి తండ్రి కృష్ణ హుడా, గత 30 సంవత్సరాలుగా అద్దె ఆటో-రిక్షా నడుపుతున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో, ఇంటిని నడపడానికి సహాయపడటానికి మరియు మీనాక్షి తన కలలను కొనసాగించేలా చూడటానికి సునీత గేదెలను పెంచి, పరిసర ప్రాంతాల్లో పాలు అమ్మడం ప్రారంభించింది.మొదట్లో, సామాజిక ఒత్తిడి కారణంగా కృష్ణ తన కూతురి బాక్సింగ్ ఆశయాలను వ్యతిరేకించాడు మరియు ఆమెను ప్రాక్టీస్కు పంపడానికి అభ్యంతరం చెప్పాడు. దాంతో, అతను పనికి వెళ్ళినప్పుడు, సునీత ఆమెను స్టేడియానికి పంపేది. కృష్ణకు ఈ విషయం తెలిసి కోపగించుకునే వరకు ఇది నాలుగు నెలల పాటు కొనసాగింది. చివరికి, మీనాక్షి కోచ్ విజయ్ హుడా వచ్చి ఆమె సామర్థ్యాల గురించి అతనికి నచ్చజెప్పడంతో కృష్ణ అంగీకరించాడు."మీనాక్షి తన మొదటి పతకాన్ని గెలుచుకున్నప్పుడు, ప్రజల వైఖరి మారడం ప్రారంభమైంది. ఆ తర్వాత, ఆమె తండ్రి కూడా ఆమెకు పూర్తిగా మద్దతు ఇవ్వడం మొదలుపెట్టారు," అని సునీత చెప్పింది.తన కుమార్తె ప్రదర్శనతో ఆనందంతో పొంగిపోతున్న కృష్ణ ఈటీవీ భారత్తో మాట్లాడుతూ, "మీనాక్షి పోటీలలో పతకాలు గెలుస్తూ ఉండటంతో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఆమె ప్రదర్శన పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము," అని అన్నారు.మీనాక్షి మొదటిసారిగా 2013లో ప్రాక్టీస్ కోసం బాక్సింగ్ రింగ్లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు, ఆమె 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో 48 కేజీల విభాగంలో కజకిస్తాన్కు చెందిన ఒలింపిక్ పతక విజేత నజీమ్ కైజబేను 5-0 స్కోరుతో ఓడించి స్వర్ణం గెలుచుకుని, భారతదేశానికి చారిత్రాత్మక విజయాన్ని అందించింది.గతంలో, ఆమె 2017లో జూనియర్ జాతీయ పోటీలో స్వర్ణ పతకం, 2019లో జాతీయ పోటీలో స్వర్ణ పతకం, 2021లో సీనియర్ జాతీయ పోటీలో రజత పతకం, మరియు 2024లో బ్రిక్స్ మరియు ఎలోర్డా కప్లలో స్వర్ణ పతకాలు గెలుచుకుంది.2022లో, ఆమె ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్లో ఉద్యోగం సంపాదించి, తన తండ్రి కోసం ఒక సెకండ్ హ్యాండ్ ఆటో-రిక్షాను కొనుగోలు చేసింది.బుధవారం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, 2025 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో భారతదేశం తరపున పతకాలు గెలుచుకున్న మీనాక్షి మరియు మరో ముగ్గురు మహిళా బాక్సర్లు జాస్మిన్ లంబోరియా, పూజా రాణి బోహ్రా, మరియు నూపుర్ షెయోరాన్లను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం కోసం బాక్సర్లను న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్కు ఆహ్వానించారు. రాష్ట్రపతి ముర్ము బాక్సింగ్ భంగిమను అనుకరిస్తూ బాక్సర్లతో కలిసి ఫోటోకు ఫోజు ఇచ్చారు. ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ సెప్టెంబర్ 4 నుండి 14 వరకు ఇంగ్లాండ్లోని లివర్పూల్లో జరిగింది.

# రెండో టి20 సఫారీలదే



భారత టీ20 జట్టు ఓపెనర్గా శుబ్మన్ గిల్ మరోసారి విఫలమయ్యాడు. సౌతాఫ్రికాతో రెండో టీ20లో గోల్డెన్ డకౌట్గా వెనుదిరిగాడు. దీంతో గిల్తో పాటు టీమిండియా యాజమాన్యంపై మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంజూకు ఓపెనర్గా మొండిచేయి ఆసియా కప్-2025 టీ20 టోర్నీతో భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్గా అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్లో రీఎంట్రీ ఇచ్చాడు గిల్ . దీంతో అభిషేక్ శర్మ కు విజయవంతమైన ఓపెనింగ్ జోడీగా కొనసాగుతున్న సంజూ శాంసన్ ను మేనేజ్మెంట్ పక్కనపెట్టింది. వరుస మ్యాచ్లలో గిల్ విఫలమవుతున్నా.. భవిష్య కెప్టెన్ అనే ఒక్క కారణంతో అతడిని కొనసాగిస్తోంది.

ఈసారి గోల్డెన్ డక్ : తాజాగా స్వదేశంలో టీ20 సిరీస్లోనూ సంజూకు ఓపెనర్గా మొండిచేయి చూపి.. యథావిధిగా గిల్కు పెద్దపీట వేసింది. అయితే, కటక్ వేదికగా తొలి టీ20లో రెండు బంతులు ఎదుర్కొని నాలుగు పరుగులకే నిష్క్రమించిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. తాజాగా గురువారం నాటి మ్యాచ్లో ముల్లన్పూర్లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు.

వరుసగా వైఫల్యాలు : సఫారీలు విధించిన 214 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో తొలి ఓవర్లోనే గిల్ మొదటి వికెట్గా వెనుదిరిగాడు. లుంగి ఎంగిడి బౌలింగ్లో ఐదో బంతికి రీజా హెండ్రిక్స్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఇక టీమిండియా తరఫున గత ఇరవై ఇన్నింగ్స్లో గిల్ సాధించిన స్కోర్లు వరుసగా.. 20(9), 10(7), 5(8), 47(28), 29(19), 4(3), 12(10), 37లి(20), 5(10), 15(12), 46(40), 29(16), 4(2), 0(1).

ఈ స్థాయిలో గిల్ విఫలమవుతున్నా.. హెడ్కోచ్ గౌతం గంభీర్, మేనేజ్మెంట్ మాత్రం అతడికి వరుస అవకాశాలు ఇవ్వడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఓపెనర్గా గిల్ను ఆడించేందుకు సంజూను బలిచేయడాన్ని మాజీ క్రికెటర్లు సైతం ప్రశ్నిస్తున్నారు.

సంజూను ఎందుకు బలి చేస్తున్నారు?

టెస్టు, వన్డే జట్ల కెప్టెన్గా, బ్యాటర్గా మెరుగ్గా ఆడుతున్న గిల్ను రెండు ఫార్మాట్లకే పరిమితం చేయాలని.. టీ20లలో సంజూకు అవకాశం ఇవ్వాలని సూచిస్తున్నారు. టీ20 ప్రపంచకప్-2026 నాటికి తప్పు సరిదిద్దుకోకపోతే భారీ మూల్యమే చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. మరోవైపు.. గిల్ కోసం సంజూను ఎందుకు బలి చేస్తున్నారని అతడి అభిమానులు మండిపడుతున్నారు.

# భారత్‌లో మెస్సీ 'గోట్ టూర్'

## రేపటి నుండి పర్యటన ప్రారంభం




లియోనెల్ మెస్సీ త్వరలో మూడు రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు మరియు దేశంలోని నాలుగు నగరాల్లో పర్యటిస్తారు. తన 'గోట్ టూర్'లో భాగంగా, ఈ అర్జెంటీనా ఫుట్బాల్ క్రీడాకారుడు డిసెంబర్ 13, 14 మరియు 15 తేదీలలో బిజీ షెడ్యూల్లో పర్యటించనున్నారు. ఇటీవల ఇంటర్ మయామితో %మీూ% కప్ను గెలుచుకున్న ఈ దిగ్గజ ఫుట్బాల్ క్రీడాకారుడు తన పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరియు పలువురు ప్రముఖులను, ముఖ్యమంత్రులను కలవనున్నారు.ఈ కార్యక్రమంలో మెస్సీ బార్సిలోనా సహచరుడు మరియు ఉరుగ్వే స్ట్రైకర్ లూయిస్ సువారెజ్, అలాగే ఫిఫా ప్రపంచ కప్ విజేత రోడ్రిగో డి పాల్ కూడా పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన టిక్కెట్లు డిస్ట్రిక్ట్ యాప్లో అందుబాటులో ఉంటాయి. చాలా నగరాల్లో టిక్కెట్ల ధర సుమారు రూ. 4500. ముంబై లెగ్లో మాత్రమే టిక్కెట్ల ధర రూ. 8,250గా ఉంటుంది. మెస్సీ మయామి నుండి బయలుదేరి, జెట్ ల్యాగ్ను అధిగమించడానికి దుబాయ్లో కొద్దిసేపు ఆగి, ఆ తర్వాత తెల్లవారుజామున 1:30 గంటలకు కోల్కతాలో భారతదేశానికి చేరుకుంటారు. హైదరాబాద్లో, అతను రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో 7%జ%7 ఫుట్బాల్ మ్యాచ్ ఆడతారు. ఈ మ్యాచ్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారు.ఆ తర్వాత అతను స్వచ్ఛంద సంస్థల కోసం నిధులు సేకరించడానికి ముంబైకి వెళ్లి ఒక ఫ్యాషన్ షోలో పాల్గొంటారు. ముంబై లెగ్లో లూయిస్ సువారెజ్తో సహా ఒక స్పానిష్ సంగీత కార్యక్రమం కూడా ఉంటుంది. లియోనెల్ మెస్సీ డిసెంబర్ 13 నుండి భారతదేశంలో పర్యటించనున్నారు మరియు అతను మొదట హైదరాబాద్ను సందర్శిస్తారు. అభిమానులకు ఈ అర్జెంటీనా సూపర్స్టార్తో ఫోటో తీసుకునే అవకాశం లభిస్తుంది. అయితే, దాని ధర చాలా ఎక్కువగా ఉంది. లియోనెల్ మెస్సీతో ఒకే ఫోటో కోసం అభిమానులు రూ. 10 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. 'ది గోట్ టూర్' ఆర్గనైజింగ్ కమిటీ (హైదరాబాద్) సలహాదారు పార్వతి రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన చేశారు.ఫోటోలు తీసుకోవడానికి కేవలం 100 మందికి మాత్రమే అనుమతి ఫలక్నుమా ప్యాలెస్లో జరిగే 'మీట్ అండ్ గ్రీట్ విత్ మెస్సీ' కార్యక్రమంలో ఫుట్బాల్ అభిమానులు మెస్సీని కలవవచ్చని పార్వతి రెడ్డి తెలిపారు. ఫుట్బాల్ సూపర్స్టార్తో ప్రతి ఫోటోకు 9.95 లక్షలు (ప్లస్ జీఎస్టీ) ఖర్చవుతుందని కూడా ఆమె వెల్లడించారు. టిక్కెట్లు డిస్ట్రిక్ట్ యాప్లో అందుబాటులో ఉన్నాయి మరియు కేవలం 100 మంది మాత్రమే ఫోటోలు తీసుకోగలరు. 20 నిమిషాల ఫుట్బాల్ మ్యాచ్ శనివారం సాయంత్రం 4 గంటలకు మెస్సీ హైదరాబాద్ నగరానికి చేరుకుంటారని పార్వతి రెడ్డి తెలిపారు. అతను సాయంత్రం 7 గంటలకు ఉప్పల్ స్టేడియానికి చేరుకుంటారు, మరియు మెస్సీతో పాటు రోడ్రిగో డి పాల్ (అర్జెంటీనా), లూయిస్ సువారెజ్ (ఉరుగ్వే) కూడా స్టేడియంలో సందడి చేయనున్నారు. దీనిలో భాగంగా అపర్ణ మెస్సీ ఆల్ స్టార్స్ జట్టు సింగరేణి ఆర్ఆర్-9 జట్టుతో 20 నిమిషాల ఫుట్బాల్ మ్యాచ్ ఆడనుంది.ఈ మ్యాచ్లో 15 మంది పిల్లలు పాల్గొంటారని, వారిలో ఐదుగురు శిక్షణ పొందిన వారని, మిగిలిన 10 మంది ప్రతిభ ఉన్నప్పటికీ శిక్షణ పొందని పేద పిల్లలని ఆమె తెలిపారు. మెస్సీని సన్మానించనున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మ్యాచ్ చివరి ఐదు నిమిషాల పాటు మైదానంలో ఉంటారు. ఆ తర్వాత, ఒక ఫుట్బాల్ క్లినిక్ నిర్వహించబడుతుంది, ఇందులో యూనిసెఫ్ బ్రాండ్ అంబాసిడర్ మెస్సీ పిల్లలకు ఫుట్బాల్ ఆడటంపై చిట్కాలు ఇస్తారు. మెస్సీ విజేతలకు బహుమతులు అందజేస్తారు. అనంతరం రేవంత్ రెడ్డి మెస్సీని సన్మానిస్తారు. మెస్సీ గంటసేపు ఉప్పల్ స్టేడియంలో ఉంటారని, హైదరాబాద్లో రాత్రి బస చేసి ఆదివారం ఉదయం ముంబైకి బయలుదేరతారని ఆమె తెలిపారు.సంగీత కచేరీ ఏర్పాటు అన్ని రకాల టిక్కెట్లు డిస్ట్రిక్ట్ యాప్లో అందుబాటులో ఉన్నాయని పార్వతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రికెటర్లను ఆహ్వానించలేదని, ఈ కార్యక్రమం స్టేడియంలో 3 గంటల పాటు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా సంగీత కచేరీని ఏర్పాటు చేసినట్లు పార్వతి రెడ్డి వెల్లడించారు.భారతదేశంలో మెస్సీ 'గోట్ టూర్' మెస్సీ హైదరాబాద్, కోల్కతా, ముంబై మరియు ఢిల్లీలలో పర్యటించనున్నారు మరియు చాలా నగరాల్లో దీనికి సంబంధించిన టిక్కెట్ల ధర సుమారు 4500 రూపాయల నుండి ప్రారంభమవుతుంది. ముంబై పర్యటనకు మాత్రమే ఇది మినహాయింపు, అక్కడ ధర రూ. 8,250 నుండి ప్రారంభమవుతుంది.

# 2026 టి20 వరల్డ్ కప్ టికెట్



క్రికెట్ అభిమానులకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) శుభవార్త చెప్పింది. 2026లో జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్కు సంబంధించిన టికెట్ల అమ్మకాలను ఈరోజు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. భారత కాలమానం ప్రకారం, ఈ రోజు (డిసెంబరు 11) సాయంత్రం 6:45 గంటల నుంచి వెబ్సైట్లో టికెట్లు అందుబాటులో ఉంటాయి. భారత్లో కొన్ని వేదికల్లో టికెట్ ధరలు కేవలం రూ.100 నుంచి ప్రారంభం కానుండటం విశేషం.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ పదో ఎడిషన్ మెగా టోర్నీ, 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. మొత్తం 20 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో 55 మ్యాచ్లు ఉంటాయి. అహ్మదాబాద్, చెన్నై, ఢిల్లీ, ముంబై, కోల్కతాతో పాటు శ్రీలంకలోని కొలంబో (రెండు వేదికలు), క్యాండీ నగరాలు మ్యాచ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.ఈ మెగా ఈవెంట్ను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో టికెట్ ధరలను మునుపెన్నడూ లేని విధంగా అత్యంత తక్కువ ధరకే ఇస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. భారత్లో రూ.100, శ్రీలంకలో 1000 శ్రీలంకన్ రూపాయల నుంచి టికెట్ల ధరలు ప్రారంభం అవుతాయి. ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా మాట్లాడుతూ, "ప్రతి అభిమాని, వారి నేపథ్యం, ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ప్రపంచ స్థాయి క్రికెట్ను స్టేడియంలో ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించాలన్నదే మా లక్ష్యం. ఈ టోర్నీ క్రికెట్ చరిత్రలోనే అత్యంత ప్రత్యేకంగా నిలిచిపోతుంది" అని వివరించారు.ఈ విషయంపై బీసీసీఐ గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ, "టికెట్ ధరలు కేవలం రూ.100 నుంచి ప్రారంభం కావడం ఈ టోర్నీపై మరింత ఉత్సాహాన్ని పెంచుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు అత్యుత్తమ అనుభూతిని అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. శ్రీలంక క్రికెట్ సీఈఓ ఆష్లే డి సిల్వా స్పందిస్తూ, "భారత్తో కలిసి ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉంది. అభిమానులందరూ ముందే టికెట్లు కొనుగోలు చేసి, ఈ క్రికెట్ సంబరంలో భాగం కావాలి" అని కోరారు.

# భారత్‌కి చారిత్రాత్మక కాంస్యం




చెన్నైలో జరిగిన 2025 హాకీ పురుషుల జూనియర్ ప్రపంచ కప్ తమిళనాడులో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు తమ తొలి కాంస్య పతకాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. ఆతిథ్య జట్టు అర్జెంటీనాపై 4-2 తేడాతో సంచలనాత్మక విజయాన్ని నమోదు చేసింది, పదకొండు నిమిషాల్లో నాలుగు గోల్స్ చేసి టోర్నమెంట్లో మూడవ స్థానాన్ని దక్కించుకుంది. నికోలస్ రోడ్రిగ్జ్ (3') మరియు శాంటియాగో ఫెర్నాండెజ్ (44') సందర్శకులకు ఆధిక్యాన్ని అందించిన తర్వాత అంకిత్ పాల్ (49'), మన్మీత్ సింగ్ (52'), శార్దానంద్ తివారీ (57'), అన్మోల్ ఎక్కా (58') భారతదేశం తరపున గోల్స్ చేశారు.అర్జెంటీనా రక్షణపై దాడి చేయాలని చూస్తూ భారతదేశం ముందు పాదంతో ఆటను ప్రారంభించింది. అయితే, నికోలస్ రోడ్రిగ్జ్ (3') తన పెనాల్టీ స్ట్రోక్ను గోల్గా మార్చడంతో ఆట యొక్క పరుగుకు వ్యతిరేకంగా ఆధిక్యంలో నిలిచింది సందర్శకుల జట్టు. ప్రారంభ గోల్ తర్వాత ఆతిథ్య జట్టు గట్టిగా స్పందించింది, తక్షణ ప్రతిస్పందన కోసం చూస్తోంది. మొదటి క్వార్టర్ ముగిసే సమయానికి భారత్ దాదాపు ఓపెనింగ్ను కనుగొంది, కానీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. రెండవ క్వార్టర్లో భారత్కు ఇది ప్రోత్సాహకరమైన ప్రారంభం, మొదటి క్వార్టర్లో వారు ఆపివేసిన చోటు నుండి పుంజుకుంది. వారు ఆటలోకి ఎదగడం ప్రారంభించారు మరియు మరిన్ని ముఖ్యమైన అవకాశాలను సృష్టించారు, చాలా సందర్భాలలో కాంపాక్ట్గా ఉన్న అర్జెంటీనా డిఫెన్స్పై ఒత్తిడి తెచ్చారు. దిల్రాజ్ సింగ్ లక్ష్యంపై షాట్ కొట్టగా, ఆతిథ్య జట్టు మొదటి అర్ధభాగంలో ఎనిమిది సర్కిల్ పెనెట్రేషన్లతో కొన్ని హాఫ్-అవకాశాలను సృష్టించింది, ఈక్వలైజర్ కోసం వెతుకులాటలో ఆధిపత్యం చెలాయించింది. అయితే, అర్జెంటీనా 1-0 ఆధిక్యంతో మొదటి అర్ధభాగాన్ని ముగించడానికి దృఢంగా నిలిచింది.మూడవ క్వార్టర్ ప్రారంభంలో భారతదేశం కొన్ని పెనాల్టీ కార్నర్లను సంపాదించింది. వారు దాడిపై అవిశ్రాంతంగా ఉన్నారు, వెనుకబడిన అర్జెంటీనా డిఫెన్స్ను ప్రశ్నలు అడుగుతున్నారు. సందర్శకులు ఎదురుదాడి చేయాలని చూశారు మరియు వారి క్షణాలు గడిపారు, కానీ ప్రిన్స్దీప్ సింగ్ అద్భుతమైన డబుల్ సేవ్తో భారత్ను ఆటలో ఉంచారు. మూడో క్వార్టర్ ముగిసే సమయానికి శాంటియాగో ఫెర్నాండెజ్ (44') గోల్ చేయడంతో అర్జెంటీనా ఆధిక్యం రెట్టింపు అయింది. ఆతిథ్య జట్టు తమ తొలి గోల్ కోసం ముందుకు సాగింది మరియు ఆట ముగియడానికి పది నిమిషాలు మిగిలి ఉండగానే పెనాల్టీ కార్నర్ను పొందగలిగింది. అన్మోల్ ఎక్కా నైపుణ్యంగా అమలు చేసిన డ్రాగ్ఫ్లిక్ అంకిత్ పాల్ (49') గోల్ను అర్జెంటీనా గోల్ కీపర్ను దాటడానికి అనుమతించింది, భారతదేశం కోసం ఒక గోల్ను వెనక్కి తీసుకుంది. రెండు నిమిషాల తర్వాత జరిగిన మరో పెనాల్టీ కార్నర్లో భారత్ ఇదే తరహా ఆటను కొనసాగించింది. అన్మోల్ ఎక్కా సెటప్ నుండి మన్మీత్ సింగ్ (52') లాభం పొంది భారత్ను తిరిగి సమం చేశాడు.ఆ తర్వాత భారత్కు పెనాల్టీ స్ట్రోక్ వచ్చింది, శార్దానంద్ తివారీ (57') ఎలాంటి తప్పు చేయలేదు, మూడు నిమిషాల కంటే తక్కువ సమయంలో భారత్ను ముందుండి నడిపించాడు. తమ మూడవ గోల్ కోసం వెతుకుతూ, అర్జెంటీనా గోల్ కీపర్ లేకుండా ఆడాలని ఎంచుకుంది. పెనాల్టీ కార్నర్ ద్వారా వారికి అవకాశం లభించింది, కానీ భారత రక్షణ బలంగా ఉంది. అన్మోల్ ఎక్కా (58') ప్రొవైడర్ నుండి గోల్ స్కోరర్గా మారి, పెనాల్టీ కార్నర్ నుండి గోల్ స్కోరర్గా మారిన తర్వాత ఆతిథ్య జట్టు అన్ని సందేహాలకు అతీతంగా .

## హైదరాబాద్‌లో బైచుంగ్ భూటియా

# రెసిడెన్షియల్ ఫుట్‌బాల్ అకాడమీ ట్రయల్స్



భారతదేశంలో అతిపెద్ద మరియు అత్యంత గుర్తింపు పొందిన ఫుట్బాల్ అభివృద్ధి కార్యక్రమాలలో ఒకటైన బైచుంగ్ భూటియా ఫుట్బాల్ స్కూల్స్ (బిబిఎఫ్ఎస్), ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించడానికి హైదరాబాద్లో ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఈ ట్రయల్స్ 2025 డిసెంబర్ 14న ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని ది లీగ్ ఫెసిలిటీలో జరుగుతాయి. 2010 మరియు 2016 మధ్య జన్మించిన యువ ఫుట్బాల్ క్రీడాకారులు పాల్గొనడానికి అర్హులు. పాల్గొనేవారు ప్రభుత్వ గుర్తింపు కార్డు, పూర్తి ఫుట్బాల్ దుస్తులు, షిన్ గార్డ్స్, జెర్సీ, షార్ట్స్ మరియు ఫుట్బాల్ బూట్లతో రిపోర్ట్ చేయాలి. ట్రయల్స్‌లో అధిక-తీవ్రత కార్యకలాపాలు ఉంటాయి కాబట్టి వ్యక్తిగత హైడ్రేషన్ ప్యాక్ లేదా నీటి బాటిల్ తీసుకురావడం తప్పనిసరి. రిజిస్ట్రేషన్ బిబిఎఫ్ఎస్ అధికారిక వేదిక ద్వారా ఆన్లైన్లో చేయవచ్చు.బిబిఎఫ్ఎస్ రెసిడెన్షియల్ అకాడమీ ఇంటిగ్రేటెడ్ ఫుట్బాల్-అండ్-అకాడెమిక్స్ మోడల్ ద్వారా యువ క్రీడాకారులకు దీర్ఘకాలిక అభివృద్ధికి మద్దతు అందిస్తుంది. అథ్లెట్లు సాంకేతిక, వ్యూహాత్మక, శారీరక మరియు మానసిక పరిమాణాలలో శిక్షణ పొందుతారు. వ్యక్తిగత అభివృద్ధి ప్రణాళిక ద్వారా ప్రతీ క్రీడాకారుడు తన సామర్థ్యాలను మెరుగుపరుచుకోగలుగుతాడు. ట్రయల్స్లో సీనియర్ కోచ్లు వారి ప్రతిభను అంచనా వేస్తారు, ఇది యువ ఆటగాళ్లకు జాతీయ వేదికలలో మరియు భవిష్యత్తులో ప్రొఫెషనల్ ఫుట్బాల్ కెరీర్లో చేరడానికి అవకాశాలను కల్పిస్తుంది. బిబిఎఫ్ఎస్ విద్యార్థి-అథ్లెట్లకు క్రీడా నైపుణ్యం మరియు విద్యా వృద్ధికి సమగ్ర మద్దతును అందించడంలో కీలకంగా ఉంది.

సూర్య www.suryaa.com

# సినిమా

# అఖండ 2 తాండవం గూస్‌బంప్స్ రిలీజ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీనుల మోస్ట్ ఎవైటెడ్ మాస్, డివైన్ ఎంటర్టైనర్ అఖండ 2: ది తాండవం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. రేపు ప్రీమియర్లు వుంటాయి. ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్ పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. ఎం తేజస్విని నందమూరి సమర్పణలో వస్తున్న ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ టీజర్ విడుదలైంది.

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ మరియు బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మాస్ మరియు భక్తితో నిండిన యాక్షన్ దృశ్యం అఖండ 2: ది తాండవం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా తెరపైకి రానుంది, రేపు ప్రీమియర్లు ప్లాన్ చేయబడ్డాయి. 14 రీల్స్ ప్లస్ కింద రామ్ ఆచంట మరియు గోపి ఆచంట నిర్మించారు మరియు ఎం తేజస్విని నందమూరి సమర్పణలో, ఈ చిత్రం యొక్క గ్రాండ్ రిలీజ్ టీజర్ కొద్దిసేపటి క్రితం విడుదలైంది. టీజర్ ప్రేక్షకులను నేరుగా అఖండ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది, బాలకృష్ణ అఖండ అవాతర్ లో అదరగొట్టారు. భక్తి శక్తిగా మారి ఉగ్రరూపం దాల్చే అఖండ కథకు పర్ఫెక్ట్ టోన్ సెట్ చేస్తుంది. ఆది పినిశెట్టి చేసిన తాంత్రిక క్రతువులు, కుంభమేళా వాతావరణపు గ్లింప్స్ టీజర్‌కు మరో స్థాయి మిస్టిసిజం, గ్రాండియర్ ని యాడ్ చేశాయి.

అఖండ యాక్షన్ నెక్స్ట్ లెవల్ లో వుంది. ప్రతి సన్నివేశం ధర్మ సంరక్షకుడిగా అతని పాత్ర గూస్ బంప్స్ తెప్పించింది. అద్భుతమైన శివ తాండవం మెస్మరైజ్ చేసింది.



## భర్త మహాశయులకు విజ్ఞప్తి నుంచి అద్భుతమైన మెలోడీ



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’తో అలరించబోతున్నారు. సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఈరోజు అద్దం ముందు లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు.

భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు.

మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ కలగలిపి పాటను మరింత మ్యాజికల్ మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టుగా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రించే పాట ఇది. అద్దం ముందు సాంగ్ హస్బెండ్-వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్ గా అలరిస్తోంది. ఈ సాంగ్ లో విజువల్స్.. విజువల్ ఫీస్ట్ లా వున్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో, యూరప్ అందమైన లోకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ-డింపుల్ హయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది. వారి రొమాంటిక్ మోమెంట్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, ప్లేఫుల్ ఇంటరాక్షన్స్ ఇవన్నీ కలిసి పాట కన్నుకపండగలా వుంది. మెలోడియస్ వోకల్స్, అద్భుతమైన సాహిత్యం, మనసు దోచే విజువల్స్.. ఈ మూడు కలిసి అద్దం ముందు సాంగ్ మనసుని హత్తుకునే ట్రాక్‌గా నిలబెట్టాయి.

## “త్రీ రోజెస్” సీజన్ 2 ప్రేక్షకులకు రీచ్ అయ్యింది -డైరెక్టర్ మారుతి



ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, సూర్య శ్రీనివాస్ , సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన ఆహా ఒరిజినల్స్ వెబ్ సిరీస్ “త్రీ రోజెస్”. ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. రాశీ సింగ్ మరో కీ రోల్ చేసింది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు ఈ వెబ్ సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ – త్రీ రోజెస్ సీజన్ 2కు ఈషా, రాశీ, కుషితో పాటు మరో హీరో ఉన్నారు. అతనే ఎస్ కేఎన్. ఒక వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లి సక్సెస్ చేశాడంటే ఎస్ కేఎన్ ను హీరోగానే చూడాలి. కరోనా టైమ్ లో ఒక ఐడియాగా ఈ కథ అనుకుని అరవింద్ గారికి చెప్పాను. అక్కడి నుంచి ఎస్ కేఎన్ ఈ ప్రాజెక్ట్ ను తన భుజాలపై వేసుకున్నాడు. డైరెక్టర్ కిరణ్ ప్రతిభ గలవాడు. ఇప్పుడు చెన్నై లవ్ స్టోరీ మూవీ చేస్తున్నాడు. రైటర్ సందీప్ కు మంచి ఫ్యూచర్ ఉంది. “త్రీ రోజెస్” సీజన్ 2 మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో రిచ్ గా కనిపిస్తుందంటే అందుకు మా టీమ్ అంతా పెట్టిన ఎఫర్ట్స్ కారణం. మన లోకల్ టాలెంట్ ను ఎంకరేజ్ చేయడం అంటే ఇలా వారికి ఒక మంచి వేదిక కల్పించడం. వారిని సపోర్ట్ చేసేందుకు ఇంతమంది హీరోయిన్స్ గెస్ట్ లుగా రావడం సంతోషంగా ఉంది. ప్రగతి గారు మాట్లాడుతుంటే మా అందరికీ ఎమోషనల్ గా అనిపించింది. తిట్టే వాళ్లే లేకుంటే మనం ఇలా ఎదగలేం. మనల్ని విమర్శించే వారి తిట్ల నుంచే పాజిటివ్ ఎనర్జీని తీసుకుందాం. ఎదుగుదాం. నెగిటివిటీ పెట్టుకుని తిట్టే వాళ్ల దగ్గర అదే ఉంటుంది, ఇంకేం ఉండదు. మరో నెల రోజుల్లో మీకు కావాల్సినంత ఎగ్జైటింగ్ కంటెంట్ తో రాబోతున్నాం. ఏ సందేహం అక్కర్లేదు, మీకు రాజా సాబ్ నుంచి కావాల్సినవన్నీ అందిస్తాం. అన్నారు.

## ‘జెట్లీ’నుంచి రియా సింఘా ఫస్ట్ లుక్

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా ‘జెట్లీ’తో అలరించబోతున్నారు. మేకర్స్ ముందుగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సత్య ఒక విమానం పైన కూర్చుని ”అని ప్రజెంట్ చేయడం హిలేరియస్ అనిపించింది. క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ) , హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బ్యానర్లు చేతులు కలపడంతో ఇది స్కై-లెవెల్ ఎంటర్టైనర్ రాబోతుందనే విషయం స్పష్టమవుతోంది. జెట్లీ తో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. రియా సింఘాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఈరోజు ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ఆమెను స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. విమానం లోపల మండుతున్న పేలుడు మధ్య, చేతిలో తుపాకీ పట్టుకొని కనిపించడం ఆకట్టుకుంది. ఎగిరే శిథిలాలు, పగిలిపోయిన వస్తువులు , డ్రమటిక్ లైటింగ్ ఆమె చుట్టూ ఉన్న ఇంటెన్స్ బ్యాక్ డ్రాప్ ని చూపిస్తోంది. మొత్తం లుక్ బోల్డ్, పవర్‌ఫుల్‌గా ఉంది. ఆమె కమాండింగ్ యాక్షన్ హీరోయిన్‌గా కనిపించబోతోంది.



## రోషన్‌ని చూస్తే చిరుతలో చరణ్‌లా అనిపించాడు



యంగ్ హీరో రోషన్ కనకాల తన రెండవ చిత్రం మోగ్లీ 2025 తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఇప్పటికే టీజర్, పాటలు, ట్రైలర్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రం డిసెంబర్ 13న రిలీజ్ కానుంది. ప్రీమియర్లు 12న ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో హీరో రానా దగ్గుబాటి, డైరెక్టర్ మారుతి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. గుడ్ ఈవెనింగ్. మోగ్లీలో పని చేసిన టెక్నీషియన్స్ అందరితో నాకు చాలా మంచి రిలేషన్షిప్ ఉంది. మారుతి డిఓపి తో బాహుబలి ఆరేడేళ్లు అలా గడిచిపోయాయి. డైరెక్టర్ కాకమునుపే సందీప్ నాకు తెలుసు .కలర్ ఫోటో లాంటి అద్భుతమైన సినిమా చేశాడు. తను ఐదు సంవత్సరాల గ్యాప్ వచ్చిందని చాలా బాధపడుతూ మాట్లాడాడు. అయితే ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. టైం టెంపరరీ సినిమా అనేది ఫరెవర్. కలర్ ఫోటో లానే మొగ్లీ కూడా ఎప్పటికీ నిలిచిపోయే సినిమా అవుతుంది. హీరో మోగ్లీ, విలన్ నోలన్.. ఈ క్యారెక్టర్లు చూస్తున్నప్పుడే చాలా మ్యాడ్ నెస్ కనిపిస్తుంది. చాలా ప్యాషన్ తో ఈ సినిమా తీశారు. ట్రైలర్లో అద్భుతమైన విజువల్స్ ఉన్నాయి. భైరవ అమేజింగ్ మ్యూజిక్ ఇచ్చారు. సాక్షి కి ఇది ఫస్ట్ సినిమా. వెల్కమ్ టు ద మూవీస్. విశ్వప్రసాద్ గారు అమేజింగ్ ప్రొడ్యూసర్. ఆయనకి మరిన్ని అద్భుతమైన విజయాలు రావాలని కోరుకుంటున్నాను. నేను ఈ వేడుకకు రావడానికి ప్రధాన కారణం రోషన్. రోషన్ మా ఇంట్లో అబ్బాయి. తనకి సినిమా మీద ఉన్న ప్రేమ పిచ్చి మీరు స్క్రీన్ మీద చూస్తారు. తనని చూస్తుంటే చిరుత సినిమాలో చరణ్ ని చూస్తున్నట్టుగా అనిపించింది. రోషన్ కి ఆల్ ది వెరీ బెస్ట్. సింహం 12న వస్తుంది. మోగ్లీ 13న వస్తున్నాడు. ఆల్ ది వెరీ బెస్ట్. అందరికీ బెస్ట్ ఆఫ్ లక్. తప్పకుండా ఈ సినిమాని మీరందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.

## “గుర్రం పాపిరెడ్డి”లో ఆర్గానిక్ కామెడీ ఉంటుంది



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా “గుర్రం పాపిరెడ్డి”. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న “గుర్రం పాపిరెడ్డి” సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ మురళీ మనోహర్- మా నేటివ్ ప్లేస్ హైదరాబాద్. చిన్నప్పుడు శివ, నాయకుడు లాంటి సినిమాలు చూసిన ప్రభావంతో సినిమా ఇండస్ట్రీ వైపు ఆకర్షితుడిని అయ్యాను. ఇక్కడ ఎంబీఏ పూర్తిచేశాక లండన్ వెళ్లాను. అక్కడి ఫిలిం ఇనిస్టిట్యూట్ లో కోర్స్ చేసి వార్నర్ బ్రదర్స్ సంస్థలో ఎనిమిదేళ్లు వర్క్ చేశాను. ఆ తర్వాత ఇండియాకు తిరిగి వచ్చి డైరెక్టర్ సంపత్ నందితో వర్క్ చేయడం ప్రారంభించాను. ఆయన డైరెక్ట్ చేసిన చాలా మూవీస్ కు నేను వర్క్ చేశాను. 2010 నుంచి టాలీవుడ్ లో ఉన్నాను. సంపత్ నంది సపోర్ట్ తో సింబా మూవీ చేశాను. ఆ సినిమా నా ఫస్ట్ మూవీ. అయితే అది రిలీజ్ కావడంలో ఆలస్యమైంది. అప్పటికే గుర్రం పాపిరెడ్డి ప్రాజెక్ట్ కూడా ఫైనలైంది. సింబా రిలీజ్ ఆలస్యం వల్ల ప్రొడ్యూసర్స్ లో అనేక సందేహాలు ఉండేవి. ఫస్ట్ మూవీ ఎందుకు రిలీజ్ కాలేదు అని అనుకుంటారు కదా. కానీ చివరికి నా విజన్ ను నమ్మి గుర్రం పాపిరెడ్డి సినిమా చేయడానికి ప్రొడ్యూసర్స్ డిసైడ్ అయ్యారు. నాకు రెగ్యులర్ మూవీస్ చేయడం ఇష్టం ఉండదు. మీరు సింబా చూస్తే అది రొటీన్ కు భిన్నమైన మూవీ. నా ఫస్ట్ మూవీ సింబాతో చూస్తే గుర్రం పాపిరెడ్డి కంప్లీట్ గా డిఫరెంట్ సినిమా. నా తదుపరి సినిమాలు కూడా వేరు వేరే జానర్స్ లో చేస్తా. – ఈ సినిమాకు పూర్ణ కథ అందించారు. మిగతా రైటర్స్, నేను స్క్రిప్ట్ సైడ్ వర్క్ చేశాం. గుర్రం పాపిరెడ్డి సినిమాకు ఫస్ట్ మేము అనుకున్న టైటిల్ పరమపదసోపానం. ఆ తర్వాత ఆ టైటిల్ అంతగా రీచ్ కాదనే ఆలోచనతో గుర్రం పాపిరెడ్డి అని పెట్టాం. మూవీలో నరేష్ అగస్త్య క్యారెక్టర్ పేరు అది. తెలివైనవారు, తెలివితక్కువ వారి మధ్య జరిగిన వార్ ఈ మూవీ కాన్సెప్ట్. తెలివైనవారు తెలివితక్కువ పనిచేసినా, తెలివితక్కువ వారు తెలివైన పనిచేసినా వారి జీవితాలు ఎలా మారుతాయి అనేది హ్యూమరస్ గా మా సినిమాలో తెరకెక్కించాం. మా సినిమాలో చాలా ఆర్గానిక్ కామెడీ ఉంటుంది. మనందరిలోనూ ఎంతో కొంత పిచ్చితనం ఉంటుంది. ఆ స్టుపిడిటీ నుంచి పుట్టే సహజమైన వినోదాన్ని తెరపైకి తీసుకొచ్చాం.

## హైదరాబాద్‌లో ‘పెద్ది’ కొత్త షెడ్యూల్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మోస్ట్ ఎవైటెడ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘పెద్ది’ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఫస్ట్-లుక్ పోస్టర్లు, ఫస్ట్ షాట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ ‘చికిరి చికిరి’తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ ట్రేడ్‌మార్క్ మెగా గ్రేస్, ఉర్రూతలూగించే స్క్రీన్ ప్రజెన్స్ తో ఈ పాట సోషల్ మీడియాలో సంచలనం సృష్టించి, ప్రపంచవ్యాప్తంగా వైరల్ గా మారింది. పెద్ది’ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బడ్జెట్, అద్భుతమైన నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-ఆక్టేన్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. బాలీవుడ్ సంచలనం జాన్వీ కపూర్ ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కథానాయికగా నటిస్తోంది. ‘పెద్ది’ టీం రేపటి నుండి హైదరాబాద్‌లో కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంచనుంది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు, వాటిలో కొన్నింటిని ఢిల్లీలో చిత్రీకరిస్తారు. జనవరి నెలాఖరు వరకు చిత్రీకరణ కొనసాగుతుంది, అప్పటికి సినిమా మొత్తం టాకీ పార్ట్ పూర్తవుతుందని భావిస్తున్నారు. ప్లానింగ్ ప్రకారం, నిర్మాణ పనులన్నీ సజావుగా సాగుతున్నాయి, పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ ఒక కీలక పాత్ర పోషించడం ఈ చిత్రానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది, అలాగే జగపతి బాబు మరియు దివ్యేందు శర్మ ముఖ్యమైన పాత్రలలో నటిస్తున్నారు.

## డిసెంబర్ 19న “సఃకుటుంబానాం

హెచ్ ఎన్ జి సినిమాస్ ఎల్ ఎల్ పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. అయితే డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ గారు నటించిన అఖండ తాండవం చిత్రం అదే రోజున ప్రేక్షకుల ముందుకు వస్తున్న కారణంగా బాలయ్య గారి పై ఉన్న గౌరవంతో అఖండ 2 సినిమాకు మా సినిమా వల్ల ఎటువంటి చిన్నపాటి అంతరాయం కలవకూడదనే ఉద్దేశంతో మా సఃకుటుంబానాం చిత్రాన్ని డిసెంబర్ 19వ తేదీన విడుదల చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నందమూరి బాలకృష్ణ గారి అఖండ తాండవం చిత్రం ఒక విజయం సాధించాలని కోరుకుంటున్నాము.




## అవినాష్ తిరువీధుల “వానర”

అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా “వానర”. ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. “వానర” చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. “వానర” సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ నెల 26న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన “వానర” సినిమా ఫస్ట్ లుక్, రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన టీజర్ ను హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో తెరకెక్కిన “వానర” మూవీ ఇయర్ ఎండ్ హాలీడే సీజన్ లో ఒక డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు థియేటర్స్ లోకి రాబోతోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044